
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


రెజ్లింగ్‌లో కాంస్యం 2లో

కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 192 పేజీలు: 10+4 వెల: 6.50

# గిరిజనులకు పెద్దపీట

## ప్రధాన జనజీవనస్రవంతిలో వారు భాగం కావాలి

## అంతర్జాతీయ స్థాయిలో అరకు కాఫీకి డిమాండ్ కల్పిస్తాం

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనులు ఇంకా వెనుకబడి ఉన్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.ప్రధాన జనజీవన స్రవంతిలో గిరిజనులు భాగస్వాములు కావాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. వారికి విద్య,వైద్యం, జీవన ప్రమాణాల పెంపు కోసం అనేక కార్యక్రమాలు అమలు చేసామన్నారు. అంతర్జాతీయ స్ధాయిలో అరకు కాఫీకి డిమాండ్ కల్పిస్తామన్నారు.ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఈ కాఫీ పట్ల ఆసక్తి చూపించిన విషయం గమనించాలన్నారు. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలు ఆయనకు సంప్రదాయక నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు.వారితో కలిసి సీఎం చంద్రబాబు కుడా నర్తించారు. గిరిజన వాయిద్యాలను ధరించి,వారి సంప్రదాయక కొమ్ముల శిరాస్త్రాన్ని ధరించారు.గిరిజన విల్లంబులు పట్టారు. ఆదివాసీలతో కొద్దిసేపు పలు చలోక్తులు వేస్తూ మాట్లాడారు.అక్కడే ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ తిలకించారు. గిరిజనులు తయారు చేసిన పూసలు దండలు, అలంకృతవస్తువులు, వన ఉత్పత్తులను పరిశీలించి వాటి ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్‌లో ఆయన అరకు కాఫీ రుచి చూసారు. ఆయన తన పాటు ఉన్న గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి,ఎంఎల్‌ఏలు యార్లగడ్డ వెంకట్రావు,వసంత కృష్ణప్రసాద్‌లను ఈ సందర్భంగా కాఫీ తాగడానికి ఆహ్వానించారు. గిరిజన తెనేను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా కొనుగోలు చేసారు.ఈ తేనే ఉత్పత్తి ఎలా చేస్తున్నారు?, మార్కెటింగ్ ఎలా ఉంటుందని గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపరంగా గిరిజనలు ఉత్పత్తి చేసే అడవి తేనేలో ఔషదీయ గుణాలు అధికంగా ఉన్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.గిరిజనుల ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేసారు.సంచారజాతయిన నక్కలోళ్ళు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు.ఆ కుటుంబాల స్దితిగతులపై >>2


శుక్రవారం ఆదివాసి సంప్రదాయక వస్త్రధారణతో విల్లంబును చేతపట్టిన సీఎం చంద్రబాబు

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు వ్యూహాత్మకంగా ముందుకు

## చంద్రబాబు ఎవరిని అభ్యర్థిగా నిలిపినా గెలిపిస్తామన్న టిడిపి నేతలు

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖ శాసనమండలి ఉప ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ అధినేత,ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నారా ఆదేశించారు.ఉమ్మడి విశాఖ జిల్లా శాసనమండలి ఉప ఎన్నికపై చంద్రబాబు నాయుడు శుక్రవారం విశాఖ జిల్లా నేతలతో ఉండవల్లిలోని తన నివాస గృహంలో బేటీ అయ్యారు .వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా విశాఖ స్దానిక సంస్దల ఎన్నికలకు సంబంధించి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను ఆ పార్టీ అధినేత జగన్ ఖరారు చేసారు. కూటమి తరపును అభ్యర్థిని కచ్చితంగా ఈ ఎన్నికల్లో నిలిపి గెలిపించితీరాలని టీడీపీ భావిస్తోంది.తొలుత నేటి బేటీలో అభ్యర్దిని నిలబెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.ఇందుకు సంబంధించి పలువురు సూచనలు తీసుకున్నారు. అయితే తరువాత ఎందుకో అభ్యర్ది ఎవ్వరన్న విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు.అయితే అభ్యర్ది విషయంలో కూటమి పరంగాను చర్చ జరగాల్సిన అవసరముందని చంద్రబాబు వ్యాఖ్యానించారంటున్నారు.ఈ క్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో నిర్వహించనున్న స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించాలని కూటమి నేతలు అచితూచి అడుగులు వేస్తున్నారు.ప్రత్యర్ది పార్టీల నుంచి తమకు మద్దతుగా ముందుకు వచ్చే వారిని గుర్తించి.తమతో చేర్చుకుంటున్నారు.ఇటీవల జరిగిన జీవీఎంసీ స్దాయి సంఘం ఎన్నికల్లో 10కి 10 స్దానాలు గెలుచుకుని జోరు మీదనున్న కూటమినేతలు అదే హుషారును కొనసాగించే దిశలో అడుగులు వేస్తున్నారు.ఎట్టి పరిస్దితుల్లో ఈ నెల 30న జరుగున్న స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. బొత్సను గట్టిగా ఎదుర్కొనే అభ్యర్దిని ఎన్నికల బరిలో దించాలని కూటమి నేతలు భావిస్తున్నారు. ఇటీవల కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు,ఆశావహులతో సీఎం చంద్రబాబు ఆదేశంతో ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా రాజేశ్వరరావు సంప్రదింపులు జరిపారు. చంద్రబాబుకు ఆ నివేదిక పంపారు. జీవీఎంసీ స్దాయి సంఘం ఎన్నికల్లో అనుసరించి వ్యూహం రీతిలోనే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వైకాంగ్రెస్‌కు వ్యతిరేక ఓట్లుపై టీడీపీ.జెఎస్పీ,బీజేపీ నేతలు దృష్టి పెటారు. ఉమ్మడి విశాఖ స్దానిక సంస్దల నియోజకవర్గంలో 838 ఓట్లున్నాయి. వీటిలో టీడీపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, ఇతర పరిణామాలలో దగ్గర ,దగ్గర 250 వరకు మద్దతు ఉంది.ఈ క్రమంలో మరో 100 మంది మద్దతు సాధిస్తే సునాయాసంగా విజయం సాధించవచ్చుని భావిస్తున్నారు. దాంతో ఆకర్షక ఎలియెన్స్ ప్రారంభించింది.ఆ దిశలో ఎమ్మెల్యేలు,ఎంపీలు తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ ఎన్నిక పర్యవేక్షణ బాధ్యతను ఇప్పటికే అచ్చెన్ననాయుడకి అప్పగించిన సీఎం చంద్రబాబు నేటి సమావేశంలో ఎట్టి పరిస్దితుల్లో కూటమి అభ్యర్దిని గెలిపించుకుని రావాలని ఆయనతో వ్యాఖ్యానించారం టున్నారు. సీఎం చంద్రబాబు ఈ అంశంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.దాంతో నాయకులు నిర్ణయాన్ని సీఎం చంద్రబాబుకే అప్పగించారు.

# జిల్లా అధ్యక్ష పదవికి ఆళ్ల నాని రాజీనామా



## ఉమ్మడి పశ్చిమలో వైఎస్సార్సీకి కుదుపు

### ఇన్‌చార్జి బాధ్యతల నుండి కూడా వైదొలగుతున్నట్లు ప్రకటన

**ఏలూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ దోదావరి జిల్లాలో వైసీపీ పార్టీకి ఊహించని దెబ్బ తగిలింది. మృదుస్వభావి ఆత్మీయతను పంచే వ్యక్తిగా పేరుపడిన ఆళ్ల నాని కృష్ణ ప్రత్యేక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి కూడా ఆయన రాజీనామా చేస్తున్నట్లు పార్టీ అద్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి శుక్రవారం లేఖ పంపారు. ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా జగన్ తొలి క్యాబినేట్‌లో ఆయన కీలక పదవులు పోషించారు.తాజా ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసి అపజయం పొందారు. గత రెండు నెలల నుండి పార్టీలోనే ఉన్న ప్రత్యక్ష కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనడంలేదు. ప్రత్యేకంగా కారణాలు చెప్పకపోయినా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉందామనుకుంటు >>2

# ఆర్టీసీలో కారుణ్య నియామకాలు: మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్న మాటకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే కొన్ని మార్గదర్శనాలు,ఉచిత ప్రయాణానికి అయ్యే ఖర్చుపై ఒక అంచనా వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీబస్ సదుపాయం వలన రాష్ట్రానికి రూ. 250 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు.ఆర్టీసీ, రవాణా శాఖలపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీలో కారుణ్యమైన నియామకాలపైన చర్చిమన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో రేషన్, మైన్స్ అక్రమ రవాణాను నివారిస్తామన్నారు. ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులను తొలిగించి కొత్తవి తీసుకుని వస్తామని చెప్పారు.ఆర్టీసీలో 7వేల మంది సిబ్బంది కొరత ఉందని,వీటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై ఈ నెల 12న సీఎం చంద్రబాబు మరో పర్యాయం సమీక్షిస్తారన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామన్నారు. ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు.



SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT KURNOOL Ph: 8527234838. RENAULT NANDYAL Ph: 9289357267.



మంత్రి సంధ్యారాణి,ఎంఎల్ఏలతో కలిసి అరకు కాఫీ సేవిస్తున్న సీఎం చంద్రబాబు

# గిరిజనులకు పెద్దపీట

>> సీఎం చంద్రబాబు ఆరా తీసారు.రాష్ట్ర వ్యాప్తంగా నక్కలోళ్ళు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించి వాళ్ళకు ఇళ్ళు కట్టించేలా ప్రతిపాదనలు పంపాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు.గిరిజనులు సాగుచేసే తృణధాన్యాలు వివరాలను సీఎం చంద్రబాబు నాయుడు అడిగి తెలుసుకున్నారు.ఎన్ని ఎకరాల్లో పండిస్తున్నారు.ఎంత మేరా ఆదాయం వస్తుందని గిరిజనులను అడిగారు.నర్సాపూర్ సర్వత్ పంటివి శ్రీశైలం ప్రాంతంలోని చెంచులే చేస్తారని గుర్తు చేసుకున్నారు.గిరిజనులు పండించే వాటికి ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.కొన్ని రకాల గిరిజన ఉత్పత్తులకు ఫైవ్ స్టార్ హోటళ్లలో మంచి డిమాండ్ ఉంటుందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అనంతరం ఆయన ఆదివాసీ దినోత్సవ వేదికపై ఆదివాసీల్లోని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి సంప్రదాయక విధానంలో పూజలు చేసారు.ఈ వేదికపై నుంచి ఆయన మాట్లాడుతూ ఎంతో సృజనాత్మక శక్తి ఉన్నా గిరిజనులు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు.అల్లూరి సీతారామరాజు,ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలన అంతానికి పోరాడి ప్రాణ త్యాగం చేసారు.స్కూల్ టీచర్గా పనిచేస్తూ ఆదివాసీ కుటుంబానికి చెందిన ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి కాగలిగారన్నారు.అంచెలంచెలుగా ఎదిగిన ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఆఫ్రికా తరువాత ప్రపంచంలో రెండో స్థానంలో గిరిజనులు ఉండే దేశం భారత్ అన్నారు.అన్ని రంగాల్లో గిరిజనులు ముందుండాలనేదే నా ఆకాంక్ష అన్నారు.మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు అభివృద్ధి చెందాలి.ప్రధాని వచ్చినప్పుడు అరకు కాఫీ రుచి చూపించామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏటా ఆదివాసీ దినోత్సవం నిర్వహించామన్నారు.గత ఐదేళ్లలో ఈ దినోత్సవాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఆదివాసీలంటే శౌర్యం,సహజ ప్రతిభ, నైపుణ్యం కలిగిన వ్యక్తులు,దేశ వ్యాప్తంగా 10.42 మంది కోట్ల మంది గిరిజనులున్నారు.2011 జనాభా లెక్కల రాష్ట్రంలో 27.39లక్షల మంది ఉన్నారని చంద్రబాబు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అత్యంత అంకితభావంతో కల్పిస్తామన్నారు.గత ఐదేళ్ళ ప్రభుత్వంలో ఉన్న జగన్ ప్రభుత్వం గిరిజనుల బాగోగులను పట్టించుకోలేదన్నారు.వారి అభ్యున్నతిని విస్మరించిందన్నారు.గిరిజనులకు ఎదో చేస్తున్నామంటూ భారీగా ప్రకటనలు చేసిన గత ప్రభుత్వం వారి కోసం చేసిందేమీ లేదన్నారు.పేద ప్రజలందరిని గత ప్రభుత్వం మోసగించిందన్నారు.అందుకే ప్రాంతంలో ప్రజలంతా ఓటు ద్వారా తిరగబడ్డారన్నారు.టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి మొత్తం శాసనసభ సీట్లలో 93శాతం గెలిపించి ఇచ్చారన్నారు.గిరిజనులకు నిర్దేశించిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీశిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కె.కన్నబాబు,గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు వాక్టర్ బి,నవ్య కార్యనిర్వాహణలో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ రాయన భాగలక్ష్మి,జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక,పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని),వల్లభనేని బాలశౌరి, పరుచూరి అశోక్‌బాబు,పంచుమర్తి అనురాధ, కె.ఎస్ లక్ష్మణరావు,టి.కల్పలత,శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు,ఎం.విశ్వేశ్వరరావు, నిమ్మక జయకృష్ణ,తోయక జగదీశ్వరి,రేగం మత్స్యలింగం, మిరియాల శిరీషాదేవి,గిరి బాలరాజు,ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సదాభార్గవి,జిల్లా కలెక్టర్ జి.సృజన,విజయవాడ నగర్‌పాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర,జాయింట్ కలెక్టరు నిధి మీనాలు ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా ఉన్నారు.ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సభా ప్రాంగణంలో పలు సంప్రదాయక కళా సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు.

## జిల్లా అధ్యక్షపదవికి ఆళ్ల నాని రాజీనామా

>> న్నానని లేఖలో పేర్కొన్నారు. అంటే ఆయన పార్టీ నుండి కూడా దూరంగా వెళతారా అనే అనుమానాలు కార్యకర్తల్లో లేకపోలేదు. రాష్ట్రంలో వైసీపీ పార్టీకి వరుస రాజీనామాల పరంపర నడుస్తున్న విషయం తెలిసిందే.ఉమ్మడి పశ్చిమలో కూడా కొంతమంది ముఖ్యమైన పేర్లు ఇప్పటికే వినబడుతుండగా నాని ముందుగా ప్రకటన చేశారు. ప్రధానంగా జిల్లాలో పట్టణ ప్రాంతాల్లోనే నాయకులు పార్టీని వీడే అవకాశం ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఎన్నికలు జరిగిన తరువాత ఓటమి విషయంలో ఐప్యాక్ తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలో పలువురు నాయకులు వైసీపీలోని లోపాలపై బహిరంగబడ్డారు. ఉప ముఖ్యమంత్రి చేసి రాజీనామా చేసిన మొదటి వ్యక్తి మాత్రం నానియే.ఏలూరు జిల్లాలో నెలకొన్న వైసీపీ పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు చాలా మంది జనసేన టిడిపి పార్టీల టచ్‌లో ఉన్నట్లు సమాచారం.ముఖ్యంగా కొంతమంది కార్పోరేటర్లు కౌన్సిలర్లు సర్పంచులు ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నట్లు బోగట్ట.విశాఖలో కార్పోరేటర్ పార్టీ మారుతూ జెండా ఎగరవేసిన తరుణంలో నగరాలలో ఈ తరహా ధోరణి ఎక్కువగా కనబడుతోంది. నాని రాజీనామా శ్రీకారమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా టిడిపి జనసేన నామినేటెడ్ పదవులు ఇచ్చే తరుణంలో వెసిపిలో కీలక నాయకులను కూడా కొంతమంది బేరం కుదుర్చుకోవడానికి మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఆళ్ల నాని రాజీనామా మాత్రం జగన్ పార్టీకి గోదావరి జిల్లాలో గట్టి కుదుపునే ఇచ్చింది.

## సిసోడియాకు బెయిలు.. జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి 17 నెలలుగా తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియాకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ కోసం సిసోడియా జులై 16వ తేదీన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై ఈడీ, సిబిఐ స్పందన కోరింది. అనంతరం ఈ నెల ఆరవ తేదీన సిసోడియా బెయిల్‌పై విచారణ జరిపి ఆయన సిసోడియా తరపు న్యాయవాదులు, ఇటు సిబిఐ, ఈడీ తరపు న్యాయవాదుల వాదనలను సుధీర్ఘంగా విన్న తరువాత తీర్పును రిజర్వ్ చేసింది. కాగా శుక్రవారం తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు సిసోడియాకు లిక్కర్ స్కాంలో బెయిల్ ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విచారణ సాగదీయడం సరికాదని ఈడీ, సిబిఐకి హితవు పలికింది. కేసు విచారణ వేగంగా పూర్తి చేయాలనే హక్కు సిసోడియాకు వుందని వ్యాఖ్యానించింది.

## నీట్-పిజి పరీక్ష వాయిదా వేయలేం

### 'సుప్రీం' స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** నీట్ పిజి పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఈ పరీక్ష జరగనుంది. ఇలాంటి పరీక్షలను ఎలా వాయిదా వేయగలం? ఈ మధ్యకాలంలో పరీక్ష వాయిదా వేయాలంటూ పలు పిటిషన్లు వస్తున్నాయి. ఇది పూర్తి పరిపూర్ణమైన ప్రపంచమేమీ కాదు. మేం విద్యావేత్తలం కాదు. ప్రాథమిక అంశాల ఆధారంగా ఈ పరీక్ష తేదీని రీ షెడ్యూల్ చేయలేం. దీని గురించి రెండు లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఆ విద్యార్థుల జీవితాలను మేం ప్రమాదంలో పడేయలేం. ఈ పిటిషన్ల వెనక ఎవరున్నారో తెలియదు అని కోర్టు వ్యాఖ్యానించింది. పరీక్ష వాయిదా కోరుతూ పిటిషన్లు వేసిన వారి తరఫున సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే వాదనలు వినిపించారు. గత ఏడేళ్లుగా నీట్ పిజి పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే నీట్ యుజి 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవడంతో ముందు జాగ్రత్తగా నీట్ పిజి పరీక్షను సైతం కేంద్రం వాయిదా వేసింది. దేశ వ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పిజి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## స్వాతంత్ర్య,గణతంత్ర వేడుకులకు భారీగా నిధులు

### డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో విధిగా స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సవాలను నిర్వహించాలని ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.ఈ వేడుకల నిర్వహణకు పంచాయతీలకు భారీగా నిధులు



అందిస్తామని తెలిపారు.గతంలో కేవలం నామమాత్రం నిధులను ఈ వేడుకలకు అందించే వారని వాఖ్యానించారు.జాతీయ స్ఫూర్తిని కలిగించే ఈ పండుగల నిర్వహణ ఘనంగా జరిగితే ఆ ఉత్సవాలు వెనుకటి త్యాగాలు తెలుస్తాయన్నారు.మన స్వాతంత్రం కోసం ఎన్ని త్యాగాలు,పోరాటాలు ఉన్నాయో నేటి తరానికి తెలియాలన్నారు.విధిగా ఉత్సవాలు జరగాలన్నారు.ఈ ఉత్సవాల నిర్వహణకు పంచాయతీలకు నిధులు పెంచామన్నారు.మైనర్ పంచాయతీలకు గతంలో ఈ ఉత్సవాల నిర్వహణకు కేవలం రూ.100 కేటాయించే వారన్నారు.ఈ మొత్తాన్ని రూ.10వేలకు పెంచినట్లు తెలిపారు.మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చే వారన్నారు.ఈ మొత్తాన్ని రూ.25వేలకు పెంచినట్లు తెలిపారు.ఆగస్టు15న పాఠశాలల్లో వక్తృత్వం,ప్రశ్నోత్తరం,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు.పాఠశాలల్లో స్వాతంత్ర్య సమర యోధులను, రక్షణరంగంలో పనిచేసిన వారిని,పారిశుద్ధ్య కార్మికులను సత్కరించాలన్నారు.పిల్లలందరికి చాక్లెట్లు, బిస్కెట్లు ఇవ్వాలన్నారు.ఈ ఉత్సవాల నిర్వహణ విజయవంతంగా నిర్వహించడం అందరి బాధ్యతన్నారు.స్వాతంత్ర ఉద్యమం మహాత్మా గాంధీ నేతృత్వంలో ఎంతో అహింసాయుతంగా ప్రజలందరిని జాగృతం చేసే దిశలో సాగిందన్నారు.గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని అందించే దిశలో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## రెజ్లింగ్‌లో కాంస్యం

### 57 కిలోల విభాగంలో కాంస్యం సాధించిన ఆమన్ షెరావత్

**ప్యారిస్, ఆగస్టు 9:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో కాంస్యం లభించింది. రెజ్లర్ల పరాజయాల పరంపర కొనసాగుతున్న తరుణంలోయువకెరటం ఆమన్ షెరావత్ పంజా విసిరాడు. 57 కిలోల విభాగంలో ప్యూర్టోరికోకు చెందిన డేరియన్ డోయ్ క్రూజ్‌ను ఓడించి కాంస్యపతకం సాధించాడు. అమన్ షెరావత్ భారత్‌లో ఏడో కుస్తీవీరుడుగా పతకాలు సాధించిన జాబితాలో చేరాడు. ఒలింపిక్స్‌లో వరుసగా రెజ్లింగ్‌లో భారత్ ఐదోసారి పతకం సాధించింది. 21 ఏళ్ల అమన్ షెరావత్ ప్యూర్టోరికోకు చెందిన 13-5 తేడాతో మెడల్ సాధించాడు. ఒలింపిక్స్‌లో మొదటిసారి 1952లో కెడిజాదవ్ సాధిస్తే 2008లో శుశీల్‌కుమార్ 2008లోను, 2012లో కాంస్యపతకాలు సాధించాడు. యోగేశ్వర్ దత్ రజత పతకం 2012లో సాధించగా సాక్షిమాలిక్ 2016కాంస్యపతకం సాధించింది. బజరంగ్ పూనియా కూడా 2020లో కాంస్యం సాధిస్తే రవిదహియా 2020లో పతకం సాధించాడు. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో పదిపాయింట్లతో అమన్ వ్లాదిమిర్ ఎగోరోవ్‌ను ఓడించాడు. నార్త్ మెసిడోనియాకు చెందిన ఈ క్రీడాకారుడితో 16వ రౌండ్‌లో విజయం సాధించాడు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 378816
2nd Prize Rs.7000/- 38483
3rd Prize Rs.3500/-
04764 06458 16224 33378 47680
70038 70748 81001 88992 92032
4th Prize Rs.200/-
1925 2044 2643 2739 4586
5675 6366 6373 8251 9456
5th Prize Rs.100/-
2310 3186 4135 4310 5168
7769 8128 9239 9562 9564
6th Prize Rs.50/-
0124 1762 3642 5449 6798 7880
0193 1839 3681 5490 6808 7919
0327 1979 3721 5655 6814 8044
0416 2005 3820 5739 6912 8326
0641 2128 3882 5797 7024 8442
0894 2213 4082 5920 7086 8692
0970 2248 4218 6035 7173 8908
0976 2530 4305 6201 7180 9075
1049 2554 4328 6309 7259 9177
1109 2685 4343 6314 7299 9319
1388 2750 4728 6319 7333 9349
1399 2789 4747 6325 7360 9435
1425 2844 4758 6439 7440 9810
1450 3018 4970 6583 7551 9860
1717 3068 4979 6646 7641 9903
1745 3443 5004 6669 7655
1750 3535 5035 6762 7703

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 633460
2nd Prize Rs.7000/- 67115
3rd Prize Rs.3500/-
24222 37492 44264 58019 59822
67184 72877 78738 93463 93718
4th Prize Rs.200/-
0793 1533 3915 5520 5706
6117 7187 7570 7598 8952
5th Prize Rs.100/-
0927 2062 2848 2943 3693
6566 6650 7550 7981 9287
6th Prize Rs.50/-
0031 1975 3060 4697 6499 8866
0038 2000 3081 5019 6567 8869
0147 2023 3140 5171 6829 9000
0273 2153 3254 5187 6846 9298
0369 2255 3266 5255 6850 9481
0379 2265 3303 5492 7004 9544
0525 2330 3421 5611 7144 9565
0553 2448 3448 5692 7290 9571
0558 2489 3761 5965 7440 9614
0598 2517 3819 6002 7495 9643
0607 2532 3855 6187 7812 9687
0963 2825 4334 6196 7943 9768
1206 2833 4376 6284 8512 9785
1220 2851 4391 6307 8602 9805
1630 3005 4409 6316 8624 9969
1751 3009 4542 6331 8755
1910 3025 4588 6454 8821

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 596358
2nd Prize Rs.7000/- 42448
3rd Prize Rs.3500/-
06425 09206 10546 20222 29208
31270 39461 41737 50796 93921
4th Prize Rs.200/-
1146 1234 2395 3297 3870
6028 6136 7131 8112 9121
5th Prize Rs.100/-
0847 2359 2600 3314 5376
6704 7109 9385 9652 9654
6th Prize Rs.50/-
0083 1364 2886 5119 6788 8077
0166 1515 2951 5292 6790 8135
0394 1547 3051 5584 6791 8180
0608 1556 3171 5648 6800 8390
0633 1561 3194 5765 7114 8485
0733 1689 3380 5794 7184 8521
0756 1892 3449 5811 7239 8902
0768 2177 3816 5824 7274 9266
0807 2222 3885 5897 7281 9320
0890 2231 3940 5969 7405 9351
1026 2530 4067 5977 7468 9583
1042 2621 4212 6296 7484 9640
1062 2668 4482 6346 7590 9891
1163 2745 4793 6529 7600 9893
1193 2757 4982 6570 7891 9971
1331 2776 5050 6598 7984
1359 2794 5108 6750 8004

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 683603
2nd Prize Rs.7000/- 69704
3rd Prize Rs.3500/-
13684 18087 18804 20629 42357
42445 56754 78135 81550 91496
4th Prize Rs.200/-
0169 0450 1859 2289 3331
4015 4233 4536 6916 9975
5th Prize Rs.100/-
1023 3152 3232 5091 6337
6371 6539 7112 7825 9185
6th Prize Rs.50/-
0006 1789 2900 4866 6510 8348
0010 1846 2923 4975 6661 8395
0093 1994 2957 5051 6845 8746
0149 1996 2998 5250 6990 8949
0340 2043 3050 5284 7110 8977
0403 2044 3151 5374 7119 9046
0544 2061 3593 5496 7133 9059
0560 2201 3736 5508 7388 9061
0576 2251 3878 5835 7398 9138
0607 2408 3922 5936 7400 9410
0696 2497 4011 5957 7558 9478
1084 2531 4194 5982 7626 9599
1117 2723 4312 6130 7633 9633
1377 2803 4341 6408 7811 9701
1459 2848 4379 6442 7814 9873
1527 2860 4384 6475 8157
1659 2892 4516 6503 8222

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 986437
2nd Prize Rs.7000/- 91116
3rd Prize Rs.3500/-
01689 09701 09876 33099 33861
46583 69725 75996 79475 83089
4th Prize Rs.200/-
0655 3605 3652 4240 5501
6035 6334 7836 8373 9175
5th Prize Rs.100/-
1376 1483 2531 4575 4733
5804 6384 6729 8696 9452
6th Prize Rs.50/-
0051 1790 2829 4234 5850 7544
0099 1802 2987 4235 5925 7784
0283 2106 2994 4242 5967 8253
0307 2133 3009 4293 5982 8330
0469 2156 3092 4505 6042 8430
0574 2275 3261 4731 6048 8455
0592 2295 3275 4766 6207 8548
0883 2434 3403 5243 6426 8716
0961 2438 3441 5247 6500 8805
0972 2448 3562 5286 6587 8851
0994 2469 3614 5303 6779 8964
1098 2491 3678 5321 6828 9021
1259 2673 3742 5328 6993 9551
1399 2691 3744 5381 7003 9967
1461 2694 3808 5430 7095 9983
1549 2698 3884 5675 7127
1562 2808 4221 5727 7379

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 527345
2nd Prize Rs.7000/- 47517
3rd Prize Rs.3500/-
01164 11350 22923 51743 55900
60078 60597 71839 73227 83238
4th Prize Rs.200/-
0809 0987 4092 4419 6740
8649 8795 9090 9638 9753
5th Prize Rs.100/-
0641 1090 2214 2880 3411
4786 6471 8486 8492 9527
6th Prize Rs.50/-
0035 1925 3917 5400 6460 8510
0208 2052 4002 5420 6491 8822
0319 2255 4029 5469 6493 8877
0607 2343 4046 5552 6581 8896
0703 2553 4196 5557 6727 8918
0719 2605 4290 5575 6757 9210
0798 2949 4328 5577 7036 9309
0896 2980 4510 5610 7074 9324
0899 3140 4675 5642 7164 9338
1129 3236 4698 5673 7414 9483
1202 3257 4802 5770 7474 9495
1221 3264 4852 5836 7836 9586
1250 3353 4871 5898 7924 9702
1536 3406 5103 5965 8001 9909
1628 3467 5107 6028 8323 9934
1766 3890 5264 6127 8370
1775 3912 5308 6270 8478

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 784598
2nd Prize Rs.7000/- 57793
3rd Prize Rs.3500/-
00132 17649 34632 53306 59558
69972 75542 79946 85590 98164
4th Prize Rs.200/-
1518 3161 3203 4354 4600
5801 7757 7895 8150 8185
5th Prize Rs.100/-
0358 0840 4395 4441 4880
4995 7217 7829 8362 8928
6th Prize Rs.50/-
0130 1603 3484 5164 6322 8571
0167 1609 3804 5223 6345 8650
0273 1616 3807 5257 6543 8776
0335 1810 3825 5338 6701 8886
0451 1939 3934 5397 6789 9058
0579 2002 3960 5418 6833 9288
0667 2114 4192 5477 6865 9327
0717 2126 4333 5621 6930 9561
0720 2207 4364 5824 7041 9562
0817 2238 4454 5891 7582 9572
0845 2315 4583 5911 7632 9862
1176 2347 4685 5967 7819 9868
1227 2795 4765 5995 7909 9885
1275 2918 4788 6072 8316 9960
1389 2964 4797 6134 8340 9985
1530 3213 4949 6244 8501
1564 3384 5056 6258 8536

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 152162
2nd Prize Rs.7000/- 03420
3rd Prize Rs.3500/-
15137 18579 38122 40099 41560
60931 69295 71460 86694 95637
4th Prize Rs.200/-
0100 2231 2893 4253 5496
7023 8634 8695 9425 9977
5th Prize Rs.100/-
0524 1050 1698 2395 3024
7366 9229 9485 9499 9679
6th Prize Rs.50/-
0106 1339 2689 4852 6098 7571
0165 1442 2727 5019 6151 7672
0216 1494 3019 5032 6234 7742
0236 1522 3086 5036 6325 8371
0251 1685 3121 5067 6344 8380
0324 1758 3417 5079 6354 8654
0342 1779 3503 5093 6393 8662
0521 1894 3506 5203 6405 8761
0698 1916 3654 5365 6497 8896
0785 1968 3815 5497 6563 9078
0823 2011 3824 5661 6586 9309
1010 2088 4056 5676 6633 9550
1057 2221 4183 5727 6727 9600
1093 2229 4471 5808 6795 9639
1125 2529 4543 5857 6863 9894
1133 2574 4647 5907 6903
1283 2657 4719 5934 7425

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 218744
2nd Prize Rs.7000/- 31404
3rd Prize Rs.3500/-
18255 29497 31566 42650 53859
64706 75261 86422 97380 97867
4th Prize Rs.200/-
0770 0964 1054 2065 2773
3488 3967 6832 6946 8714
5th Prize Rs.100/-
0531 2019 2707 3885 4038
5099 5110 5291 6688 8445
6th Prize Rs.50/-
0250 1567 3112 4630 6608 8589
0268 1584 3176 4822 6637 8600
0294 1619 3205 4893 6680 8652
0326 1624 3229 4982 6839 8668
0419 1729 3384 5140 6919 8705
0591 1844 3390 5303 6993 8872
0668 1958 3391 5488 7004 8946
0694 2004 3530 5568 7005 8983
0723 2014 3551 5586 7036 9033
0740 2051 3866 6076 7404 9162
1024 2138 3883 6142 7688 9374
1040 2177 3915 6228 7782 9511
1041 2198 4039 6423 7832 9793
1189 2294 4189 6472 7929 9823
1260 2596 4274 6474 8082 9967
1328 2930 4403 6529 8570
1460 3081 4545 6600 8577

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 952330
2nd Prize Rs.7000/- 41549
3rd Prize Rs.3500/-
17316 28473 39491 41101 41724
52648 63401 74554 95870 96612
4th Prize Rs.200/-
1100 1444 3122 3398 5582
5807 6346 8295 8484 9806
5th Prize Rs.100/-
1631 2905 3010 5158 5268
7570 8455 9178 9315 9662
6th Prize Rs.50/-
0010 1691 3140 4859 6087 8247
0017 1921 3160 4901 6115 8283
0037 2022 3182 5152 6133 8318
0461 2074 3357 5154 6255 8321
0522 2203 3390 5208 6408 8366
0648 2214 3605 5213 6766 8415
0813 2312 3663 5218 6932 8454
0893 2485 3731 5283 6961 8474
1023 2549 3785 5355 6989 8498
1099 2576 3801 5398 7198 8596
1336 2678 3834 5446 7209 8706
1368 2822 4023 5517 7588 8751
1458 2860 4273 5558 7603 8797
1535 2890 4348 5759 7680 9018
1573 3032 4418 5824 7876 9726
1606 3068 4503 5893 7964
1623 3102 4555 5938 8181




న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో శుక్రవారం 'యాక్ట్ క్రూయిజ్'లో జలవిహారం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వక్ఫ్ బిల్లు సమీక్షకు జెపిసి ఏర్పాటు

## 31 మంది సభ్యులతో కమిటీ

### బృందంలో తెలుగురాష్ట్రాల నుంచి అసదుద్దీన్ ఒవైసి, డికె అరుణ, లావు శ్రీకృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** వక్ఫ్‌బోర్డు సవరణల బిల్లు విపక్షాల నిరసనల నేపథ్యంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించడంతో మొత్తం 31 మంది సభ్యులతో కమిటీని రూపొందించారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్‌రిజిజు లోక్‌సభనుంచి అధికారప్రతిపక్షాలకు చెందిన 21 మంది సభ్యులు ఉంటారని, రాజ్యసభనుంచి పది మంది ఎంపిలు కూడా ఎంటారని అతెలిపారు. కిరణ్‌రిజిజు ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. జెపిసి ప్యానల్‌లో జగదాంబిక పాల్, నిషికాంత్‌దూబే,తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డికె ఆరుణ, గౌరవ్ గగోయ్,ఇమ్రాన్ మసూద్, మహ్మద్ జావేద్, మైలానా మొహిబుల్లా నద్వీ, కల్యాణ్ బెనర్జీ, ఎ.రాజా, లావు శ్రీకృష్ణదేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్‌సావంత్,సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్ మస్కే, అరుణ్‌భారతి, అసదుద్దీన్ ఒవైసీలు సభ్యులుగా ఉంటారు. వీరుకాకుండా రాజ్యసభనుంచి కూడా అధికార విపక్షాలకు చెందిన సభ్యులు పదిమందినిచేరుస్తున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఇదిలా ఉండగా మతచిచ్చురేపేందుకే వక్ఫ్‌బిల్లునుప్రవేశపెడుతున్నారని టిఎంసి ఎంపి శతృఘ్నసిన్హా ఫైర్ అయ్యారు. మతం ఆధారంగా చీలిక తీసుకురావాలని బిజెపి కుట్రలు చేస్తోందని, కేవలం ఒకే ఒక్క మతాన్ని టార్గెట్‌చేసి ఈ బిల్లును తెచ్చారన్నారు. విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంవల్లనే జెపిసికి తలొగ్గిందన్నారు. ఆజాద్‌సమాజ్ పార్టీ ఎంపి చంద్రశేఖర్ ఆజాద్‌కూడా బిల్లుపై విమర్శలుచేసారు. ముస్లింలు మేలుకోరే ప్రభుత్వమేనా ఇది అని ప్రశ్నించారు. ముస్లింల మేలుకోసం ఏ ఒక్క పథకం అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. మైలానా ఆజాద్ ఉపకార వేతనాలు రద్దుచేసిందని, మదర్సాలకు నిధులునిలిపివేసిందన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం మేలు కోరే సర్కారు కాదన్నారు. రాజ్యాంగాన్ని కాదని వారు ఎలాముందుకెళతారో చెప్పాలని డిమాండ్‌చేసారు. అలాగే వక్ఫ్ చట్టాలకు సవరణలు తెచ్చే బిల్లుకు శివసేన థాకరే గ్రూప్ వైఖరి స్పష్టంచేయాలన్నారు. సవరణ బిల్లు నుప్రవేశపెట్టిన సమయంలో తొమ్మిదిమంది యుబిటి ఎంపిలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని, ముస్లిం లఓట్లుకోసమే ఓటింగ్‌కు దూరంగాఉన్నారా అని షిండేశివసేన ఎంపి సంజయ్‌నిరుపమ్ విమర్శించారు.

# విజయవాడలోనే స్వాతంత్ర్య వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు

### కాకినాడలో పతాకాన్ని ఆవిష్కరించనున్న డి.సీఎం పవన్

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర,జిల్లా స్థాయిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఏపీ సాధారణ పరిపాలన శాఖ ప్రోటోకాల్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి విజయవాడలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతాయి.ఈ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తారు.విజయవాడ ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి.ఉదయం 9గంటలకు పతావిష్కరణ చేస్తారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ సతాకాన్ని ఆవిష్కరిస్తారు.ఆయా జిల్లాల్లో రాష్ట్రమంత్రులు పతకాలను ఆవిష్కరిస్తారు.శ్రీకాకుళంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్ననాయుడు.విజయనగరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్వతీపురం మన్యంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, విశాఖపట్టణంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, అనకాపల్లిలో హోంమంత్రి వంగలపూడి అనిత, తూర్పుగోదావరి జిల్లాలో కందుల దుర్గేష్, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్,పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మలరామానాయుడు, ఏలూరులో మంత్రి కొలుసు పార్థసారధి, కృష్ణాలో మంత్రి కొల్లు రవీంద్ర, గుంటూరులో మంత్రి నారా లోకేష్,పల్నాడులో మంత్రి నాదెండ్ల మనోహర్,బాపట్లలో మంత్రి గొట్టిపాటి రవికుమార్,ప్రకాశంజిల్లా లో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, శ్రీపోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మంత్రి పి,నారాయణ, చిత్తూరులో మంత్రి సత్యకుమార్, కడపలో ఎన్ఎండీ ఫరూక్,అన్నమయ్య జిల్లాలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి,తిరుపతిలో ఆనం రామనారాయణరెడ్డి, నంద్యాలలో బీసీ జనార్ధన్‌రెడ్డి అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్,కర్నూల్‌లో మంత్రి టీజీ భరత్ సత్యసాయి జిల్లాలో మంత్రి సవిత జాతీయ పతకాలను ఆవిష్కరిస్తారు.

## ఎమ్మెల్యే రఘురామ కేసు

### మాజీ సిఐడి అధికారికి ముందస్తు బెయిలుకు తిరస్కృతి

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఉండి శాసనసభ్యుడు కనుమూరి రఘురామకృష్ణం రాజు కు కస్టడీలో వేధింపుల(కస్టోడియల్ టార్చర్) కేసులో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు ఏపీ హైకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది.గతంలో పలు కేసుల్లో కనుమూరి తాను కస్టడీలో ఉన్నప్పుడు ఎస్పీ విజయ్‌పాల్ చిత్రహింసలు పాలుచేసారంటూ హైకోర్టును ఆశ్రయించారు.ముఖ్యంగా 2021 మేలో తనపై రాజద్రోహం కేసు నమోదు చేసి సిఐటి అధికారులు రాత్రంతా కస్టడీలో నిర్భందించి హతమార్చేందుకు ప్రయత్నించారరని ఇటీవల గుంటూరు నగరపాలెం స్టేషన్ ఫిర్యాదు చేయడంతో అక్కవి పోలీసులు కేసు నమోదు చేసారు.జఈ కేసులో మధ్యంతర బెయిల్ రోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అయితే ఆయనకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి ఏపీ హైకోర్టు నిరాకరించింది. రఘురామ ఫిర్యాదుతో గుంటూరులోని నగరంపాలెం పోలీసులు నమోదు చేసిన కేసుపై విజయ్‌పాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై ఏపీ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.రఘురామకు కస్టోడియల్ టార్చర్‌లో గాయలైనట్లు గతంలో సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది సిద్దార్ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు.విజయ్‌పాల్‌కు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొదని సిద్దార్థట లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ వాదనను పరిగణనలో తీసుకుని విజయపాల్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వడాని ఏపీ హైకోర్టు నిరాకరించింది.

## సచివాలయంలో రిజిస్ట్రేషన్ల నిలుపుదలపై హర్షం

**విజయవాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లను నిలిపేస్తూ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉండే పలు ఇబ్బందులను గుర్తించకుండా గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయంతో విఆర్ఓలకు, పంచాయితీ సెక్రటరీలకు, సర్పంచులకు మధ్య గొడవలు సృష్టించిన ఈ విధానం రద్దు ద్వారా సిఎం చంద్రబాబునాయుడు పరిపాలన సజావుగా సాగుతుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
షష్టి తె.5.45
చిత్త తె.5.48
వర్జ్యం ఉ.11.45-1.33
దు.ఉ.5.57-7.36,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.40-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. వస్తులాభం.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** స్థలాలు, భవనాల కొనుగోలు చేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కీలక వ్యవహారాలు అనుకున్న రీతిలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కన్య :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యుల సలహాతో భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. మెలకువ అవసరం.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది. క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** మిత్రుల ద్వారా కొన్ని సమస్యలు ఎదురై చికాకులు కలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఏకలవ్య ఆదర్శపాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

# విద్యార్థులకు మెరుగైన సేవలందించాలి :కలెక్టర్

## - ఆదర్శ గురుకులం పరిశీలన

**శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త** గిరిజన విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సేవలు, సదుపాయాలు కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఇక్కడ గురుకులంలో పరిపాలనా తీరు, విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరిశీలించారు. మెను ప్రకారం భోజనాలు అందిస్తున్నారా? లేదా? అని పరిశీలించారు. అలాగే విద్యార్థులకు బస సదుపాయాలను వరిశీలించారు. ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగస్తుల పనితీరును రికార్డులను తరగతి గదులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. సమాజంలో ఆదివాసిలకు ప్రభుత్వాలు ఎనలేని అవకాశాలున్నాయని విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. విద్యార్థులతో ఆయన ముఖాముఖి చర్చించారు. ఇక్కడ క్లాసులు ఎలా జరుగుతున్నాయి. సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం సిద్దంగా ఉందని అయితే విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రేమానురాగాలు కల్గి, విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహారించ కూడదన్నారు.

పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రిన్సిపల్, వార్డెన్‌ను సునిశితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ సుబ్రమణ్యం డెప్యూటీ తహశీల్దార్ చంద్రబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవేంద్రసింగ్ వార్డెన్ సచిన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న వైఎస్సార్సీ నేతలు

# విజయవాడలో వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల ఆందోళన

**విజయవాడ.ఆగస్టు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడకు విశ్వవ్యాప్త గుర్తింపును తీసుకుని వస్తోన్న భారీ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున తమ పార్టీ ప్రభుత్వ హయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసారని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గురువారం రాత్రి కొందరు పోలీసుల సహకారంతో విద్యుత్తు సరఫరా తీయించి వేసి, విగ్రహం కూలద్రోసేందుకు ప్రయత్నించారని వారు ఆరోపించారు. మాజీ సీఎం జగన్ విగ్రహాన్ని ఆవిష్కరించినట్లుగా వివరించే శిలా ఫలకాన్ని తొలిగించారని తెలిపారు. ఆ సందర్భంలో ఈ ఘాతుకానికి పాల్పడిన అధికార పార్టీ ప్రేరేపిత వ్యక్తులు విగ్రహం వద్ద ఉన్న సిబ్బందిని దౌర్జన్యంగా బయటకు తరిమేసారన్నారు. డీజీపీకి ,సమీప పోలీసులకు ఈ విషయాన్ని తెలిపినా వారు స్పందించలేదన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మెరుగ నాగార్జున, మాజీ ఎంపీ నందిగం సురేష్ మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి జరుగుతున్న సందర్భంగా నాలుగు వైపుల పోలీసులు పహరా కాసారన్నారు. విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు అడ్డుకునే ప్రయత్నం చేసినా పోలీసులు విధ్వంసకులకు సహకరించే రీతిలో వ్యవహరించారన్నారు. మాజీ ఎంఎల్ఏ మల్లాది విష్ణు ఈ సమాచారాన్ని విజయవాడ నగర పోలీసు కమీషనర్‌కు అందించినా ఆయన స్పందించలేదన్నారు. మీడియా సైతం ఈ అన్యాయాన్ని ఖండిస్తూ పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళినా వారు పట్టించుకో లేదన్నారు. ఈ దాడికి తగిన మూల్యాన్ని ప్రభుత్వం చెల్లించక తప్పదన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, పోతిన మహేష్ తదితరులు ఆందోళనకు మద్దతుగా నిలిచారు.

# తిరుమల సమాచారం

## కన్నులపండువగా గరుడపంచమి గరుడసేవ

**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠమ్ ఏడుకొండలు శుక్రవారం రాత్రి గరుడపంచమి వేళ గరుడవాహనసేవతో పులకించింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న మయలప్పస్వామిని విశేష ఆభరణాలంకృతుడ్ని చేసిన ఆలయ అర్చకులు ఆలయం నుండి వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. వజ్రవైడూర్యకెంపులు, రత్నాలు పొదిగిన పచ్చల హారం ధరించిన మలయప్ప గరుడునిపై అధిరోహించారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య వాహనం కదిలింది. ఆలయ మాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా మలయప్పకు కర్పూరహారతులిచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. గోవిందనామస్మరణల నడుమ తిరుమలగిరులు ప్రతిధ్వనించాయి. సాయంత్రం వరుణదేవుడు చిరుజల్లులతో పలకరించగా గరుడునిపై ఏడుకొండలదేవుడు భక్తులను కటాక్షించాడు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ



లోకనాథం, వింగ్ వివిస్ఒ ఎన్‌టివి రామ్ కుమార్, తిరుమల వివిస్ఒ అల్లంసురేంద్ర, అర్చకులు, ఆలయ పారుపత్తేదార్ శ్రీహరి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 19వతేదీశ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆరోజు రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడసేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## వరుససెలవులతో ఏడుకొండలు కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు



**తిరుమల,సెప్టెంబర్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వారాంతం రెండవశని, ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు నందకం వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

భక్తజనంతో నిజంగానే కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం

### చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి



**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడంతో మనసు ఆనందంగా ఉందని ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి, గోవ రాష్ట్రమంత్రి విశ్వజిత్‌రాణే వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇస్రో చైర్మన్ ఆధ్వర్యంలో అంతరిక్ష పరిశోధనలపై విస్తృత ప్రచారం

## - 13న శ్రీహరికోటలో స్పేస్‌డే కార్యక్రమాలు - 15న ఎస్ఎస్ఎల్‌వి డి3 ప్రయోగ వీక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 9 ప్రభాతవార్త** అంతరిక్ష ప్రయోగాలలో భారత్ సాధించిన గఘన విజయాలపై ఇస్రో విస్తృత ప్రచారం చేపట్టింది. ఏడాది కాలంగా పరిశోధన ఫలితాలపై దేశ వ్యాప్తంగా ఎన్నెన్నో కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం ఇస్రో కార్యక్రమాలు వివరిస్తున్నారు. చంద్రయాన్-3 చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన తర్వాత సరిగ్గా ఏడాది రోజున ఈ నెల 23న దేశ రాజధాని స్థాయిలో ఒక ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. నెలరోజుల వ్యవధిలో రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటతో పాటు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, అహ్మదబాదులోని ఎస్ఎసి, బెంగళూరులోని యుఆర్ఎస్ఇ, ఉత్తర భారతంలోని అంతరిక్ష కేంద్రాల ఆధ్వర్యాన ఎంపిక చేసిన పట్టణాలు, నగరాలు, విశ్వవిద్యాలయాల్లో ఇస్రో కార్యక్రమాలు ఇప్పటిదాకా ఘనంగా నిర్వహించారు. తిరుపతికి సమీపంలోని రంగంపేటలో ఉన్న మంచు మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో కూడా గురు, శుక్రవారాలలో ఇస్రో కార్యక్రమాలు చేపట్టింది. దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో విద్యాదాత ఎం.మోహన్‌బాబు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ వాహనంలో స్వయంగా మోహన్‌బాబు నడుపుతూ ఇస్రో ఛైర్మన్‌ను కార్యక్రమానికి తీసుకెళ్లారు. అక్కడి నేషనల్ అట్మాస్పిరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ గాదంకి కేంద్రం శాస్త్రవేత్తలతో పాటు షార్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వందలాది మంది విద్యార్థులు, తిరుపతికి చుట్టుపక్కల ఉన్న కొన్ని పాఠశాలల పిల్లలు కూడా పాల్గొని ఇస్రో విజయాలను తెలుసుకున్నారు. ప్రపంచ స్థాయిలో మనం సాధించిన సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకున్నారు. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రచారంలో ఉన్న వ్యోమ గాముల అంతరిక్ష యాత్ర ఇందులో ప్రత్యేకమైనది. ఇదిలావుంటే ఇప్పటిదాకా శ్రీహరికోట ఆధ్వర్యంలో ఏపీతో పాటు ఒరిస్సా, తమిళనాడు, పాండిచ్చేరిలలో స్పేస్‌డే కార్యక్రమాలు జరిపారు. ఈ నెల 13న శ్రీహరి కోటలో మరోసారి స్పేస్‌డేను నిర్వహించ నున్నారు. ఈ నెల 15న శ్రీహరికోట నుంచి జరపతలపెట్టిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగ వీక్షణకు ఇస్రో దరఖాస్తులు ఆహ్వానించింది.



బ్యాటరీ కారులో శాస్త్రవేత్తతో మంచు మోహన్‌బాబు

శుక్రవారం సాయంత్రం నుంచి ఉత్సాహవంతులు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఇస్రో అధికారులు ప్రకటించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు ఆ రోజు ఉదయం 9.17 గంటలకు భూపరిశీలన ఉపగ్రహం ఇఒఎస్-8ని ఎస్ఎస్ఎల్‌వి డి3 ప్రయోగం ద్వారా భూమికి తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు.



# తిరుపతిలో వేడుకగా జాతీయ సంగీత సాహిత్యనృత్యోత్సవాలు

**తిరుపతి,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక సమాజంలో...నేటి సాంకేతిక యుగం పరిస్థితుల్లో కనుమరుగైపోతున్న కళలను కాపాడుకుని, కళాకారులను ప్రోత్సహించడానికి రాయలసీమరంగస్థలి శ్రీకృష్ణదేవరాయ జాతీయ సంగీత సాహిత్యనృత్యోత్స వాలు నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో మూడురోజులు జరిగే జాతీయ నృత్యోత్స వాలు శుక్రవారం ఉదయం లలితాంబికా నృత్యాలయంకు చెందిన హరిణి, హర్షిణి నృత్యప్రదర్శనతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజ, సుబ్రమణ్యంరెడ్డి, చెంగారెడ్డి, కొత్తపలి మునిరత్నం పాల్గొని జ్యోతిప్రజ్వలనతో లాంఛనంగా మొదలయ్యాయి. గత 34సంవత్సరాలుగా ఈ జాతీయ స్థాయి ఉత్స వాలు నిర్వహించడం రాయలసీమ రంగస్థలికే సాధ్యమైందని తెలిపారు. తెలుగురాష్ట్రాల నుండి హాజరైన వందలాదిమంది కళాకారులు తమతమ అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

## పోలీసుల సమక్షంలోనే హత్యలు, హత్య చేసిన వారిపై.. చేయించిన వారిపై కేసులు పెట్టాలి, హైకోర్టును ఆశ్రయిస్తా.. అవసరమైతే సుప్రీంకోర్టు తలుపు తడతా మాజీ ముఖ్యమంత్రి జగన్

**నంద్యాల, ఆగస్టు 09, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు నెలలుగా అరాచక పాలన కొనసాగుతోంది.. లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది.. పోలీసుల సమక్షంలోనే దారుణ హత్యలు జరుగుతున్నాయి. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయిస్తా.. అవసరం అయితే సుప్రీంకోర్టు తలుపు తడతాను. హత్యలు చేసిన వారితో పాటు వారికి మద్దతు ఇచ్చిన వారిని కూడా కేసులలో ముద్దాయిలుగా చేరిస్తేనే లా అండ్ ఆర్డర్ బ్రతుకుతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా సీతారామపురంలో హత్యకు గురైన పసుపులేటి సుబ్బరాయుడు కుటుంబాన్ని వైయస్ జగన్ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా..? అంటూ ఆవేశంతో ఊగిపోయారు. పోలీసుల సమక్షంలోనే సుబ్బరాయుడు ఇంటిపై దాడి చేసిన టిడిపి మూకలు... సుబ్బరాయుడు ఇంటిపై దాడి చేసి, కత్తులతో పొడిచి, కర్రలు, రాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారన్నారు. ఆ సమయంలో నారపురెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. ఇదంతా చంద్రబాబు నాయుడు చేస్తున్న రాక్షపాలనకు నిదర్శనం అన్నారు. ఎన్నికల సమయంలో టిడిపి పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఆ విషయంపై ప్రజలు ప్రశ్నించకూడదని రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల వేళ పిల్లలు కనిపిస్తే నీకు రూ.15000 నీకు రూ.15000 అంటూ ప్రలోభాలు పెట్టారని, అక్క చెల్లెమ్మలకు రూ.18 వేలు అని, నిరుద్యోగికి నిరుద్యోగ భృతి అని, రైతుకు రూ.20,000 అని హామీలిచ్చి అమలు చేయడం లేదన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత చంద్రబాబు అందరినీ మోసం చేశాడని జగన్ వివరించారు. అదే మీ జగనన్న ఉండి ఉంటే ఇచ్చిన హామీలన్నీ కొనసాగుతూ ఉండేవని పేర్కొన్నారు. హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన బాబు ఆయన కుమారుడు లోకేష్ రాష్ట్రంలో రెడ్ బుక్ పేరుతో కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



సుబ్బారాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగన్



# తిరుమల మఠంలో గుట్టుగా రెండో పెళ్లికి సిద్ధం

## - మొదటి భార్య రాకతో విఫలం, యువకుడు పరారీ


**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** మొదటి భార్య ఉండగానే పలుకారణాలతో రెండో పెళ్ళికి సిద్ధమైన ఓ యువకుడి బాగోతం ఇది. తిరుమలలోని ఒమఠంలో రెండోపెళ్ళి గుట్టుగా చేసుకుందామని కుటుంబసభ్యులతో కలసి వచ్చిన అతనికి చివరకు చేదుసంఘటన ఎదురైంది. దీంతో అక్కడ నుండి యువకుడు, కుటుంబసభ్యులు పరారయ్యారు. తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణకు అందిన ఫిర్యాదు మేరకు...తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన రాకేశ్‌కు హనుమకొండకు చెందిన సంధ్యతో 2016లో పెద్దల సమక్షంలో వివాహమైంది. వివాహమైన తరువాత కొంతకాలం వీరి కాపురం సవ్యంగానే సాగింది. వీరికి ఓ పాప కూడా ఉంది. ఈ మధ్య భార్యభర్తల మధ్య కుటుంబతగాదాలు కారణంగా ఇరువురు దూరంగా ఉంటున్నారు. ఈ విషయంలో కోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాకేశ్ మరో యువతితో తిరుమలలో రెండో పెళ్ళి చేసుకునేందుకు సిద్ధమై కుటుంబసభ్యులు, బంధువులతో తిరుమలలో ఒమఠంకు చేరుకున్నారు. ఇక్కడ పెళ్ళి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సంధ్యకు అందిన సమాచారంతో ఆమె శుక్రవారం తిరుమలకు చేరుకుంది. తిరుమల 2టౌన్ సిఐ సత్యనారాయణను ఆశ్రయించింది. పోలీసులు మఠంకు చేరుకునేలోపు రాకేశ్ అతని కుటుంబసభ్యులు పరారయ్యారు. అయితే పోలీసుల విచారణలో ఆ మఠంలో ఎలాంటి వివాహాలు జరిపించడం లేదని తెలిపారు.

# రాష్ట్ర ప్రత్యేక బలగాల అభివృద్ధికి ప్రతిపాదనలు :డిజి త్రివిక్రమ్ వర్మ

**సచివాలయం,ఆగస్టు 09,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక బలగాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర ఎస్‌పిఎఫ్ డిజి త్రివిక్రమ్ వర్మ తెలిపారు. శుక్రవారం ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ పోలీస్ ప్రత్యేక బలగాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు

# సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సప్తగిరులకు మెరుగులు

**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవవ్ ు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్స వాలకు ఏడుకొండలు సిద్ధమవుతున్నాయి. సహజంగా తొమ్మిదిరోజులు జరిగే దేవుని ఉత్స వాల్లో రోజుకు రెండు వాహనసేవల్లో భగవంతుడు భక్తులకు దర్శనమిస్తాడు. ఈ వాహనసేవల వీక్షణకు దేశం నలుమూలల నుండి అశేషసంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకుంటారు. భక్తులను ఆకట్టుకునేలా తిరుమలలో ఏర్పాట్లు మొదలయ్యాయి. పుణ్యక్షేత్రం తిరుమల అంతటా రంగురంగులు వేయడం, ఆలయం ముందు, వాహనమండపం, అదనపు ఇఒ కార్యాలయం, ఎస్వీఅతిధిగృహం, రాంభగీచా కాటేజీలు, మినీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో పూర్తిగా రంగులు వేసే పనులు మొదలుపెట్టారు.



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుండి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్‌గానీ, సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, రాంభగీచా బస్టాండు ప్రాంతాల్లో దిగితే ఎటువెళ్లాలి అనేది తెలియక నేటికీ భక్తులు ఆయోమయానికి గురవుతుంటారు. కొండపై కొన్నిచోట్ల యాత్రికులకు సులువుగా వసతి గృహాలు. కాటేజీలు తెలుసుకునేలా, ఆలయానికి వెళ్ళే మార్గాలు తెలిసేలా సూచికబోర్డులు

# భక్తుల కోసం 'మార్గదర్శిని' యాప్

## తిరుమలలో సులువుగా గమ్యస్థానాలు గుర్తింపు

ఏర్పాటుచేసి ఉన్నా యాత్రికులు వీటిపై ఆధారపడటం లేదు. రోడ్డుపై ఉన్నఫళంగా ఖాకీ దుస్తులు ధరించిన పోలీసులుగానీ, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బందిగానీ, తెల్లని దుస్తులు ధరించిన టిటిడి సిబ్బందిని ఫలానా ప్రాంతానికి ఎటు వెళ్ళాలని అడిగే వారే ఎక్కువగా కనిపిస్తుంటారు. కొందరు తమిళం, కన్నడ భాష రానివారైతే మాకు తెలియదని ఏకంగా చెప్పేస్తుంటారు. ఇప్పుడు ఇలాంటి భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానమ్ తిరుమలకు వచ్చిన భక్తులు తాము ఉన్న చోటు నుండి ఎక్కడకు, ఎలా చేరుకోవచ్చు, ఆ అతిధిగృహం ఎక్కడ, ఎంత దూరంలో ఉందనే పూర్తి సమగ్రసమాచారం తెలిపే యాప్‌ను క్యూఆర్ కోడ్‌తో సిద్ధంచేశారు. ఈ యాప్ వినియోగంపై యాత్రికుల్లో అవగాహన కల్పించాల్సి ఉంది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని తిరుమల కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వస్తే అక్కడ నుంచి ఎటువెళ్ళాలో తెలియని ఆయోమయంలో ఇంకా ఉన్నారు. సులువుగా శ్రీవారి ఆలయం, పద్మావతి విచారణ కార్యాలయం, సిఆర్ఓ, రాంభగీచా చేరుకునేందుకు ఇబ్బందులు పడుతుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

ఆర్.సి.నెం.1897/2015/ఎ6, టెండరు & వేలము నోటీసు తేది: 03.08.2024

అటవీ నేరములలో పట్టుబడి ప్రభుత్వపరము చేయబడిన 34 వాహనములను కొనదలచిన వారి నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. ఆసక్తి కలవారు 21.08.2024 మ.3.00 గం.లోపు తమ సీల్డు టెండర్లను ఈ కార్యాలయము నందు స్వయముగా అందచేయవలసినదిగా తెలియజేయడమైనది. వాహనముల వివరాలను www.forests.ap.gov.in లో ఉంచబడినది. పై వేలము తేదీ నందు అమ్ముడుపోగా మిగిలిన వాహనములు తదుపరి 23.08.2024 మరియు 28.08.2024 తేదీలందు వేలము వేయబడును. ఇతర వివరములకు, సందేహ నివృత్తికై సంప్రదించవలసిన ఫోన్ నెం. 08514-242463, 7010745964.

సం/-. డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, నంద్యాల.

DIPR.No. 13854/CL/Advt/1/1/2022-23 తేదీ: 09.08.2024

నెం. 47/2/2023-Amn.I
భారత ప్రభుత్వం
నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వశాఖ
అటల్ అక్షయ్ ఊర్జా భవన్, CGO కాంప్లెక్స్ ఎదుట
లోధి రోడ్, న్యూఢిల్లీ - 110003

నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వశాఖలో డిప్యూటేషన్/సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ ప్రాతిపదికపై లెవెల్ 13A (రూ.131100-216600/-)లో సైంటిస్ట్ 'F' ఉద్యోగానికి, లెవెల్ 14 (రూ.144200-218200/-)లో సైంటిస్ట్ 'G' ఉద్యోగానికి, సైంటిస్ట్‌లు 'F' (03 పోస్టులు) మరియు సైంటిస్ట్ 'G' (03 పోస్టులు) ఉద్యోగాల భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి. ఖాళీ ప్రకటన పూర్తి వివరాలు నవ మరియు పునరుత్పాదన మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ "www.mnre.gov.in" పై అందుబాటులో ఉన్నాయి.

నిర్దేశిత నమూనాలో దరఖాస్తులను క్రింది చిరునామాకు పంపడానికి చివరి రోజు ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులు అయివున్నది.

సం/- (అరుణవ సేన్ గుప్తా)
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ

CBC 28101/11/0002/2425

వార్త

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

-జార్జి ఎలియట్

# పౌష్టికాహార లోపంలో భారతావని

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్‌లో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతోబాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్య రాజ్యసమితి నివేదిక ఏనాటినుంచో చెప్తున్నది. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడుశాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారెవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సిన పాలక పెద్దలే తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడంకూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందకేవస్తుంది. దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంత మందికి అందిస్తున్నారో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. ఎన్నో ప్రాంతాల్లో బ్యాగులు మార్చి పౌష్టికాహారాన్ని పశువుల దాణాగా మార్చి అమ్ముకుంటున్నవైనం గతంలో వెలుగుచూసింది. దేశంలోనేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతుందని చెప్పొచ్చు. ఇటీవల వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉండవచ్చునని ప్రపంచ ఆహారనివేదిక బయటపెట్టింది. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లో ఉన్నారని గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేవెల్లడించింది. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని (ఐసీడీఏ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలలో మధ్యాహ్నభోజనం, తదితర ఎన్నో కార్యక్రమాల కింద యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. మరొకపక్క సబ్సిడీతో యేళ్ల తరబడి బియ్యం సరఫరా చేయడమే కాదు ఉచితంగా కూడా ఇచ్చే కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది. అయినా భారత్‌లో పౌష్టికాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో అనేకసమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్ఫైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడంలేదు. మరో పంతొమ్మిదిశాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు. ముప్ఫైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. అన్నింటికంటే మించి గిరిజనప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పౌష్టికాహార లోపంతో శరీరంలో ఉండాల్సిన విటమిన్లు తగ్గిక్రమేపీ అంధత్వం వ్యాపిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరోగ్యం విషయంలో గిరిజన ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతూనే ఉన్నాయి. దేశంలో పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్ల లోపు ఉన్న మహిళల్లో 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పరిస్థితిని గమనించిన ఒడిశా ప్రభుత్వం 2030నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల ఐదువందల యాభైనాలుగుకోట్ల రూపాయలవ్యయంతో ప్రత్యేక పథకాన్ని తెచ్చి2030 నాటికి వారిని ఆరోగ్యవంతులుగా చేయాలని నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆకోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు అన్నీ సక్రమంగానే ఉన్నా సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గతదశాబ్దకాలంగా ఆహారోత్పత్తుల కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండుపూటల ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో కనీస పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టి కాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాలు, అదనంగా నిధుల గురించి ఆలోచించే కంటే ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాలను చేరుకోగలుగుతాం.



చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.

-ఐ.జాన్సన్



పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.

-ఆస్కార్ వైల్డ్

## ప్రజావాక్కు



### ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధి ఉండాలి

గిరిజన సంస్కృతి, సంక్షేమం, అభివృద్ధి తదితర విషయాలు వివిధకార్యక్రమాల ద్వారా సమాజం దృష్టికి వస్తాయి. రాష్ట్రం నలుమూలలా ప్రభుత్వం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఈవేడుకలు జరుగనుండడంహర్షణీయం. పౌర సమాజంలో ముఖ్యంగా బాధితవర్గాలలో తమ హక్కులు, బాధ్యతలు, ప్రత్యేక రక్షణల పట్ల చైతన్యం ఉంటేనే అదిసాధ్యం. ఆదివాసీల విషయమే తీసుకుంటే వారు అడవులు, భూమి, ప్రభుత్వఉద్యోగాలు, వారిఅభివృద్ధిఈమూడు అంశాల సమర్థ నిర్వహణ పై ఆధారపడి ఉంది. విద్య, వైద్యరంగాల సేవలు గూడెం దాకాచేరాలి. పౌష్టికాహారం, ఆహారభద్రత, ఉపాధి అవకాశాల్ని పెంచాలి. సమగ్ర ప్రణాళికలు, చట్టాలు, నిధులు వాటిని సాధించగల యంత్రాంగంఉన్నాసాధ్యంచేయగల రాజకీయసంకల్పం అవసరం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

ప్రభుత్వరంగ సంస్థలైన భారతీయ రైల్వేలుసింగరేణి బొగ్గు గనులలో కంప్యూటర్ ఆధారిత యంత్రాలను వ్యవస్థలను వినియోగించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రవాణా బొగ్గును ఉత్పత్తి చేస్తూజాతికి అత్యుత్తమ సేవలు అందిస్తున్నవి. కానీ ఈ సంస్థలలో ఇటీవల పదేపదే ప్రమాదాలు సంభవించే రైల్వే ప్రయాణికులకు గనుల ద్వారా ఇంధనం విద్యుత్‌ను అందించే బొగ్గు ఉద్యోగులకు భయభ్రాంతులు కలుగుతున్నవి. ఇందులో పనిచేసే ఉద్యోగులందరికీ అత్యున్నత సాంకేతికత తో కూడిన పనిముట్లు ఇతర పరికరాలు అందిస్తున్నారు భద్రత రక్షణ నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంలో విఫలం చెంది ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయకపోవడంవల్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితివచ్చింది. గత సంవత్సరం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కె.సతీష్, భూపాలపల్లిజిల్లా

### నిరంకుశ పాలనకు చరమగీతం

నిరంకుశ, అవినీతికర పాలనకు బంగ్లాదేశ్ విద్యార్థులు చరమగీతం పాడారు. ఒకప్పుడు లక్షలాదిమంది ఆహ్వానంతో దేశంలో అడుగుపెట్టిన హసీనా ప్రజాగ్రహానికి భయపడి హడావిడిగా దేశం విడిచిపెట్టాల్సి రావడం స్వయంకృతం. విద్యార్థులను ప్రభుత్వం అణచివేతలో నాలుగు వందల మందిపైగా ప్రాణాలు కోల్పోవడం విచారకరం. బంగ్లాదేశ్‌లో గత పదేళ్లుగా నిరంకుశ ప్రభుత్వం సాగింది. నయా ఉదారవాద విధానాల అమలుకు పోటీపడడంతో అవినీతిపెచ్చుమీరింది. బ్యాంకులకు ఎగవేతలు, కుంభకోణాలు సర్వసాధారణమయ్యాయి. ఆర్థిక అసమానతలు ఆకాశాన్నంటాయి. నిరుద్యోగం తీవ్రరూపం దాల్చింది. ద్రవ్యోల్బణం పదిశాతానికి ఎగబాకింది. సామాన్యుల జీవితాలు అతలాకుతలమయ్యాయి. కిందిస్థాయిలోఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యం గొంతునొక్కారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గౌరవప్రదమైన అంతిమ సంస్కారం

బ్రెయిన్ డెడ్‌తో మరణించి అవయవదానంతో పలువురికి ప్రాణదానం చేసిన అవయవదాతలకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు చేయాలని ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం. అవయవదాతల కుటుంబ సభ్యులను అభినందిస్తూప్రశంసాపత్రం, శాలువా అందచేయడమేకాక గౌరవ సూచికంగా రూ.పదివేలు ప్రోత్సాహక నగదు అందించాలని నిర్ణయించింది. అవయవదాత అంతిమ సంస్కారాన్ని అధికార లాంఛనాలతో నిర్వహిస్తారు. అంతిమ సంస్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లేదా ఉన్నత అధికారి తప్పక పాల్గొనాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అవయవాలను సేకరించిన ఆస్పత్రి నుంచి నివాస ప్రాంతం వరకు పార్థివదేహాన్ని ఉచితంగా తరలిస్తారు. ఈ విధమైన ప్రోత్సాహంతో మరింత మంది అవయవదానానికి ముందుకు వస్తారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సరైన నిర్ణయం తీసుకోవాలి

ఎన్నికలు దృష్టిలోపెట్టుకుని డిఎస్సీ పోస్టులు భర్తీ చేయడం సరి కాదు. టీచర్లు సరిగ్గా బడికి వెళ్లుతున్నారా? సరిగ్గా కరికులమ్ పాటిస్తున్నారా? నోట్సు సరిగ్గా దిద్దుతున్నారా? సయమ పాలన చేస్తున్నారా? ఇవన్నీ ప్రతి ఎమ్మెల్యే చూడాలి. ప్రతి నెల నివేదిక విద్యామంత్రికి తెలియచేయాలి. సరిగ్గా పనిచేయని టీచర్లను పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించి కాంట్రాక్టు టీచర్లను, గెస్ట్ టీచర్లను నియమించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# విత్తమంత్రి 'బడ్జెట్' విన్యాసాలు

**ఐదేళ్లకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఇష్టానుసారంగా అప్పులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులు, అప్పులు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులు తెచ్చినా, మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం మోపినా ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చాలా రోజుల తర్వాత కలిసిన మిత్రుడిని పరామర్శిస్తూ ఎలా ఉన్నావు? ఏం చేస్తున్నావు? అని అడిగాడట ఒక పెద్ద మనిషి. నాకేమిటి హాయిగా, కడుపులో చల్ల కదలకుండా సొంత ఊరిలోనే వ్యవసాయం చేస్తున్నానని జవాబు ఇవ్వడంతో ఎన్ని అరకల వ్యవసాయమని మళ్లీ ప్రశ్నించాడట. నాది నా పటేల్‌ది కలిస్తే వంద అరకల వ్యవసాయమని హుందాగా జవాబు ఇచ్చాడట. ఆ వంద అరకలకు చెందిన రెండు వందల ఎడ్లలో నీవెన్ని? అంటే 'దొడ్లో కాలిరిగి ఉన్న ఎద్దులేస్తే, పోయిన ఎడ్లు దొరికితే, అత్తగారింటి నుంచి ఒక ఎద్దును తోలుకొస్తే, శౌకారు ఎద్దు కొనుగోలుకు ఇస్తానన్న అప్పు ఇస్తే నావి నాలుగు ఎడ్లు అవుతాయని అన్నాడట' అంటే ఆయన వద్ద ఉన్నది ఒకే ఒక ఎద్దు. అదికూడా కాలు విరిగి దొడ్లో పడిఉంది. ఆయన చెప్పుకుంటుంది మాత్రం రెండు వందల ఎడ్లతోవ్యవసాయం చేస్తున్నట్లు. అలానే ఉంది మన దేశంలోని ఎన్నో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి. గత నెల చివరివారంలో తెలంగాణ ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అందుకు అద్దం పడుతున్నది. మొత్తం రెండు లక్షల తొంభైఒక్కవేల నూట యాభైతొమ్మిది కోట్లతో భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా ఆయన ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారనేది స్పష్టంగానే కనపడుతున్నది. అంత భారీఎత్తున వరాలు కురిపించి అవన్నీ పూర్తి చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమాత్రం నిధులు ఉన్నాయంటే ఆలోచించాల్సిన విషయమే. మిగులు నిధులు సంగతి దేవుడెరుగు అప్పులు ఆరులక్షల డెబ్బైవేలకోట్ల రూపాయలకు పైగా ఉన్నాయి. గత పాలకులు చేసిన రుణాల్లో అసలు వడ్డీలతో కలిపి నూతన ప్రభుత్వం నలభైరెండువేలఎనిమిది వందల తొంభైరెండు కోట్లు చెల్లించినట్లు ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ముప్ఫైఐదువేల నూటపద్దెనిమిది కోట్లు రుణాలు తీసుకున్నట్లు వివరించారు. అప్పులు చేయడం తప్పని చెప్పడం లేదు. అభివృద్ధి జరగాలంటే నిర్మాణాత్మక కార్యక్రమాలకు అప్పులు చేయాల్సిందే. అందులో మరో వాదనకు అవకాశం లేదు. కానీ అప్పులు తీర్చేశక్తి ఉందా? లేదా? తీర్చాలంటే ఎలా? తదితర అంశాలన్నీ పరిగణనలోకి తీసుకొని అప్పులు చేయాలి. ఏదిఏమైన రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏమాత్రం బాగాలేదనే విషయం అందరికి తెలిసిందే. రాబడికన్నా ఖర్చు పెరిగిపోయింది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం పూడ్చేందుకు గత పదేళ్లలో మితిమీరిన అప్పులు చేశారు. రాబోయే ఆదాయాన్ని ఊహించుకుంటూ మళ్లీ ఇప్పుడు ఇష్టానుసారంగా పథకాలు ప్రకటించారు. మరొకపక్క పన్నులు వేసి ప్రజలపై అధిక భారం మోపలేమని చెప్తున్నారు. ఇప్పటికే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పన్నులు ప్రజానీక జీవనాన్ని దుర్భరం చేస్తున్నాయి. బతుకుభారం మోయలేనంత భారంగా తయారైంది. ఆర్థిక భారంతో సామాన్యులు మూడు పూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. ఈ పరిస్థితుల్లో ముందు, వెనుక ఆలోచించకుండా ఓట్లకోసం, సీట్ల కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు పాలకులుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నెలనెల ఉద్యోగుల జీతభత్యాలకే 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లు ఎప్పటికప్పుడు వెతుకులాడుకోవాల్సిన పరిస్థితుల్లో ప్రస్తుతం రుణమాఫీకి ముప్ఫైవేల కోట్లకుపైగా సమకూర్చడం ఆర్థికమంత్రికి తలకు మించిన భారంగా తయారైంది. అయినా దశలవారీగా రెండు విడతలు పూర్తి చేసి మూడో విడత ఆగస్టు 15వ నాడు ప్రారంభించబోతున్నారు. రెండు విడతల్లో కూడా కొందరికి మాఫీ డబ్బు అందలేదు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇది జరిగిందని ముప్ఫైవేల మందికి ఇంకా వేయాల్సి ఉంద ని, త్వరలో వారి ఖాతాల్లో జమచేసే ఏర్పాటు చేస్తామని వ్యవసాయశాఖా మంత్రి ప్రకటించారు.



ఇకపోతే రైతుబంధు ను పదివేల నుంచి పదిహేనువేల రూపాయలకు పెంచి రైతు భరోసా కింద ఇస్తామని ప్రకటించారు. అదేకాదురైతులు పండించే ధాన్యానికి క్వింటాలుకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తామన్నారు. రైతు కూలీలకు యేటా పన్నెండువేల రూపాయలు ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే రెండువేల నాలుగు వందల కోట్ల రూపాయల వరకు ఈ పథకానికివెచ్చించారు. గృహజ్యోతి కింద నిరుపేదలకు విద్యుత్ సబ్సిడీ పేరుతో ఐదువందల ఎనభై కోట్లకుపైగా ఖర్చు చేశారు. వీటన్నింటికి రాబోయే రోజుల్లో నిధులు ఎలా సమీకరించాలో ఆర్థికశాఖకు కూడా అర్థం కావడంలేదు. వచ్చే ఆదాయంలో ముప్ఫై నాలుగు శాతం అప్పులు, వడ్డీలు తిరిగి చెల్లించడానికి సరి పోతుంది. మరో ముప్ఫైఐదుశాతం జీతాలు, పింఛన్లకుపోతే మిగిలిన దాంట్లోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. ఇక ఆదాయ వనరుల గూర్చి భారీగానే అంచనా వేశారు. గత యేడాది పన్నుల రాబడి 1.11లక్షల కోట్లుకాగా, ఈయేడాది ఇరవై నాలుగు శాతం పెరిగి 1.38 లక్షల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నారు. పన్నేతర రాబడిగత యేడాది 23.819 కోట్లు రాగా ఈసారి ఏకంగా ముప్ఫైఐదు వేలకోట్లకు దాటి పోతుందని, పన్నుల రాబడిలో గత యేడాది గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో కేంద్రం నుంచి తొమ్మిదివేల ఏడువందల ఇరవై తొమ్మిది కోట్లు మాత్రమే రాగా ఈసారి ఏకంగా ఇరవైఒక్కవేల ఆరువందల ముప్ఫైఆరుకోట్లు వస్తా యని అంచనాలున్నాయి. ఇక అన్నింటికంటే ముఖ్యంగా ఎక్సైజ్ రాబడి గత యేడాదికంటే ఐదువేల మూడువందల కోట్లకు పైగా పెరిగి ఇరవైఐదువేల ఆరువందల పద్దెనిమిది కోట్లు వస్తాయని ఇలా అన్ని శాఖల్లోనూ రాబడి పెరుగు తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. అంచనాల మేరకు రాబడి సమకూరినా ఎన్నికల్లో ప్రకటించిన అన్ని హామీలను నెరవేర్చడం సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంచనాల మేరకు ఈ రాబడులు అన్నీ వచ్చినా ప్రకటించిన కార్యక్రమాలకు నిధులు సరిపోవు. మళ్లీ అప్పులపై ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడతాయని అంటున్నారు. ఇలాగే అప్పులు పెరిగిపోతే చెల్లించుకోలేని పరిస్థితులు ఎదురు కావొచ్చు. ఇది ఒక్కమాటలో చెప్పాలంటే దివాలాకు అద్దంపట్టే పరిస్థితి. వ్యక్తులకు సంబంధించి దివాలా అనేది ఒక తీవ్రమైన విషయం. సామాజిక వెలికి గురయ్యే దౌర్భాగ్యపరిస్థితి. ఈ దురదృష్టకర పరిణామం ఒక ప్రజా ప్రభుత్వానికి సంప్రాప్తిస్తే తదనంతరం సంభవించే పరిణామాలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో ఊహించడం కష్టం. మొన్న పొరుగునున్న శ్రీలంకలో ఏమైందో చూశాం. ఇప్పుడు కాకపోయినా ఏదో ఒకరూపంలో ఆదాయం పెంచుకోకతప్పదు. అందుకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రజలపై భారం మోపకమానరు. ఇది ఎంతవరకు సమంజసమనే ప్రశ్న ఉదయిస్తున్నది. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఆదాయాన్ని పెంచుకోవాల్సిందే. ప్రజలపై పన్నులు వేయాల్సిందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. పిల్లి తన పిల్లలను నోటితో పట్టుకొని ఒక చోటి నుంచి మరొక చోటికి తీసుకువెళ్తుంది. ఒక ఇంటిపై నుంచి మరొక ఇంటిపైకి దూకుతున్నప్పుడు నోట్లో ఉన్న పిల్లికూన జారిపడుతుందేమోనన్న భయంగమనించేవారికి కలుగుతుంది. గట్టిగా పట్టుకున్నది కనుక జారిపోలేదు కదా అనుకొని పిల్లికూన శరీరంపై పంటిగాట్లకొరకు వెతికినా కన్పించవు. అంటే పిల్లికూనకు గాట్లు పడకుండా, జారిపోకుండా పట్టుకోగలిగిన నైపుణ్యం, నేర్పు, సామర్థ్యం ఆ పిల్లికి ఉంటాయి. అలాగే ప్రజలకు భారం తెలియకుండా పన్నులు వేసి, వసూలు చేయగలిగిన సామర్థ్యం ప్రభుత్వానికి ఉండాలి. అప్పుడే అది ప్రజాప్రభుత్వం అంటారు. ఇప్పటికైనా పాలకులు తమ ఆర్థిక విధానాల పట్ల ఆత్మపరిశీలన చేసుకోవాలి. వ్యయం అదుపు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. ముఖ్యంగా అవినీతిని నియంత్రించేందుకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. అప్పు చేయడంలోనే కాదు వాటిని సద్వినియోగం చేసుకోవడంలో శ్రద్ధ చూపాలి. పొదుపు మాటల్లో కాకుండా ఆచరణలో చేసి చూపించాలి. అంతేకాదు రాజ్యాంగంలో కూడా కొన్ని మార్పులు అవసరమేమోననిపిస్తున్నది. ఐదేళ్లకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఇష్టానుసారంగా అప్పులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులు అప్పులు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలు అవినీతిపరులపాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులు తెచ్చినా, మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం మోపినా ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు. ●

# విద్యావ్యవస్థలో మార్పులు అవసరం


సి.హెచ్.వి ప్రభాకర్ రావు

దేశంలోని ప్రభుత్వాలకు అంతగా పట్టింపులేని రంగాలలో విద్యారంగం ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడే తప్ప ప్రత్యక్షంగా ఆర్థిక రాబడి లేనిరంగంగా విద్యావ్యవస్థను చిన్నచూపు చూసే ప్రభుత్వాలు, విద్యారంగాన్ని మొత్తంగా ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులు అప్పచెపుతున్నాయి. అప్పనంగా విదేశాల నుండి సాంకేతికతను దిగుమతి చేసుకోవాలని చూస్తున్న ప్రభుత్వాలు దేశంలోని యువతకు అన్యాయం చేస్తున్నాయి. దేశ ఆర్థిక, సామాజిక రంగాభివృద్ధికి విద్యారంగ ప్రాముఖ్యాన్ని గ్రహించలేని ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రతి సంవత్సరం ప్రభుత్వ కేటాయింపులను తగ్గిస్తాయి. అంకెలలో గొప్పగా కనబడుతున్నా, మొత్తం బడ్జెట్‌లో మూడు శాతానికి కూడా మించని నిధుల కేటాయింపుతో, ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి విద్యపరిశోధనల స్థాయి రోజురోజుకూ దిగజారిపోతుంది. కనీసం ఆరుశాతం బడ్జెట్ నిధులు కేటాయించాలన్న మేధావుల సూచనలను పట్టించుకొనే దిక్కే లేకుండాపోతుంది. దేశంలోని యువతను అన్నిరకాల నైపుణ్యత కలిగిన సాంకేతిక నిపుణులుగా, ఉత్తమ పరిశోధకులుగా తీర్చిదిద్దడానికి అనువైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని, కొత్తగా నైపుణ్య శిక్షణసంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రారంభిస్తున్నామని చెప్పే ప్రభుత్వాధినేతలు, విశ్వవిద్యాలయాలనే కాదు, అన్నింటికి మూలమైన ప్రాథమిక విద్యారంగాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి అన్నట్లుగా ఉపాధ్యాయ నియామకాలు చేస్తున్నా, వారి సేవలను ఎలా, ఎక్కడ వినియోగించుకోవాలనే విషయంలో విఫలం అవుతున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిలో కాగితాలలో ఉన్నవిషయానికి, క్షేత్రస్థాయిలో ఉన్నదానికి పొంతన లేకుండాపోతుంది. కిలోమీటర్ దూరంలో ఒక ప్రాథమిక పాఠశాల ఉండాలని కొన్నేళ్లు కొత్త పాఠశాలలు తెరిచారు. ప్రభుత్వం ఏదో ఒక పథకం కింద తరగతి గదులు మంజూరీ చేస్తుందని, దానికి వచ్చే నిధులను వాడుకొని లబ్ధిపొందాలనే తాపాత్రయంతో రాజకీయ నాయకులు ప్రతిపాదించే ప్రణాళికలకు అధికారులు గుడ్డిగా ఆమోదం పొందడంతో అవసరం లేని చోట నిధులు వృధాగా ఖర్చవుతున్నాయి. తెరిచిన పాఠశాలలకు కొత్తగా ఉపాధ్యాయులను కేటాయించకపోవడం, తాత్కాలిక ఏర్పాట్లతో కొద్ది రోజులు నిర్వహించి, తరువాత మూసివేస్తామని ప్రయత్నించడం సర్వసాధారణం అయిపోయింది. పట్టణాలకు దూరప్రాంతాలలో విద్యార్థులున్నా, ఉపాధ్యాయులు లేక చదువులు కుంటుపడుతుంటే, విద్యార్థులులేకున్నా పట్టణ ప్రాంతాలలో, పట్టణ పరిసరాల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయులు ఉంటున్నారు. గ్రామాలలో ఉపాధ్యాయులు ఉండడం అనేది కలలోనిమాటే. పది నుండి 150కి.మీ దూరం, గంటల తరబడి బస్సుల్లో, సొంత వాహనాల్లో ప్రయాణించి వచ్చేఉపాధ్యాయులు, పిల్లలకు నేర్పేదానికన్నా, తమ అలసట తీర్చుకోవడానికే ఎక్కువ సమయం తీసుకోవడం తప్పడంలేదు. ఎన్నో యేళ్లుగా విద్యావ్యవస్థలో నియంత్రణావ్యవస్థ కుంటుపడింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకంతోపాటు బోధనేతర సిబ్బందిని, నాల్గవ తరగతి సిబ్బందిని నియమించాలి. మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# జీవ ఇంధనాలతోనే కాలుష్య నివారణ

డి.జె.మోహన రావు

వాహనాల్లో ఇంధనంగా పెట్రోల్ లేదా డీజిల్‌ను, విద్యుత్ తయారీలో బొగ్గు లేదా అణుశక్తిని వాడుతున్నాం. ఇవన్నీ పరిమితమైన వనరులు మాత్రమే గాక వాతావరణ కాలుష్య కారకాలు కూడాను. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయ జీవ ఇంధనాలను వాడవచ్చు. జీవ ఇంధనం అనేది వాహనాలు, విద్యుత్, పరిశ్రమలకు శక్తినివ్వడానికి ఉపయోగపడే పునరుత్పాదక శక్తివనరు. జీవ ఇంధనాలు మొక్కలు, జంతుకొవ్వులు, కూరగాయల నూనెలు వంటి జీవమూలాల నుండి ఉత్పత్తి చేయబడతాయి. బయోడీజిల్ కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల వంటి జీవ సంబంధ మూలాల నుండి ఉత్పత్తి చేయబడిన పునరుత్పాదక, స్థిరమైన ఇంధనం. పునరుత్పాదక డీజిల్ ఉపయోగించిన వంటనూనె నుండి వచ్చే ఈజీవ ఇంధనం. సాంప్రదాయానికి ఇంధనానికి పూరకంగా ఉపయోగించవచ్చు. ఇప్పటికే అనేక దేశాలు కొన్ని కార్లు, ట్రక్కులకు ఇంధనంగా ఉపయోగిస్తున్నాయి. బయోగ్యాస్ వ్యవసాయ వ్యర్థాలు, పేడ, ఆహార వ్యర్థాలు, మురుగు వంటి సేంద్రియ పదార్థాల వాయురహిత కుళ్లిపోవడం ద్వారా ఏర్పడే ఒకరకమైన పునరుత్పాదక వాయువు. ఈ సహజ ప్రక్రియ మిథేన్, కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తుంది. మీథేన్ బయోగ్యాస్‌లో ప్రధాన భాగం. దీని ఉపయోగం సేంద్రీయ వ్యర్థాల చక్రాన్ని మూసివేయడానికి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుంది. బయోఇథనాల్ మొక్కజొన్న, చెరకు, చక్కెర దుంపలు, ఇతర ఆహార పంటలు వంటి చక్కెరలు లేదా పిండి పదార్థాలు అధికంగా ఉండే పదార్థాల కిణ్వ ప్రక్రియ ద్వారా పొందిన జీవ ఇంధనం. ఈ ప్రక్రియ ఈ పదార్థాల్లో ఉండే చక్కెరలను ఇథనాల్‌గా మారుస్తుంది. ఇది బయోఇథనాల్‌లో ప్రధాన భాగం. బయోఇథనాల్ సాంప్రదాయ గ్యాసోలిన్‌లో సంకలితంగా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. దీని మూలంగా బయోగ్యాస్ నుండి వస్తుంది. బయోగ్యాస్ వలె కాకుండా బయోమీథేన్ స్వచ్ఛమైనది. కాబట్టి దీనిని ఉష్ణప్రసరణ వాయువుతో కలిపి విద్యుత్, వేడిని ఉత్పత్తి చేయడానికి అలాగే వాహనాలకు శక్తినివ్వడానికి ఉపయోగించవచ్చు. జీవ ఇంధనాలు వ్యవసాయ వ్యర్థాలు, పంటలు, చెట్లు లేదా గడ్డి వంటి జీవ పదార్థాల నుండి ఉత్పన్నమయ్యేశక్తి పునరుత్పాదక వనరులు. సాంప్రదాయ శిలాజ ఇంధనాలతో పోలిస్తే ఇవి తక్కువ కార్బన్ మోనాక్సైడ్, విషపూరిత ఉద్గారాలను విడుదల చేయడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడమేకాక ముడి చమురుపై దిగుమతి ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. జీవ ఇంధనం పర్యావరణానికి అనుకూలమైంది. ఇవి ప్రస్తుతం వాడుతున్న ఇంధనాల కంటే 86 శాతం వరకు తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను 47శాతం తక్కువ రేణువులను ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం ప్రపంచ రవాణాలో వీటి వాటా మూడు శాతంగా ఉంది. 2050 సంవత్సరం నాటికి వీటివాటా 25శాతంగా ఉండాలని పారిస్‌లో ఉన్న




అంతర్జాతీయ ఇంధన సంస్థ అన్ని దేశాలకు సూచించింది. చెరకు, చక్కెర దుంపలు, తీపి జొన్నలు మొదలైన చక్కెర కలిగిన పదార్థాల వంటి బయోమాస్ నుండి ఉత్పత్తి చేయబడిన ఇథనాల్, తినదగిన కూరగాయల నూనెలు, యాసిడ్ నూనె, ఉపయోగించిన వంటనూనె లేదా జంతువుల కొవ్వు, బయో ఆయిల్ నుండి ఉత్పత్తి చేయబడిన కొవ్వు ఆమ్లాల మిథైల్ లేదాఇథైల్ ఈస్టర్ వంటి బయోడీజిల్, వ్యవసాయ, అటవీ అవశేషాలు అనగా వరి, గోధుమ, గడ్డి మొక్కజొన్న కాబ్‌లు అండ్ స్టవర్, బాగాస్సే, ఉడీబయోమాస్, ఆహారేతర పంటలు అనగా గడ్డి, ఆల్గే లేదా పారిశ్రామిక వ్యర్థాలు, అవశేషాల ప్రవాహాల నుండి తయారయ్యే ఇంధనాలు, డ్రాప్-ఇన్ ఇంధనాలు, బయో-సి, యస్.జి వంటి వాటిని జీవ ఇంధనాలకు ఉదాహరణగా చెప్పవచ్చు. శిలాజ ఇంధనాల మాదిరిగా కాకుండా జీవఇంధనాలు నిరంతరం ఉత్పత్తి చేయబడతాయి. శిలాజ ఇంధనాలతో పోలిస్తే ఇవి తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తాయి. జీవఇంధనాల ఉత్పత్తి, వినియోగం వ్యవసాయం, ఇంజనీరింగ్ రవాణాతో సహా వివిధపరిశ్రమలలో కొత్త ఉద్యోగాలను సృష్టించగలదు. ఇది సానుకూల ఆర్థికప్రయోజనాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ప్రస్తుత పురోగతి ఆధారంగా 2025 సంవత్సరం నాటికి 20శాతం బ్లెండింగ్ లక్ష్యం పూర్తవుతుంది. మే 2024లో దేశం 15శాతం ఇథనాల్ మిశ్రమాన్ని విజయవంతంగా సాధించింది. 2025 నాటికి 20శాతం లక్ష్యాన్ని చేరుకునే దిశగా పయనిస్తుంది బయోఫ్యూయల్ ఇంటిగ్రేషన్ తోపాటు, కార్బన్ ఉద్గారాలను తగ్గించే భారతదేశ వ్యూహంలో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభించబడింది. 2018లో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం కింద గోబార్ (గాల్వనైజింగ్ ఆర్గానిక్ బయోఅగ్రోరిసోర్సెస్) పథకం ప్రారంభించబడింది. ఉపయోగించిన వంటనూనెను సేకరించి బయోడీజిల్‌గా మార్చే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి భారత ఆహార భద్రత ప్రమాణాల ఆథారిటీ ద్వారా రీపర్పస్ యూజ్డ్ కుకింగ్ ఆయిల్ కార్యక్రమం ప్రారంభించబడింది. బయోఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి మిగులు ఆహారధాన్యాలు, బయోమాస్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రభుత్వం అనుమతించింది. 2013-14 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో భారత దేశం ఇథనాల్ సామర్థ్యం 1.53శాతం నుండి2020-21లో 7.93శాతానికి పెరిగినట్లు నివేదించబడింది. 2013-14 లో 38 కోట్లలీటర్లు ఉన్న ఇథనాల్ సరఫరా 2020-21లో 322 కోట్ల లీటర్లకు పెరిగింది. డిమాండ్ పెరుగుదల కారణంగా, ఇథనాల్ సామర్థ్యం కూడా 215కోట్ల లీటర్ల నుండి యేటా 427కోట్ల లీటర్లకు రెట్టింపయింది. 2014-15లో 157ఉన్న డిస్టిలరీల సంఖ్య ఐదు సంవత్సరాలలో 40శాతంపెరిగి 2019-20 లో 231కి చేరుకుంది. దేశంలో బయోడీజిల్ మిశ్రమం 2001లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభమైంది. ప్రభుత్వం జూన్2018లో జీవ ఇంధనాలపై జాతీయవిధానాన్ని ఆమోదించింది. ఈ పాలసీలక్ష్యం 2030నాటికి 20శాతం ఇథనాల్ బ్లెండింగ్ ఐదుశాతం బయోడీజిల్ బ్లెండింగ్‌కు చేరుకోవాలని లక్ష్యంగా మనదేశం పెట్టుకుంది. ఇతర విషయాలతోపాటు ఈ విధానం ఇథనాల్ కోసం ఫీడ్‌స్టాక్ పరిధిని విస్తరిస్తుంది. ఉత్పత్తితోపాటు అధునాతన జీవఇంధనాల ఉత్పత్తికి ప్రోత్సాహకాలను అందించింది. జీవ ఇంధనాల రంగం పురోగతి కారణంగా ఈవిధానం మే 2022లో సవరించబడింది. ●

# బ్యాంకింగ్ చట్టానికి సవరణలు



## లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** పార్లమెంటులో కేంద్ర బ్యాంకింగ్ చట్టానికి సవరణల బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లును ఆర్థిక మంత్రి సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. డిపాజిటర్లు, వారసులకు కొంత సడలింపులు ఇచ్చారు. అలాగే నామినీలు నలుగురి వరకూ చేర్చుకునే సదుపాయం కూడా ఈ బిల్లులో ప్రతిపాదించారు. డిపాజిటర్లు ఏకకాలంలో నలుగురిని నామినీలుగా రికార్డు చేసుకోవచ్చని ఈ బిల్లు సూచిస్తోంది. ఈ బిల్లు సవరణతో భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం, బ్యాంకింగ్ క్రమబద్దీకరణ చట్టం, భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టాలపై కూడా ప్రభావం పడుతుందని అంచనా. బ్యాంకు సేఫ్ కస్టడీల్లో ఉన్న వస్తువులు, ఆభరణాలు, డిపాజిట్లు వంటి వాటిపై మరింత భద్రతకోసమే ఈ నామినీలను సరళీకరిస్తున్నట్లు చట్టంలో రూపొందించారు. అలాగే నామినీలను చేర్చే ప్రక్రియను కూడా సరళీకృతంచేసారు. దీనితో నలుగురు నామినీలకు కూడా ఈ ఆస్తులు, నగదు డిపాజిట్లపై హక్కులు ఉంటాయి. అదికూడా డిపాజిటరు మరణిస్తేనే సంక్రమిస్తాయి. మొదటి నామినీ ఈ నిధులను క్లెయిమ్‌చేసుకోలేని పక్షంలో మిగిలిన ముగ్గురు నామినీలను కూడా సంప్రదించుకోవచ్చు. అంతేకాకుండా క్లెయిమ్ చేయని డివిడెండ్లు, వాటాలు, వడ్డీలు, బాండ్ల నగదీకరణ వంటివాటిని ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ పండ్ (ఐఇపిఎఫ్)కు చేర్చాలని సూచిస్తోంది. దీనివల్ల ఇన్వెస్టర్ల సొమ్ములకు భద్రత ఏర్పడుతుందని చెపుతోంది. అలాగే బ్యాంకులు రిజర్వుబ్యాంకుకు అందచేసే నివేదికలకు గడువు నుకూడా సడలించింది. ప్రస్తుతం ఉన్న శుక్రవారం నుంచి ఆపక్షంలో ఉన్న చివరిరోజు లేదా నెల చివరిరోజు, త్రైమాసికం చివరిరోజుకు మార్చింది. దీనివల్ల నివేదికలు రూపొందించి అందచేయడంలో ఒకే విధానం అమలయినట్లు ఉంటుందని అంచనా. అలాగే భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టం 1955లోని సెక్షన్ 10బి, 38 ఎలను సవరించాలని కూడా సూచిస్తోంది.

అలాగే బ్యాంకింగ్‌కంపెనీల సమీ కరణ, కొనుగోళ్లు, బదలీలు చట్టం 1970/1980 చట్టాలకు కూడా సవరణలు ఉంటాయి. బ్యాంకింగ్ చట్టంలోని సెక్షన్ 16 సబ్‌సెక్షన్ మూడుప్రకారం కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ రాష్ట్ర సహకార బ్యాంకు పాలకవర్గంలో డైరెక్టర్‌గా కొనసాగే వెసులుబాటును కూడా పొం దుపరిచారు. అలాగే వడ్డీ పరిమితిని కూడా ఐదు లక్షలనుంచి రెండుకోట్లకు పెంచారు.

## తీహార్ బాడీబిల్డర్ అధికారి బర్త్‌డేపార్టీలో డ్యాన్సులు

### సంజాయిషీ కోరిన అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** తీహార్‌జైలు అసిస్టెంట్ సూపరిటెండెంట్ దీపక్ శర్మ మళ్లీ వివాదాల్లోకి ఎక్కారు. ఒక ప్రైవేటు బర్త్‌డే పార్టీలో చేసిన డ్యాన్సులో తనవద్ద ఉన్న పిస్టల్‌ను పైకెత్తి చూపిస్తూ డ్యాన్సులు చేసారన్న వివాదం రేకెత్తింది. ఈ విడియో వైరల్ కావడంతో ఇపుడు దీపక్ శర్మను ఉన్నతాధికారులు సంజాయిషీ కోరారు. ఖల్‌నాయక్‌లో పాపులర్ అయిన పాట ఖల్‌నాయక్‌హూమై పాటకు డాన్సుచేస్తూ పిస్టల్‌ను పైకెత్తిచూపిస్తూ గాలిలోకి కాల్పులు జరిపాడని అభియోగాలున్నాయి. ఇది ఎంతో బాధ్యతారాహిత్యం అని పలువురు సిబ్బంది అధికారులు సైతం వ్యాఖ్యలుచేసారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అనేక రౌండ్లు గాలిలోకి కూడా కాల్పులుజరిపాడని చెపుతున్నారు. అయితే పోలీసులు ఈ కాల్పుల సంఘటనను ధృవీకరించాల్సి ఉంది. దీపక్‌శర్మ వివాదాల్లోకి రావడం కొత్తేమీ కాదు. వైట్‌కాలర్ నేరగాడు సుకేష్ చంద్రశేఖర్ బ్యారక్‌పై దాడిచేసిన సంఘటనలో ఈతడిపేరు వెలుగులోకి వచ్చింది. 200 కోట్ల రూపాయలు మోసం చేసాడన్న అభియోగాలపై సుకేష్ తీహార్‌జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఉద్యోగంతోపాటు శర్మకు బాడీ ఫిట్‌నెస్‌పైనా శ్రద్ధఎక్కువ. ఇన్‌స్టాలో ఆతనికి 4.4లక్షలమంది ఫాలోవర్లుఉన్నారు. గత ఏడాది కూడా ఒకమహిళను రూ.50లక్షలకు మోసం చేసాడన్న అభియోగాలతో వార్తల్లోకి వచ్చాడు.

## ఢిల్లీలో ఐసిస్ ఉగ్రవాది అరెస్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీపోలీస్ విభాగం ప్రత్యేక సెల్ శుక్రవారం రిజ్వాన్ ఆలీ అనే ఐసిస్ ఉగ్రవాదిని అరెస్టుచేసింది. రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఢిల్లీలో కల్లోలం సృష్టించేందుకు కుట్రలు జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు ముమ్మర గాలింపులు చేపట్టారు. ఢిల్లీలోని దర్యాగంజ్ నివాసి అయిన రిజ్వాన్ ఆలీ ఇప్పటికే ఎన్‌ఐఎ నిఘాలో ఉన్నారు. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాల్లో ఉన్నట్లు పోలీసులు సైతం ఆతనిపై దృష్టిపెట్టారు. స్పష్టమైన సమాచారం అందడంతో పోలీసులు ఆతడి నివాసం పరిసరాల్లో నిఘా వేసి మాటు వేసి పట్టుకున్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తుగ్లక్‌బాద్ లోని బయోడైవర్సిటీ పార్కు వద్దకు వస్తున్నట్లుస మాచారం అందుకున్నారు. దీనితో స్పెషల్ సెల్ మాటువేసి ఉగ్రవాదిని పట్టుకుంది. ఆతడినుంచి 30 బోర్ స్టార్ పిస్టల్, మూడు లైవ్‌క్యాట్రిడ్జ్‌లు స్వాధీనంచేసుకున్నారు. మరో రెండు మొబైల్‌ఫోన్లు కూడా లభించాయి. ఈ ఫోన్లలో డేటాను అధికారులు డీకోడ్ చేస్తున్నారు. ఈతడిపై ఎన్‌ఐఎ ముందుమూడు లక్షల రివార్డును కూడా ప్రకటించింది. ఐసిస్‌తో రిజ్వాన్‌కు సంబంధాలు న్నాయని, పూణె మాడ్యూల్‌లో పని చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్లనే ఆతడు వాంటెడ్ ఉగ్రవాదిగా మారాడు. స్వాతంత్ర్యది నోత్సవం రోజు కల్లోలం సృష్టిం చడానికే ఆతడు ఢిల్లీలో మకాంవేసినట్లు భావిస్తున్నారు. అలాగే రిజ్వాన్ ఆలీ ఆతడి సన్నిహితులు మొత్తం అనేకమంది విఐపిలు నివసించే ప్రాంతాల్లో రెక్కీలు కూడా చేసినట్లు తేలింది. రిజ్వాన్ ఆలీని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిదిలో అరెస్టు చేసినట్లు స్పెషల్ సెల్‌ప్రక టించింది. మరణాయుధాల చట్టం కింద కూడా మరోకేసు నమోదుచేసారు.

ఢిల్లీ పొరుగననే ఉన్న పంజాబ్‌లో కూడా గాలింపు చర్యలను ముమ్మరం చేసారు. మొత్తం 28 పోలీస్ జిల్లాల్లో బస్ స్టాండ్లు క్రిక్కి రిసిన ప్యాసింజర్లు ఉన్న స్టేషన్లలో పోలీస్ జాగిలాలతో గాలింపుచేస్తున్నారు.

## విద్యార్థినులు హిజాబ్ ధరించవచ్చు

### సుప్రీం సంచలన తీర్పు

### వారికి దుస్తులు ఎంచుకొనే స్వేచ్ఛ లేదా? అని ప్రశ్న

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, దీనిపై విద్యాసంస్థలు బలవంతం చేయకూడదని సుప్రీం కోర్టు తెలిపింది. క్యాంపస్‌లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ మహారాష్ట్ర లోని ఓ కాలేజీ ఇచ్చిన సర్కులర్‌పై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. విద్యార్థుల పేర్లతో వారి మతపరమైన గుర్తింపు బయటపడట్లేదా,అని ప్రశ్నించింది. అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని అభిప్రాయపడింది. క్యాపంస్‌లో హిజాబ్,బుర్గా, నిఖాబ్ క్యాప్ వంటివి ధరించకూడదంలూ ముంబయి ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ కొన్ని విద్యార్థి సంఘాలు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. కళాశాల నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. నిషేధంపై స్టే విధించింది. ‘అమ్మాయిలకు వారు ధరించే దుస్తులకు వారు ధరించే దుస్తులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలి. కాలేజీలు వారిని బలవంతం చేయకూడదు. దేశంలో అనేక మతాలు ఉన్నాయి. పేర్లు వారి మతపరమైన గుర్తింపు బయటపెట్టట్లేదా, అలాగని ఇకనుంచి వారి నంబర్లతో పిలుస్తారా, అని ధర్మాసనం ప్రశ్నించింది.

## నేను రాజకీయాల్లోకి వస్తా

## షేక్ హసీనా తనయుడు సాజీబ్ వాజెద్



**ఢాకా, ఆగస్టు 9:** బంగ్లాదేశ్‌లో హింసాకాండ అక్కడి రాజకీయ పరిస్థితులను ఒక్కసారిగా మార్చేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయి చివరకు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆమె ఇంకా రాజకీయాల్లోనే కొనసాగుతారా? మరే దేశంలోనైనా ఆశ్రయం పొందుతారా? అనే దా నిపై ఇంకా స్పష్టత లేదు. ఇలాంటి సమయంలో తాను తల్లి వారసత్వాన్ని అందిపుచ్చుకుంటానని సాజీబ్ వాజెద్ ప్రకటించారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధమని తెలిపారు. గతంలో తనకు అలాంటి ఉద్దేశమే లేదని, అయితే అవామీ లీగ్ పార్టీ నేతలపై దాడుల నేపథ్యంలో ఆ ఆపార్టీని రక్షించుకునేందుకు తాను ఏం చేయడానికైనా వెనకడుగు వేయనని స్పష్టం చేశారు. రాజకీ యాల్లో చేరాల్సిన అవసరం ఉందనుకుంటే నేను వెనక్కి తగ్గను. ఈసారి పదవీ కాలం పూర్తి యిన తర్వాత మా అమ్మ రాజకీయాల నుంచి రిటైర్ అయ్యేవారు. నాకు రాజకీయంగా ఎలాంటి ఆశయాలు లేవు. నేను ఎప్పుడో అమెరికాలో సెటిల్ అయ్యాను. కానీ ప్రస్తుత బంగ్లా పరిణామాల వేళ నాయకత్వలోటు కనిపిస్తోంది. అవామీ లీగ్ పార్టీ, నేతల కోసం నేను చురుగ్గా వ్యవహరిస్తాను అని వాజెద్ వ్యాఖ్యానించారు.

## టర్కీలో బయటపడిన పురాతన గ్రీకు నిధి!



**అంకారా, ఆగస్టు 9:** తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా ఓ కుండ నిండా బంగారు నాణేలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితో పాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం అయిదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణేలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణేలు పాతిపెట్టరని, ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావచ్చని యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్ర కారులు అంచనా వేసున్నారు. అప్పట్లో వెండి నాణేలను రోజు వారి ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెంఇన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

# అమ్మాయిల పెళ్లి వయసు కుదింపు

### ఇరాక్ పార్లమెంట్‌లో ప్రతిపాదిత బిల్లుపై తీవ్ర ఆందోళన



**బాగ్దాద్, ఆగస్టు 9:** దేశంలోని బాలికల పెళ్లి వయసుకు సంబంధించి పార్లమెంట్‌లో ఇరాక్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఓ బిల్లుపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అమ్మాయిల వివాహ వయసును 9 సంవత్సరాలకు కుదించాలంటూ ఆ బిల్లులో ప్రతిపాదించడమే అందుకు కారణం. ఈ వివాదాస్పద బిల్లును ఇరాక్ న్యాయ మంత్రిత్వ శాఖ ప్రవేశపట్టింది. పర్సనల్ స్టేటస్ లాను సవరించే ఉద్దేశంతో దీనిని తీసుకువచ్చారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. ఇరాక్‌లో అమ్మాయిల వివాహ వయసు 18 యేళ్లుగా ఉంది. ఒకవేళ ఈ బిల్లు పాస్ అయితే బాలికలు 9 యేళ్లు, బాలురు 15 యేళ్లకు వివాహం చేసుకోవడానికి చట్టపరంగా ఎలాంటి అడ్డంకి ఉండదు. ఇది బాల్యవివాహాలు పెరిగేందుకు కారణమవుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. లింగ సమానత్వం, మహిళల హక్కుల విషయంలో ఇంతకాలం సాధించిన పురోగతిని దెబ్బతీస్తుందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బాలికల విద్య, ఆరోగ్యంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, దీని వల్ల చదువు మధ్యలో ఆపే ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, గృహహింస వంటివి పెచ్చుమీరతాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. యూనిసెఫ్ గణాంకాల ప్రకారం.. ఇరాక్‌లో ఇప్పటికే 28 శాతం మంది బాలికలకు 18 యేళ్లలోపే పెళ్లిళ్లవుతున్నాయి. గతంలోనూ ఇరాక్ పార్లమెంట్ వేదికగా వివాహ వయసు కుదింపు ప్రయత్నం జరిగినప్పటికీ.. పలువురు చట్టసభ సభ్యులు అభ్యంతరంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది.

# అమెరికా ఎన్నికల్లో ఇరాన్ జోక్యం..

## మైక్రోసాఫ్ట్ ఆరోపణ



**న్యూయార్క్, ఆగస్టు 9:** అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ఇరాన్ యత్నిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. ఆ దిశగా ఈ మధ్య ఆన్‌లైన్ కార్యకలాపాలు పుంజుకున్నట్లు తెలిసింది. ఎన్నికల ప్రచారాలే లక్ష్యంగా ఈ మెయిల్ ఫిషింగ్ వంటివి అందులో ఉన్నట్లు పేర్కొంది. ఇరాన్‌కు చెందిన కొన్ని బృందాలు గత కొన్ని నెలలుగా దీనిపైనే పని చేస్తున్నట్లుగా మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. నకిలీ వెబ్‌సైట్ల సృష్టి, సామాజిక కార్యకర్తల్లా అనుకరణ వంటి మార్గాల్లో ఓటర్ల మధ్య విభజన కోసం యత్నిస్తున్నారని తెలిపింది. ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక రాష్ట్రాలపైనే దృష్టి సారించినట్లు పేర్కొంది. ఈ మేరకు సమర్పించిన నివేదికలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్న బృందాలు, అవి అనుసరిస్తున్న విధానాలను మైక్రోసాఫ్ట్ ఖచ్చితంగా పేర్కొనడం గమనార్హం. ఈ చర్యల వెనుక ఇరాన్ ఉద్దేశాన్ని మాత్రం వెల్లడించలేదు. రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌కు వ్యతిరేకంగా ఇరాన్ ప్రచారం చేస్తోందని ఇటీవల అమెరికా అధికారులు పలువురు ఆరోపించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2020లో ఇరాన్ కీలక కమాండర్ ఖాసిం సులేమానిని అగ్రరాజ్యం హతమార్చిన విషయం తెలిసిందే. అందుకు ప్రతికారంగానే ఇరాన్ ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని సమాచారం. మరోవైపు ట్రంప్ సహా కీలక అధికారుల హత్యకు కుట్ర పనిని ఆరోపణల కింద ఇటీవల ఓ పాకిస్తానీ వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. అతడికి ఇరాన్‌తో సంబంధాలున్నట్లు తేలింది. ఎన్నికలను ప్రభావితం చేసేలా ఇరాన్ చేసిన కొన్నియత్నాలను ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఉదహరించింది. ఎన్ని కల ప్రచారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులకు ఫిషింగ్ మెయిల్స్ పంపినట్లు తెలిపింది. ఫలితంగా సైబర్ దాడికి పాల్పడి కీలక సమాచారాన్ని తస్కరించే ప్రయ త్నం చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ రివల్యూ షనరీ గార్డ్స్‌తో సంబంధం ఉన్న బృందాలు ఈ తరహా దాడులకు పాల్పడినట్లు పేర్కొంది. మరో ఘటనలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడిన ఓ కీలక నేత అకౌంట్‌లోకి లాగిన్ అయ్యేందుకు విఫలయత్నం చేసినట్లు తెలిపింది. మరోవైపు ట్రంప్‌పై దుష్ప్రచారమే లక్ష్యంగా నకిలీ వెబ్‌సైట్లను సైతం క్రియేట్ చేసినట్లు వెల్లడించింది. సామాజిక కార్యకర్తలుగా పేర్కొంటూ ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులను ప్రభావితం చేసేందుకు యత్నించినట్లు గుర్తించింది.



## భారత్- బంగ్లా సరిహద్దు పరిస్థితిపై పరిశీలనకు కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** బంగ్లాదేశ్- భారత్ సరిహద్దులో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వీటిని సమీక్షించేందుకు భారత్‌లో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. కల్లోలిత బంగ్లాదేశ్ మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రప్రభుత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ‘బంగ్లాదేశ్ కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుంది’ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ దక్షిణ బెంగల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్యసలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమకర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలుదేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## రష్యా సైన్యంలో ఇంకా 69 మంది భారతీయులు

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** రష్యా సైన్యంలో ఇంకా 69 మంది పౌరులు ఉన్నారని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంలో భారతీయులు కొందరు రష్యా సైన్యానికి సహాయకులుగా పని చేస్తున్న విషయం తెలిసిందే. వారిని తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం లోక్‌సభ ప్రశ్నోత్తర సమయంలో అడిగిన ప్రశ్నలకు ఈమేరకు వెల్లడించారు.‘రష్యా సైన్యంలో భారతీయులు మొత్తం 91 మంది ఉన్నారు. అందులో ఎనిమిది మంది మృతి చెందగా 14 మంది తిరిగి వచ్చారు. మిగిలిన 69 మందిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ విషయమై స్వయంగా రష్యా విదేశాంగ మంత్రితో మాట్లాడాను. ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి మోడీ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించారు. భారత పౌరులు రష్యాసైన్యంలో సేవలందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అదే పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండాల్సివస్తుంది. వేరే పనికోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇరుక్కున్నారని మేము భావిస్తున్నాం. వేరే పనికోసం సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండల్సి వస్తుంది. వేరే పని కోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇర్కుక్కున్నారని మేము భావిస్తున్నాం. రష్యా సైన్యంలో ఉన్న భారతీయులు ఎవరినైనా తిరిగి స్వదేశానికి పంపించేందుకు కృషి చేస్తానని ఆ దేశ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. అని జైశంకర్ తెలిపారు.



## ‘ఇప్పుడు నేనేం చేస్తున్నా?’: సిబ్బందికి ఝలక్ ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, ఆగస్టు 9:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన విచిత్ర ప్రవర్తనతో మరోసారి చుట్టుపక్కల వారిని గందరగోళంలో పడేశారు. జాపకశక్తిపై విమర్శలతో అధ్యక్ష అభ్యర్థి రేసు నుంచి ఆయన వైదొలగిన విషయం తెలిసిందే. తాజాగా శ్వేత సౌధంలో వరల్డ్ సిరీస్ విజయం తర్వాత టెక్సాస్ రేంజర్స్ గౌరవార్ధం ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈస్ట్ రూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్సనలైజ్‌డ్ జెర్సీ, కౌబాయ్ బూట్లను బహుమతులుగా స్వీకరరించారు. అంతో హఠాత్తుగా ఆయన ‘ఆల్‌రైట్.. ఇప్పుడు నేనేం చేస్తున్నాను’ అని అంటూ చుట్టూ కొత్తగా చూశారు. దీంతో చుట్టుపక్కల వారికి ఏమీ అర్థం కాలేదు. అదే సమయంలో ఆయన మిలిటరీ సహాయకుడు అక్కడ ఉన్న అతిథులను వారి సీట్లలో కూర్చోవాలని అభ్యర్థించారు. దీంతో పాటు అధ్యక్షుడు అక్కడికి వెళ్లిపోతున్న ప్రకటించారు. దీంతో ఆయన అక్కడి నుంచి మెల్లగా పరిగెడుతున్నట్లు వెళ్లి అక్కడే ఉన్న పిల్లలతో మాట్లాడారు. బైడెన్ శ్వేతసౌధంలో కొనసాగడంపైనా ప్రత్యర్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్న వేళ తాజా ఘటన మరింత ఆజ్యం పోసింది. ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వం ఉపసంహరించుకొన్న నాటి నుంచి కొందరు రిపబ్లికన్లు, డెమొక్రాట్లు ఆయన దేశాన్ని పరిపాలించడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందులు వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు కొన్ని నెలల క్రితం ఓ కీలక నివేదిక వెల్లడించింది. ఒబామా హయాంలో ఉపాధ్యాక్షుడిగా పనిచేసిన సమయంలో దేశానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆయన ప్రైవేటు వ్యక్తులతో పంచుకున్నట్లు ఆరోపించింది. అయితే ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొనడం గమనార్హం. కుమారుడు బ్యూ బైడెన్ మరణానికి సంబంధించిన విషయాలు కూడా ఆయనకు జ్ఞాపకం లేవని దానిలో పేర్కొంది. కానీ జోబైడెన్ దీనిని ఖండించారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు బైడెన్ సిద్ధమవుతున్న తరుణంలో వెలువడిన ఈ నివేదిక ఆయన్ను బాగా ఇబ్బంది పెట్టింది. ఆ తర్వాత మెల్లగా రేసు నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే.

## చైనా నౌకాశ్రయంలో భారీ పేలుడు



**బీజింగ్, ఆగస్టు 9:** చైనాలోని అత్యంత బిజీ పోర్టుల్లో ఒకటైన నింగ్బో-జౌషాన్ పోర్టులో ఆగి ఉన్న నౌకలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు తీవ్రతకు దాదాపు 2 కి.మీ. మేరకు షాక్‌వేవ్ ప్రయాణించిందని ది మిర్రర్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు ప్రాణ నష్టం వివరాలు తెలియరాలేదు. తైవాన్‌కు చెందిన యంగ్ మింగ్ మెరైన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన వైఎం మొబిలిటీ అనే కార్గోషిప్ మూడో టెర్మినల్‌లో ఆగి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చైనా న్యూస్ ఏజెన్సీ షిన్హువా కూడా దీనిని ధ్రువీకరించింది. ఈ నౌక గల్ఫ్ దేశాలకు రవాణా చేస్తుందని అధికారులు చెబుతున్నారు. పేలుడు జరిగే సమయానికి ఇందులో ప్రమాదకరమైన పదార్థాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పేలుడు నుంచి నౌక ఉద్యోగులు, ఇతర సిబ్బంది సురక్షితంగా బయట పడినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఆదివాసి దినోత్సవంలో చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

## ప్రధానమంత్రి జన్‌మన్ యోజన సోలార్ యూనిట్‌లు ప్రారంభం



సోలార్ యూనిట్‌ను విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న పివో

**చింతూరు ఆగస్టు9 ప్రభాతవార్త** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని చింతూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఎలో ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశచరిత్రలోనే మొట్టమొదటి సారిగా ప్రధానమంత్రి జన్‌మన్ యోజన సోలార్ యూనిట్‌లను ఆదివాసి దినోత్సవం వేదిక వద్ద చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చైతన్య విద్యార్థుల చేతుల మీదుగా ఈ యూనిట్లను ఆవిష్కరింపజేశారు. రహదారి సౌకర్యం లేని ప్రాంతాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అవకాశం లేని ప్రాంతాలు, కొండలపై నివశించే కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథం ద్వారా మన దేశచరిత్రలోనే ఎపిలో చింతూరు ఐటిడిఎ పరిధిలో ఉన్న 94 కొండరెడ్డి కుటుంబాలకు ఈ యూనిట్లు మంజూరు అయ్యాయి. వాటిని ఎపిఇడిసియల్ సంస్థలో ఆపరేషన్స్ చేపడుతుంది. శుక్రవారం ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకోని చింతూరు ఐటిడిఎలో ఆదివాసి దినోత్సవ కార్యక్రమాల వేదిక వద్ద ఈ యూనిట్లకు సంబంధించిన సెట్‌ను, పోస్టర్‌ను ప్రారంభించారు. దేశ చరిత్రలోనే మొదటిసారి కావటంతో ఈ ఘటన చారిత్రాత్మకంగా మారింది. విద్యుత్ సౌకర్యం కల్పించటం సాధ్యంకాని, కొండలపై ఉన్న గ్రామాలకు సుమారు రూ॥50వేల రూపాయాల ఖర్చుతో ఐదు బల్బులు, ఒక ఫ్యాను, మోబైల్, ల్యాప్‌టాప్ వంటి వాటిని వినియోగించుకోవచ్చని, ఎపిఇపిడిసియల్ డిస్కం దేశంలోనే ఈ ప్రాజెక్టును పృధ్వీతేజా సియండి సూచనలమేరకు చింతూరు ఐటిడిఎ పరిధిలో ప్రారంభించినట్టు యస్. ఇ.కె.తిలక్ కుమార్ ఆపరేషన్స్ తెలిపారు. అంతేగాక చింతూరు ఐటిడిఎ పరిధిలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొండపోడు సాగు చేస్తున్న 2056 మంది రైతులకు 11096.37 ఎకరాలకు మొదటి దశలో ఆర్‌యఫ్ఆర్ పట్టాలు మంజూరు అయ్యాయని, 2292 మంది రైతులకు రెండవ దశలో 5617.92 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు మంజూరు అయినట్టు పివో ప్రకటించటం విశేషం. ఐటిడిఎల ద్వారా గిరిజనుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలు వాటి ద్వారా వస్తున్న ఫలితాలను వెల్లడించారు. చింతూరు ఐటిడిఎ పరిధిలో ఉన్న కూనవరం, చింతూరు యస్.యన్ .సి.యుల్లో 1.2కేజిల కంటె తక్కువ బరువుతో పుట్టిన బిడ్డలను కూడా వారం రోజుల వ్యవధిలో 2.3కేజిలకు పెంచి రక్షంచటం జరిగిందని, వరదల్లో నెలలు నిండిన దాదాపు 227 మంది గర్భిణిలను ముందస్తుగానే ఆసుపత్రులకు తరలించి వారిని సురక్షిత ప్రదేశాల్లో ఉంచామని, ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యధిక మార్కులు సాధించిన నలుగు విద్యార్థులు ఐఐఐటిల్లో చదవుతున్నారని, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకున్న చర్యలు ,చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అందరికి అందుబాటులో విద్యా, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, రహదారుల సౌకర్యం, వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పివో వివరించారు. ఈ కార్యక్రమములో ఎవో రాజ్‌కుమార్‌తో పాటు విద్యుత్‌శాఖకు చెందిన ఈఆర్ మలకి, గనేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో పాటు విద్యార్థులు, రాజకీయ పక్షాలు పాల్గొన్నారు.

# అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదరిస్తున్నారు

### - అక్రమ కేసులు నుంచి విముక్తి కల్పించండి - 23వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు విన్నపాల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 09,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉండవల్లిలోని నివాసంలో 23వ రోజు ప్రజాదర్బార్ కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ ్ఞప్తులను స్వీకరించిన మంత్రి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను శాఖల వారీగా విభజించి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. వైసీపీ అండతో అక్రమ కేసులుపెట్టి వేధిస్తున్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన సాకే కుళ్ళాయప్ప మంత్రి నారా లోకేష్‌ను కలసి గత వైసిపి ప్రభుత్వ అండతో ఆర్టీసీ కండెక్టర్‌గా పనిచేసే ఎమ్ఎస్ రమణప్ప తనపై అక్రమ కేసులు నమోదుచేయించి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. అతడి నుంచి ప్రాణహానీ ఉందని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు. తమ వద్ద 8ఏళ్ళ క్రితం రూ.5లక్షల అప్పు తీసుకున్న పోలీసు అధికారి తిరిగి చెల్లించకుండా బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కుర్నూతలకు చెందిన మిక్కిలి మరియమ్మ మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటీపర్యంతమయ్యారు. గతంలో అసెంబ్లీ చీఫ్ మార్షల్ సెక్యూరిటీ ఏఎస్పీగా పనిచేసిన థియోఫిలాస్‌కు పొలం తాకట్టుపెట్టి అప్పుఇచ్చాం, ఇంతవరకు చెల్లించలేదు. జగన్‌రెడ్డి పేరు చెప్పి బెదిరిస్తున్నారు. ఈ విషయంపై 2022లో డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. భర్తలేని తనకు పొలమే జీవనాధారం అని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోండి బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన తనకు కళాకారుల పెన్షన్ అందించి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం నవులూరుకు చెందిన

# రైల్వే యూటిఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి :డిసిఎం కమలాకర్ బాబు

**సచివాలయం. ఆగస్టు 9. ప్రభాతవార్త.** రైల్వే శాఖ సాధారణ టిక్కెట్ల కోసం రూపొందించిన యూటిఎస్ యాప్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర్ బాబు కోరారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం యూటిఎస్ యాప్ వినియోగం గురించి ప్రయాణికులకు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిఎం కమలాకర్‌బాబు మాట్లాడుతూ గంటల తరబడి క్యూ లైన్‌లలో నిలబడకుండా సాధారణ రైల్వే టిక్కెట్‌లను ప్రయాణికులు ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చునన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటే టిక్కెట్ల కోసం క్యూ లైన్లలో నిలుచోవాల్సిన అవసరం ఉండదని, దీంతో పాటు ప్రయాణికులకు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కావున ప్రయాణికులందరు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిసిఎం కమలాకర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎన్ రాజు, ఎన్ సతీష్, టిటిఐలు దాశరధి, టివి రావు, హేమ కుమార్, సీసీటీసీ జవహర్లాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్వామిఅమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ద ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మ వారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనో భావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్ఠిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

# గోవిందా.. నీవే దిక్కు! అధికారుల అనాలోచిత నిర్ణయాలు

## శనివారం అంగప్రదక్షిణకు స్థానికులు దూరం - ఆఫ్‌లైన్ టోకెన్లు ఆన్‌లైన్‌కు మళ్లింపు

**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిలువుదోపిడీ మొక్కులు తరువాత అంగప్రదక్షణ చేసే భక్తులంటే మహాప్రీతి. ఇదే విశ్వాసంతో....భక్తితో, నమ్మకంతో అనాదికాలంనుండి తిరుపతిలో ఉంటున్న స్థానిక హిందూ భక్తులు, గోవిందుని స్మరించుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు తరతరాలుగా శనివారం వేకువజామున పవిత్ర పుష్కరిణిలో స్నానాలాచరించి, శుచిగా తడిబట్టలతో తిరుమల ఆలయంలోనికి చేరుకుని అంగప్రదక్షణ చేస్తారు. కొందరు స్థానిక భక్తులు తమ మొక్కుబడులుగానో, స్వామివారిపై భక్తివిశ్వాసాలతోనో 7వారాలుగానీ, ఏడు సంవత్సరాలుగానీ, మరీ కొందరు ఏకంగా జీవితాంతం నీ సేవలో తరిస్తాం స్వామీ ..గోవిందా అంటూ ప్రాణమున్నవరకు ప్రతి శనివారం అంగప్రదక్షణ చేసి ఆ ఏడుకొండలవాడిని తనివితీరా దర్శించుకొంటుండటం పరిపాటి. సాక్షాత్తు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కూడా ప్రతి శనివారం ఇష్టదైవాన్ని ఇంట్లో విశేషంగా పూజించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని ప్రజాసేవకు సంకల్పం తీసుకుంటున్నట్లు స్వయంగా వెల్లడించారు. శ్రీవేంకటేశ్వరస్వామికి శనివారం అంటే అత్యంత పవిత్రమైన, ప్రీతికరమైన రోజు, ఆ రోజు తిరుపతి, తిరుమలలో ఉంటున్న స్థానికులు వేలాదిమంది తరతరాలుగా అంగప్రదక్షణ చేసేవారు. ఇందుకోసం ముందరోజు శుక్రవారం మధ్యాహ్నమే శుచిగా, భక్తితో తిరుమలకు చేరుకుని అక్కడ జారీచేసే అంగప్రదక్షణ టోకెన్లు పొంది శనివారం వేకువజామున స్వామివారి సేవచేసుకునేవారు. ఇప్పటికీ శనివారం రోజు ఏకంగా తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి, శ్రీనివాసమంగాపురం, తిరుచానూరు పరిసరాల్లోని వెంకన్న భక్తులు ఉదయం నుండి ఒంటిపొద్దుతో ఉండి మధ్యాహ్నం స్వామివారికి తళిగ వేసుకుని ఉన్నంతలో ఇంటిల్లిపాది పూజచేసి ఆ తరువాత నైవేద్యం స్వీకరించి భోంచేయడం ఆచారం. అంతటిపవిత్రత ఉన్న శనివారం రోజు స్థానిక భక్తులు చేపట్టే అంగప్రదక్షణకు టిటిడి అధికారులు పలు రకాల కారణాలు చెబుతూ స్థానికులను దూరం చేస్తున్నారు. 2020లో కరోనా వైరస్ ప్రభావంతో అప్పటివరకు రోజువారీగా 750 అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేవారు. ప్రతిశనివారం రోజుకు శుక్రవారం ఉదయం నుండే పడిగాపులు కాసి తిరుపతి, తిరుమలవాసులు ఈ టోకెన్లు పొంది శనివారం స్వామివారి సేవలో పాల్గొని భక్తిని చాటుకునేవారు. ఇప్పుడు ఏకంగా 750 టోకెన్లు కూడా ఆన్‌లైన్ చేయడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనే వైసిపి ప్రభుత్వంలోని టిటిడి అధికారులు, బోర్డు అంగప్రదక్షణ టోకన్లు ఆన్‌లైన్‌తో స్థానిక భక్తులు గగ్గోలుపెట్టారు. నిరసన తెలిపారు. దీంతో ఒకమెట్టుదిగివచ్చిన అప్పటి టిటిడి అధికారులు శనివారం రోజుకు అంగప్రదక్షణకు శుక్రవారం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా ఊరట కలిగించారు. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో శనివారం అంగప్రదక్షణకు 250 టోకెన్లను శుక్రవారం జారీచేసేవి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికులు అంతర్మథనం చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానికుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కలుగజేసుకుని శనివారం ఒక్కరోజుమాత్రం తిరుమల, తిరుపతి, పరిసరాల్లోని స్థానికులకు 750 టోకెన్లు తిరుమలలోనే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా వెసలుబాటు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# నాణ్యమైన విద్యాబోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలి

### - అన్ని స్కూళ్లలో ఇంటర్‌నెట్ తప్పనిసరిగా ఏర్పాటుచేయండి
### - సాల్ట్ ప్రాజెక్టుపై పాఠశాల విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఆగస్టు 09,ప్రభాతవార్త :** నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచాలి ్స ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేరొ ్కన్నారు. రాష్ట్రంలో ప్రపంచబ్యాంక్ సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్(సాల ్ట్) ప్రాజెక్టు అమలుతీరుపై పాఠశాల విద్యాధికారులు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులతో ఉండవల్లి నివాసంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ..గత ప్రభుత్వ హాయాంలో సాల ్ట్ ప్రాజెక్టు అమల్లో వెనుకబడటంపై కారణాలను తెలుసుకున్నారు. నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసినట్లు కాగితాల్లో చూపుతొందని, అదే నిజమైతే గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షల మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ప్రశ్నించారు. దీనిపై లోతైన విశ్లేషణచేసి, నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్‌నెట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్‌లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలుచేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాప్రతినిధులంతా మోడల్ పిటిఎం సమావేశాలకు హాజరై తల్ ్లిదండ్రుల మనోగతాన్ని తెలుసుకుంటామని ప్రభుత ్వ పాఠశాలల మెరుగైన పనితీరు కోసం తల్లులను భాగస్వాములను చేయాలని అన్నారు. బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో పాఠశాల విద్య ముఖ్య కార ్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయ రామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక ్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పిడబ్ల్యుసి ప్రతినిధులు సుచీంద్ర కుమార్, సోనాల్ శివగుండే, సునీత, సురేష్‌బాబు, దత్తాత్రేయ, వైభవ్ పాండే, నాగ సాయికృష్ణ, సిద్దేశ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 9 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగుళూరు- గుల్బర్గా-బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06533 ప్రత్యేకెక్స్‌ప్రెస్ ఈ నెల 14, 16, 17 తేదీల్లో రాత్రి 9:15 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:45 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14, 17, 18 తేదీల్లో ఉదయం 9:30 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది.

# అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి - పసలూరి ఓబిలేసు డిమాండ్



**అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలో స్మృతివనంలో అంబేద్కర్ వవిగ్రహంపై దాడి చేసిన దండగులను కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహంపై దాడికి విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత అంబేద్కర్ బావాజాలంపై దాడులు ప్రారంభమయ్యాయని వాపోయారు. ఈ ప్రభుత్వాలు మనువాద అజెండాను అమలు పరుస్తూ నచ్చిన వారిపై కుట్రపూరిత దాడులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సామాజిక నాయకులు కుళ్లాయప్ప, దాసరి ఆదినారాయణ, న్యాయవాది చంద్రచర్ల హరి, సంత్‌రవిదాస్, ట్రస్ట్ చైర్మన్ పారా వర ప్రసాద్, మదిగుబ్బ ఓబులప్ప, సింగర్ రాజేష్, నారాయణస్వామి, రామాంజి, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే ప్రజాస్వామ్యంలో అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



పుస్తకావిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మహిళలకు ప్రత్యేకంగా కళాశాల ఉండాలని 1981 సంవత్సరంలోనే ప్రముఖ వ్యాపారవేత్త ఆల్లారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ సిఆర్‌రెడ్డి ఎంతో కృషి చేసి గూడూరు పట్టణంలో డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలను తీసుకురావడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన అల్లారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ సిఆర్‌రెడ్డి విగ్రహాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ప్రముఖ వైద్యుల సిఎంకేరెడ్డి, పట్టణ ప్రముఖులు కాలేజీ యాజమాన్యం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సిఆర్ రెడ్డి జీవిత చరిత్ర గ్రంథాన్ని మాజీ ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. పలువురు పట్టణ ప్రముఖులతో మాజీ ఉపరాష్ట్రపతి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ గూడూరు ప్రాంతం నుండి చెన్నైకి వెళ్లి ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలోచనతో 1980 సంవత్సరంలో మహిళల కొరకు ప్రత్యేక కళాశాలను ఎంతో కష్టపడి ఏర్పాటు చేశారని అన్నారు. ఈనాడు కళాశాల రాష్ట్ర స్థాయిలో ఎంతో గుర్తింపు పొంది వేలాది మంది జీవితాలకు ఉన్నత బాట చూపించిందని పేర్కొన్నారు. వీరి విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఈతరం రాబోయే తరాల వారికి స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. మహిళలు చదువుకోవడం వల్ల కుటుంబం ఎంత అభివృద్ధి చెందుతుందని డాక్టర్ సిఆర్ రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారికి తోచిన సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సిఆర్ రెడ్డి గూడూరుకే ఒక బ్రాండ్ అని ఆ మహానుభావుడు మహిళల కొరకు డిఆర్‌డబ్ల్యూ కళాశాలను స్థాపించి గూడూరుకు ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. అనంతరం మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గూడూరు ఎమ్మెల్యే కుమారులను ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ గీతంతో సమావేశం ముగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఎంకె రెడ్డి, మెహర్ మని, డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి, హనుమంతరావుపాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రత్యేక చర్యలు

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

**నెల్లూరు ఆగస్టు 9 ప్రభాతవార్త** ప్రభుత్వ అసుపత్రిల్లో మౌళిక వసతులు మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాట్లుపై ప్రత్యేక చర్యలు చేపట్టనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్‌ను మంత్రి సత్యకుమార్, రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లడుతూ అదికారం చేపట్టిన రెండు నెలల్లోనే కార్పురేట్ హస్పటిల్‌కు దీటుగా ప్రభుత్వ అసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. త్వరలో వైద్యశాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తి చేస్తామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల సహాయం కోసం సెంట్రలైజ్ హెల్పడెస్క ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పోదలకూరు, వింజమూరు ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాబమని మంత్రి తెలిపారు. డయాలసిస్ సెంటర్‌లకు దాతలు ముందుకు రావలన్నారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో వైద్యదికారులతో పురపాలకశాఖ మంత్రి నారయణ, సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. అసుపత్రిలో ఉన్న సమస్యలను డిపార్టమెంట్ వారిగా మంత్రులకు అదికారులు వివరించారు. అన్ని విసయాలు త్వరిగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఇప్పిస్తామని నగదు వసూలు చేసిన బాదితునిపై పోలీసులు కేసు నమోదు చేసి ఆరెస్ట చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.


# హంద్రీ-నీవా కాలువల పనుల పూర్తికి 166 కోట్లతో ప్రతిపాదనలు



హంద్రీ-నీవా కాలువ ఫైల్‌ఫోటో

**కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పడమటి ప్రాంతాలైన మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం ప్రజలు, రైతుల సౌకర్యార్థం 2014-19 మధ్య హంద్రీ-నీవా కాలువల నిర్మాణాలు చేపట్టి శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా తరలించాలని నిర్ణయించారు. 2019 జనవరిలో సైతం కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు త్వరగా పూర్తయ్యేలా అప్పట్లో ప్రభుత్వం మరో వంద కోట్ల నిధులు సైతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగలేదు. దాదాపు 83శాతం మేర పనులు అప్పట్లోనే పూర్తయ్యాయి. వి.కోట వరకు అప్పట్లో కృష్ణాజలాలను తీసుకువచి ్చ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే అప్పట్లో ప్రారంభించారు. పనుల పూర్తికి కాంట్రాక్టర్లకు నోటీసులు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. దీంతో పనులు ఏ మాత్రం ముందుకు సాగలేదు. జగన్ హడావుడి.. జనంలో అభాసుపాలు : 2024 ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మాజీ సిఎం జగన్ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో హడావుడి చేశారు. కుప్పానికి హంద్రీ- నీవా జలాలు ఇస్తున్నామంటూ రామకుప్పం మండలం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేశారు. మరుసటి రోజుకే అదే రాజుపేట వద్దగల కాలువలో నీరు అడుగంటిపోవడం జరిగింది. దీంతో హడావుడి చేసిన జగన్ జనంలో అభాసుపాలయ్యారు. స్వయానా జగన్ ప్రారంభించిన కాలువలను పరిశీలించి వాస్తవాలు ప్రజలకు వివరించారు. 166కోట్లతో ప్రతిపాదనలు : పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణాల పూర్తికి హంద్రీ-నీవా ఉన్నతాధికారులు 166 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పుంగనూరు కాలువ వెడల్పుకు గతంలోనే 1217కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ప్రస్తుతం కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు నీరు అందించేందుకు గాను పుంగనూరు కాలువ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

# శ్రీకాకుళం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**శ్రీకాకుళం, ఆగస్టు 9 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం పొన్నాడపేట గ్రామానికి చెందిన పొన్నాన మీనమ్మ, ఆమె భర్త బుచ్చిబాబు (40)లు శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి రుగడ గ్రామంలో ఉన్న వాళ్ల బంధువుల ఇంటికి శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పాతపట్నం- నరసన్నపేట రహదారిలో సుమారు 11 గంటల సమయంలో నౌతల జంక్షన్ దగ్గరకు చేరేటప్పటికి వాళ్లకి ఎదురుగా నరసన్నపేట నుంచి పాతపట్నం వైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బుచ్చిబాబు కింద పడడం వల్ల తీవ్ర గాయాలై సంఘటన స్థలం వద్ద మృతి చెందాడు. డ్రైవర్ అతి నిర్లక్ష్యంగా కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు మృతుడి భార్య మీనమ్మ తెలిపింది. మృతుడి భార్యకు కూడా గాయాలు కావడంతో ఆమెను పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు.

# రాష్ట్రానికి రూ.2819.98 కోట్లు నిధులు మంజూరు చేసిన కేంద్రం:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో మదర్ శాంక్షన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ వేతనాల చెల్లింపుల నిమిత్తం రూ.21.5కోట్లు పనిదినాలకు గాను రూ.5743.90 కోట్లును మంజూరు చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల తెలిపారు.తన కార్యాలయం ద్వారా విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలుపుతూ మంజూరు చేసిన నిధుల మొత్తంలో రూ.2819.98కోట్లు విడుదల చేసినట్లు వివరించారు.గతంలో 15 ఓట్ల దినాలకు సంబంధించి వేతన నిధుల కింద రూ.2934.80కోట్లు విడుదల చేసిందని వివరించారు.ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2809.10కోట్లు రోజు వారి వేతన ఎన్‌టివోల ఆప్‌లోడ్ ఆధారంగా నేరుగా వేతనదారుల ఖాతాలకు జమ అయ్యాయన్నారు. మిగిలిన మొత్తాలు కుడా ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే వేతనదారుల ఖాతాలకు జమ అవుతాయని పవన్ కల్యాణ్ తెలిపారు.ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు.చెరువుల పూడిక తీత ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చే ప డ తా వు న్నా ం ు . ప ని లో ని వ్యవసాయకూలీలందరికి పనికల్పించే దిశలోనే ఈ పథకం ఉంటుందన్నారు.గ్రామీణాభివృదికి ఎక్కువగా ఉపాధి హామీ పథకం పరిధిలోనే పనులు సాగుతాయని స్పష్టం చేసారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుపర్చేదిశలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మంచినీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.జలజీవన్ మిషన్ పూర్తి స్థాయిలో అమలు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతినే సర్వంగా నమ్ముకుని జీవించే ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతోయి విలువైనవన్నారు. వన్యప్రాణులను,చెట్టుచేమలను తోబుట్టువులుగా ఆదివాసీలు భావిస్తారు. వాటిని కాపాడుకుంటారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆదివాసీలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపారన్నారు. ఆదివాసీ ప్రాంతాలకు మెరుగైన సౌకర్యాలు,మౌలిక సదుపాయాలు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి,. విద్య,వైద్యం సదుపాయాలను అందించడానికి తొలి ప్రాధాన్యంగా తీసుకుంటామన్నారు.ఆదివాసీలు అన్ని రంగాల్లోను మెరుగ్గా రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# సమస్యలతో పోటెత్తిన అర్జీదారులు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి నిజమైన ప్రజాపాలనకు నాంది పలుకుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పి కృష్ణ కాంత్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ పాల్గొన్నారు. స్వయంగా రాష్ట్ర మంత్రి ప్రజా పరిష్కార వేదిక నిర్వహించడంతో అర్జీదారులు పోటెత్తారు. పదారుపల్లి చెందిన దివ్యాంగురాలు పార్వతి అనే మహిళను దూరంగా చూసిన మంత్రి నారాయణ కలెక్టర్‌ను వెంటబెట్టుకుని స్వయంగా ఆమె వద్దకు వెళ్లి అర్జీ తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, కేవలం మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం కాకుండా అవకాశం ఉన్నంత మేరకు ఆయా అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపుతున్నామని,రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే దరఖాస్తులను అక్కడికి పంపడం జరుగుతుందన్నారు. ఎక్కువగా రెవెన్యూ పరమైన సమస్యలు వస్తున్నాయన్నారు. అస్తవ్యస్తమైన పాలనను గాడిలో పెట్టి ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపి నిజమైన ప్రజా పరిపాలనకు నాంది పలుకుతామన్నారు. జగనన్న లే అవుట్‌లలో జరిగిన అక్రమాలపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, అదే విధంగా నెల్లూరు మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ఫోర్జరీ సంఘటనలపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని పాత్రికేయుల ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్, డిపిఓ సుస్మిత, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల కోసం సొంతకారును అంబులెన్స్‌గా మార్చిన ఎమ్మెల్యే :

**రంపచోడవరం, ఆగష్టు9, ప్రభాతవార్త** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్ లు గిరిజన ప్రజల కోసం సొంత కారును అంబులెన్స్‌గా మార్పించారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏడు గిరిజన తెగల పెద్దలు అంబులెన్స్‌ను ప్రారంబించారు. రంపచోడవరం అంబేద్కర్ కూడలి వద్ద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందుతూ మరణిస్తే మహాప్రస్థానం అందుబాటులో గిరిజన ప్రజలు నానా ఇబ్బందులను పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. కేవలం మరణాంతరం మృతదేహాలు తరలింపుకు వేలాది రూపాయిలు ఇవ్వకుండా ఫోన్ నెంబరు08864..242499, 9490964550కు సంప్రదిస్తే అంబులెన్స్ సంబందిత ప్రాంతానికి చేరుకుంటుందని అన్నారు. అంబులెన్స్ ద్వారా వారి స్వగ్రామాలకు ఆపార్ధీవదేహాన్ని తరలిస్తారన్నారు. అంబులెన్స్ ప్రారంబం పట్ల గిరిజన ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దంపతులను ఏడు గిరిజన తెగల పెద్దలు అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, పార్టీ మండల అద్యక్షులు కారం ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జాతీయ మామిడి బోర్డు ఏర్పాటుకు చర్యలు

**- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు**



మామిడి రైతుకు న్యాయం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా జాతీయ మామిడి బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు శుక్రవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరీ నేతృత్వంలో చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌పి వెంకటేశ్వరచౌదరి తదితరులు పార్లమెంటులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను విన్నవించారు. తోతాపురి మామిడిని కనీస మద్దతు ధరల జాబితాలో చేర్చాలని, టన్నుకు రూ.25 వేల మద్దతు ధర ఇవ్వాలని, పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్‌గా చేరి రైతులను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించారు. ఇలాంటి దోపిడికి అడ్డుకట్ట వేయాలంటే ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా జాతీయ మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాలపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు తక్కువ ధర చెల్లించి పల్ప్ ఫ్యాక్టరీల యాజామాన్యం దోపిడి చేయడంపై మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధానితో చర్చించి మామిడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి హామీ ఇచ్చారు.

## పెద్దిరెడ్డి భూ దందాపై న్యాయ విచారణ జరపాలి

**-సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ**

**తిరుపతిరూరల్, ఆగస్టు09 ప్రభాతవార్త:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూదందాలపై న్యాయ విచారణ జరపాలని సిపిఐ జాతీయ కార్యధర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. మాజీ సి.యం.జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. శుక్రవారం బైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్యభవన్‌లో నారాయణ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా భూదందాలకు పాల్పడ్డారని, ఆయన ద్వారా భూములు కోల్పోయిన భూ బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. జ్యుడిషియల్ విచారణ జరిపితే పెద్దిరెడ్డి కుటుంబం చేసిన భూ కుంభకోణాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి రూ.15వేల కోట్ల రుపాయాలు ఋణంగా ఇస్తుందని, ప్రత్యేక హోదా ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్‌ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేస్తే సరిపోదని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఏ.పి.లో శాంతిభద్రతలను భూతద్ద. ంతో చూడాల్సిన పనిలేదని, జగన్ డిల్లీకి వెళ్ళికి ధర్నా చేసారో వివరించాలన్నారు. రాబోయే ఎన్నికలలోనై ఈవిఎంలు కాకుండా బ్యాలెట్ పద్దతి ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.

# పురాతన శాసనం వెలికితీత



పురాతన శాసనాన్ని పరిశీలిస్తున్న అధ్యాపకులు

**కోట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోట మండలం చిట్టేడు గ్రామంలో చిట్టేటమ్మ ఆలయానికి సంబంధించిన మట్టిలో కూరుకుపోయి నిర్లక్ష్యానికి గురయిన క్రీస్తుశకం 15వ శతాబ్ధం నాటి శాసనం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గూడూరు ఎస్‌కెఆర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ గోవింద సురేంద్ర, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న డాక్టర్ మమత కళాశాల విద్యార్థులతో కలిసి ఈ శాసనాన్ని పరిశీలించారు. ఇది 15వ శతాబ్దానికి చెందినదిగా చిట్టేడు గ్రామ పాలెకర్ల వంశానికి చెందిన లింగమనాయుడు కుమారుడు కృష్ణప్పనాయుడు పెద్దసోదరి అయిన లక్ష్మమ్మ వేయించిన శాసనంగా గుర్తించారు. సుమారు క్రీస్తుశకం 1611వ సంవత్సరంలో వేయించిన ఈ శాసనంలో చిట్టేడు గ్రామ వివరాలు, చిట్టేటమ్మ ఆలయ నిర్మాణం, కోనేరు మండపానికి సంబంధించిన విషయాలు ఉన్నాయని ఈ శాసనంలోని విషయాలను వివరిస్తూ కోనేరు మండపాన్ని, ఈ శాసనాన్ని సంరక్షణ చేసిన వారికి శుభం చేకూరుతుందని చెప్పారు. అలాగే ఈ శాసనం సంస్కృతం భాషలో ప్రాచీన తెలుగు లిపిలో 16 పంక్తులతో శంఖుచక్ర, సూర్యచంద్ర నామములు గల గుర్తులతో ఉందని మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర సహాయకుడు ఎ.గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారులు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 9, ప్రభాతవార్త :** శుక్రవారం సందర్భంగా దుర్గమ్మ దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. ఉదయం సుప్రభాతం, ఖడ్గమాల సేవ, లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, నవగ్రహ పూజ, చండీహోమం, తదితర సేవల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. - నృత్యరీతులతో కళాకారుల నీరాజనం: దుర్గమ్మను నృత్యకళాకారులు తమ నృత్యరీతులతో నీరాజనాలు సమర్పించారు. కళావేదికపై శ్రీ లక్ష్మీ కూచిపూడి బృందంచే కూచిపూడి నృత్యాన్ని అభినయించిన కళాకారులు ఆహుతుల మన్ననలందుకున్నారు.

## త్వరలో 11 వేల అంగన్‌వాడి పోస్టుల భర్తీ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో 11 వేల అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో తెలంగాణలో 15 వేల అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ (ప్లే) స్కూళ్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అధికారవర్గాల వివరాల ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో 11 వేల ఖాళీలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వీటి భర్తీకి చర్యలు చేపట్టనుంది. ఇక రాష్ట్రం మొత్తం మీద 35 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో 15 వేల నర్సరీ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది. దీని కోసం అంగన్వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన, ఇతర అంశాలపై శిక్షణ కూడా ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన ప్రాంగణాల్లోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇందువల్ల ప్లే స్కూళ్లలోని పిల్లలు నర్సరీని పూర్తి చేసిన తదుపరి అక్కడే ఉన్న పాథమిక పాఠశాలల్లో చేరే ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని అమలు చేయనుంది.

## సచివాలయం భద్రత మళ్లీ ఎస్‌పిఎఫ్‌కు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయం భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్)కు ఇచ్చేందుకు సర్కారు నిర్ణయించింది. మరికొన్ని రోజు ల్లో ఎస్‌పిఎఫ్ సచివాలయ భద్రత బాధ్యతలను చేబట్టనుంది. ప్రస్తుతం తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్‌కు చెందిన సిబ్బంది సచివాలయ భద్రతను చూస్తున్నారు. మొదట్లో సచివాలయం భద్రతను ఎస్‌పిఎఫ్ పర్యవేక్షిం చడం తెలిసిందే. ఉమ్మడి ఎపి హయాం నుంచి ఎస్‌పిఎఫ్ సిబ్బంది సచివాలయం భద్రతను చూసేవారు. అయితే సచివాలయ నూతన భవనం ప్రారంభం తరువాత అప్పటి బిఆర్‌ఎస్ సర్కారు ఈ బాధ్యతలను తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్‌కు అప్పగించింది, షిఫ్టుల వా రిగా ఈ విభాగం సిబ్బంది సచివాయలం భద్రతను చూడ సాగారు. అయితే ఎస్‌పిఎఫ్‌తో పోలిస్తే తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్ సిబ్బంది విధి నిర్వ హణలో కొంత తేడాలు వుండడాన్ని గమ నించిన ఉన్నతాధకారులు సచివాలయం భద్రతను తిరిగి ఎస్‌పిఎఫ్‌కు అప్పగించేందుకు నిర్ణయిం చారు. ఒకటి రెండు వారాల్లో ఇది అమలయ్యే వీలుంది.

# రాష్ట్రవ్యాప్తంగా సెట్విన్ సేవల విస్తరణకు చర్యలు

## నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.గిరిధర్‌రెడ్డి

**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహా**



సెట్విన్ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ఎన్.గిరిధర్‌రెడ్డి అభినందిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనరసింహ

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 9 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్‌కు గొప్ప చరిత్ర ఉందని, ఈ సంస్థను బలోపేతం చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నలుస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్రప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సంస్థకు నూతన చైర్మన్‌గా నియమితులైన ఎన్.గిరిధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర సింహాతో కలిసి ఆయనను అభినందించి ప్రసం గించారు. జంట నగరా ల్లోని నిరుద్యో గులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978 సంవత్స రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఒక మంచి ఆశయంతో సెట్విన్ సంస్థను స్థాపించారని, ఎంతో ముందుచూపుతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. జంటనగరాలకే పరిమితమైన సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ముఖ్యనగరాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా మాట్లాడుతూ సెట్విన్ సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధిచేయడానికి పూర్తి సహకారం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత సెట్విన్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవలను విస్తరింపచేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. త్వరలోనే జహీరాబాద్, తాండూరు, వికారాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో సెట్విన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

స్కిల్ ట్రైనింగ్‌లో నిరుద్యోగ యువతకు తోడ్పాటును అందిస్తామన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందుకు సహకరించిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ కిష్టారెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,

అంతర్జాతీయక్రికెటర్, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అజ్హారుద్దీన్, కాంగ్రెస్ నేతలు ఉజ్వల్‌రెడ్డి, ఫహీం, సెటిన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్‌బాబు, లీగల్ అడ్వైజర్ ఎం.ఎ.మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ వజ్రోత్సవాలు

**ఊరూ వాడా చెట్లు నాటిన ప్రజాప్రతినిధులు**

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వ ర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవ వజ్రోత్సవాలు శుక్రవారం ముగిసాయి. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతి నిధులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరూ వాడా చెట్లు నాటారు. ఈ కార్యక్రమం ముగింపు రోజున వనమహోత్సవాన్ని సింగరేణి కాలరీస్ పరిధిలోని రామగిరి మండలం లద్నాపూర్‌లో అటవీ శాఖ అధికారులు వినూత్నంగా నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమం మొదలుపెట్టి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 75 అంకె వచ్చేలా మొక్కలు పేర్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వన మహోత్సవ కార్యక్రమంలో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు.

## రీడిజైన్ పేరుతో కోట్ల సొమ్ము దోచేశారు

**స్నానాల లక్ష్మీపురంలో మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి**

# సుంకిశాలపై కెటిఆర్ క్షమాపణ చెప్పాలి



మీడియాతో మాట్లాడతున్న డిప్యూటీ సిఎం భట్టి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** సుంకేసుల ప్రాజె క్టుతో సహ కృష్ణానదిపై టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యతపై విచారణ జరుపుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సుంకేసుల ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఖమ్మం జిల్లా వైరా మండలంలోని తమ స్వగ్రామమైన స్నానాల లక్ష్మిపురంలో మీడియాతో మాట్లాడుతూ కౌంటర్ ఇచ్చారు. సుంకేసుల బ్యారేజ్ నిర్మాణం సమయంలోనే ఆ ప్రాజెక్టు నాగార్జునసాగర్ డెడ్‌స్టోరేజీ లెవెల్‌లో నిర్మిస్తు న్నారని అది సరైనది కాదని తాము హెచ్చరించినప్పటికి నిర్మించారని, ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే లోపభూయిష్టంగా ప్రాజెక్టును నిర్మించింది గాక, కాంగ్రెస్ సర్కారుపై ఎదురుదాడి చేయడం సరైనది కాదన్నారు. వాస్తవంగా ఆ ప్రాజెక్టు మునక అంశాలపై ఎదురుదాడి చేయడం కాకుండా కేటీఆర్ తెలంగాణ ప్రజలకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైరా నగరంతో పాటు స్నానాల లక్ష్మీపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసేందుకు భట్టి విక్రమార్క శుక్రవారం వచ్చారు. ఆయా కార్యక్రమాల అనంతరం ఆయన లక్ష్మీపురంలో మీడియాతో మాట్లాడారు. వైరా ప్రాంత అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లోకి లింక్ చేసేందుకు రూ.75కోట్లతో రాజీవ్ లింకు కెనాల్‌ను మూడు నెలల్లో పూర్తి చేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరుస్తున్నాం అన్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైరా పట్టణంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ, రాజీవ్ లింకు కెనాల్ ప్రారంభోత్సవం సంద ర్భంగా భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మాణం జరిగిన సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోవడంపై జరిగిన పొరపాటును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పకుండా తప్పించుకునేందుకు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా తప్పుపట్టారు. సుంకిశాల ఘటన చూసిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కృష్ణనదిపై నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యతపై కచ్చితంగా విచారణ జరపాలని భావిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం, సుంకిశాల ప్రాజెక్టుల్లో నీళ్ల రాకుండానే కాళేశ్వరం కుంగిపోగా, నీళ్ల వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెకర్టు మునగడానికి గత పాలకుల అవినీతి పాపమేనని అన్నారు. మేడిగడ్డ సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు అక్కడ కట్టడం సరికాదని కాంగ్రెస్ ముందే చెప్పిన వినకుండా, కెసిఆర్ సొంత నిర్ణయం తీసుకొని కట్టడం వల్లే మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

## ఖైరతాబాద్ నియోజవర్గానికి ఉపఎన్నిక ఖాయం

**నిత్యం ప్రజల్లో ఉండాలి: స్థానిక నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 9, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ నుంచి విజయం సాధించి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కేటీఆర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గానికి తప్పనిసరిగా ఉపఎన్నిక వస్తుంది. బీఆర్ఎస్ పార్టీని గెలి పించుకునేందుకు నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండే డివిజన్‌ల వారీగా, బూత్‌స్థాయి నుండి కార్యకర్తలను కార్యో న్ముఖులను చేయాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు వస్తే భవిష్యత్ కార్యాచరణ ఏవిధంగా ఉండాలో చెప్పడంతోపాటు నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి, జెజ్జోల్ల రాజు ముదిరాజ్, కొమ్ము విజయ కుమార్, విజయకృష్ణ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసే దిశగా తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. కాగా మిడ్ మానేరును ఫిషరీష్ హబ్‌గా మార్చేందుకు అమెరికాకు చెందిన ఫిష్ఇన్ అనే సంస్థ 1,000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో ఇక్కడ మత్స్య అభివృద్ధి మండలితో పాటు, కేజ్ కల్చర్‌ను ప్రారంభించేందుకు కూడా కసరత్తు జరుగుతోందని మత్స్య శాఖ అధికారులు చెబుతున్నారు.

# తెరకెక్కనున్న 'తల్లిమనసు'

యాభైకి పైగా సినిమాలను తీసిన ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లిమనసు'. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనున్న ఈ చిత్రం ద్వారా సినీ దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(పిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాస రావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో చిత్ర



సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ 'టైటిల్ చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్థమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లిపాత్ర కోసం ఎంతో మందిని ప్రయత్నించాం. ఎట్టకేలకు పాత్రలో ఒదిగిపోయే మంచి ఆర్టిస్టు రచిత దొరికారు. నా దగ్గర ఎంతోమంది సహాయ, కో-డైరెక్టర్లుగా పని చేశారు. వి. శ్రీనివాస్‌లో అద్భుతమైన టాలెంట్ చేసి ఆయనకు అవకాశం కల్పించాం' అని అన్నారు. దర్శకుడు వి. శ్రీనివాస్‌మాట్లాడుతూ, పూర్వాశ్రమలో దర్శకత్వ శాఖలో పవన్‌కళ్యాణ్ సినిమాతోపాటు ముత్యాల సుబ్బయ్య, ఎస్.జె.సూర్య, త్రివిక్రమ్ వంటి పలువురు ప్రముఖ దర్శకుల వద్ద పని చేశాను. ఓ మధ్యతరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని అన్నారు. చిత్ర దర్శకుడు ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, 'ఒక మంచి సినిమా తీయాలన్న సంకల్పమే ఈ సినిమాకు కారణం? నాన్న పేరు నిలబెట్టేలా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణ ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని చెప్పారు. నటీనటులు రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాహిత్య మాట్లాడుతూ, నటించడానికి ఎంతోఅవకాశం ఉన్న పాత్రలు తమకులభించాయని ఆనందం వ్యక్తం చేయగా, ఈ సమావేశంలో రచయితలు మరుధూరి రాజా, నివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రంలో ఇతర ముఖ్యపాత్రలలో, రఘుబాబు, శుభలేఖసుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శబాలకృష్ణ శాంత కుమార్, గౌతంరాజు, దేవిశ్రీ, శ్రీహర్ష తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూలకథ: శరవణన్, కథా విస్తరణ: ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్,పాటలు: భువనచంద్ర, సంగీతం: కోటి, డిఓపి: ఎన్ఎ సుధాకర్ రెడ్డి.

# 'డబుల్ ఇస్మార్ట్' బిగ్ బుల్ సాంగ్

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్‌పోతినేని హైలీ ఈయాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' థియేట్రికల్ రిలీజ్‌కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. సెన్సేషనల్ ప్రమోషన్ కంటెంట్‌తో నేషనల్ వైడ్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్న ఈ మూవీ ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈ మూవీ పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నారు. కావ్యథాపర్ హీరోయిన్. బిగ్‌బుల్ అనే స్పెషల్ సాంగ్ లాంచ్ చేశారు మేకర్స్. పూరి జగన్నాథ్ తన విలన్‌లను పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ని ప్రెజెంట్ చేయడంలో స్పెషలిస్ట్. ఇప్పుడు ఆయన డబుల్ ఇస్మార్ట్‌లో మెయిన్ విలన్‌పై ఒక పాటను ఇంక్లూడ్ చేశారు. బిగ్‌బుల్ క్యారెక్టర్‌ని సంజయ్‌దత్ పోషించారు. మణిశర్మ కంపోజ్ చేసిన 'బిగ్‌బుల్' విజువల్, మ్యూజికల్‌గా పవర్‌ఫుల్ నెంబర్, హైఎనర్జీ, పండుగ వాతావరణంలో సెట్ చేయబడిన ఈ పాట, కావ్యథాపర్ గ్లామర్ టచ్ యాడ్ చేసింది. సినిమాలోని కీలకపాత్రలను ఒకచోట చేర్చింది. వారి పెర్ఫార్మెన్స్ డ్యాన్స్ ఫ్లోర్‌ను అదరగొడుతోంది. భాస్కభట్ల రవికుమార్ సాహిత్యం బిగ్‌బుల్ పాత్ర ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది.పృధ్వీచం, సంచన కల్మంజే వోకల్స్ మరింత ఎనర్జీని ఇచ్చాయి. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మికౌర్. సామ్‌కెనాయుడు, జియాని జియోనెలీ సినిమాటోగ్రఫీ అందించారు. ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ హాషల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ముంబైలో గ్రాండ్‌గా జరిగిన బిగ్‌బుల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ మాట్లాడుతూ, అందరికీ నమస్తే. తెలుగు సినిమా డైనమిక్స్‌ని మార్చిన డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఈ సినిమా నన్ను పార్ట్ చేసి, బిగ్‌బుల్‌గా ప్రజెంట్ చేస్తున్న పూరి సర్‌కి థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా చూడండి మీ అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా ఎంజాయ్ చేస్తారు. అందరికీ థాంక్యూ అన్నారు. ఉస్తాద్ రామ్‌పోతినేని మాట్లాడుతూ, నార్త్ ఆడియెన్స్ సౌత్ పిలిమ్స్‌ని ఇష్టంగా చూస్తారు. సంజయ్ ఇందులో హైలెట్. ఈ క్యారెక్టర్‌ని ఆయన తప్పిదే మరోకరు చేయలేరు. ఆయన స్వీట్ హార్ట్. ఆయనతో వర్క్‌చేయడం హానర్.ఆల్వేస్ హానర్ థాంక్యూ అన్నారు. డైరెక్టర్ పూరి జగన్నాథ్ మాట్లాడుతూ, జగన్నాథ్ మాట్లాడుతూ, నేను సంజయ్ బాబాకి బిగ్ ఫ్యాన్స్‌ని.



ఆయనకి నాలుగు దశాబ్దాల అనుభవం వెర్సటైల్ యాక్టర్. అన్ని రకాల పాత్రలు చేశారు. ఆయన డబుల్ ఇస్మార్ట్ చేయడం చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమా చేసినందకు ఆయనక థాంక్యూ అన్నారు. హీరోయిన్ కావ్యథాపర్ మాట్లాడుతూ, సంజయ్‌తో స్క్రీన్ చేసుకునే అవకాశం రావడం డ్రీకం ట్రూ మూవెంట్. ఆయన స్క్రీన్ షేర్ చేసుకోవడం బ్లెసింగ్. రామ్ బెస్ట్ కోస్టార్, చార్మికి హ్యాట్సప్. ఆమె చాలా కెరికంగ్ పర్సన్. జగన్నాథ్‌గారి హీరోయిన్‌గా రావడం నా అదృష్టం ఈ సినిమాకి అవకాశ ఇచ్చిన ఆయకి వెరీ థాంక్స్ అన్నారు. నిర్మాత ఛార్మికౌర్ మాట్లాడుతూ, డబుల్ ఇస్మార్ట్‌ని ముంబైలో ప్రమోట్ చేయడం చాలా ఆనందంగా వుంది. నార్త్ ఇండియాలో డబుల్ ఇస్మార్ట్ హ్యూజ్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది అన్నారు. పూరీ కనెక్ట్ సీఈవో విష్ మాట్లాడుతూ,హలో ముంబై అందరికీ థాంక్యూ. డబుల్ ఇస్మార్ట్ సినిమా మంచి బిర్యానీ, డబుల్‌కా మీట తిన్నఫిలింగ్ ఇస్తుంది. టీం అందరికీ థాంక్యూ. యాక్టర్ అలీ మాట్లాడుతూ, ప్రతి సినిమాలో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ ఇస్తారు అని అన్నారు. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరిజగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ (నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి), సీఈవో: విషురెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్‌కేనాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

# ప్రేమికులంతా కనెక్ట్ అయ్యే మూవీ 'పాగల్ వర్సెస్ కాదల్'

యంగ్ హీరో విజయ్‌శంకర్



'దేవరకొండలో విజయ్ ప్రేమకథ', 'ఫోకస్' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. యంగ్ టాలెంటెడ్ హీరో విజయ్‌శంకర్. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 'పాగల్ వర్సెస్‌కాదల్'. ఈ చిత్రంలో విషిక హీరోయిన్‌గా నటిస్తోంది. శివత్రి ఫిలింస్ బ్యానర్‌పై పద్దాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమా ఈనేపథ్యంలో తన కెరీర్‌తోపాటు చిత్ర విశేషాలను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు హీరో విజయ్‌శంకర్. డైరెక్టర్ రాజేశ్ ముదునూరి 'పాగల్ వర్సెస్ కాదల్' కథ చెప్పినప్పుడు యూనిక్‌గా వుందని పించింది. ప్రతి కామన్ ఆడియెన్‌కు రీచ్ అయ్యే సబ్జెక్ట్ ఇది. మనం మనలైఫ్‌లో ఇలాంటి సందర్భాలు, క్యారెక్టర్స్ చూశామనే ఫీల్ కలుగుతుంది. 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌ను చేస్తున్నాను. అతనో సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్. చాలా ఎన్నోసెంట్ పర్సన్. అతను ఓ గయ్యాళి అమ్మాయిని లవ్ చేస్తుంటాడు. ఇలాంటి భిన్న వ్యక్తిత్వాలు ఉన్న ప్రేమికుల మధ్య రిలేషన్ ఎలా ముందుకు సాగింది. అనేది ఎంటర్‌టైన్‌మెంట్, రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ తరం ప్రేమికులంతా 'పాగల్ వర్సెస్ కాదల్' కథకు కనెక్ట్‌అవుతారు. ప్రతి ప్రేమికుడి జీవితంలోఇలాంటి సందర్భం ఒకటి వచ్చిందని అనిపిస్తుంది. సినిమా చూస్తే ఈ ఫీల్ తప్పకుండా కలుగుతుంది. ఈ టైటిల్ మా స్టోరీకి పర్ఫెక్ట్‌గా యాప్ట్‌గా పెట్టాం. మా మూవీలో సిచ్యువేషనల్ కామెడీ ఉంటుంది. 'పాగల్‌వర్సెస్ కాదల్' సినిమాలో బ్రహ్మాజీ, షకలకశంకర్ క్యారెక్టర్స్ కీలకంగా ఉంటాయి. కథను వాళ్లిద్దరు నెరేట్ చేస్తుంటారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు బ్రహ్మాజీ, షకలకశంకర్ పాత్రలు మూవీలో కొనసాగుతాయి. బ్రహ్మాజీ అంత పేరున్న నటుడు అయినా మాకు ఎంతో సపోర్టివ్‌గా, స్నేహంగా ఉండేవారు. నా పెయిర్‌గా నటించిన విషికకు అందరి ప్రశంసలు దక్కుతాయి. తను గర్ల్ ఫ్రెండ్ క్యారెక్టర్‌లో ప్రేక్షకుల ఇంప్రెస్ అయ్యేలా నటించింది. మీరు సినిమా చూస్తే తను యాక్టింగ్ చేస్తుందా లేక రియల్ ఉందా అనుకుంటారు 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమాను మా దర్శకుడు రాజేశ్ ముదునూరి ఎంగేజింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. ఈ సినిమా తర్వాత ఆయనకు మంచి పేరొస్తుందని చెప్పగలను. వెరీ టాలెంటెడ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకుంటారు. టెక్నికల్‌గా మంచి క్వాలిటీతో మా మూవీ ఉంటుంది. శ్యామ్ కుమార్ ఎడిటింగ్,నవధీర్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ సంగడాల మ్యూజిక్ ఆకర్షణ అవుతాయి. కథకు తగినట్లు శివత్రీ ఫిలింస్ ప్రొడక్షన్‌వ్యాల్యూస్ ఆకట్టుకుంటాయి.మెగా పవన్‌స్టార్ చరణ్‌ను బాగా అభిమానిస్తాను. టాలీవుడ్‌లో యంగ్ టాలెంట్‌కు మంచి ఎంకరేజ్‌మెంట్ ఉంది. మాది శ్రీకాకుళం. నేను ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. ఒక సినిమా ఆఫర్‌వచ్చాక అది చేసిన తిరిగివెళ్లిపోదాం అనుకున్నా. కానీ అవకాశాలు వస్తున్నాయి. కంటన్యూగా సినిమాలు చేస్తున్నాను. నా మూవీస్ థియేటర్‌లో రిలీజై, ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతున్నాయి.

# 'హరిహర వీరమల్లు' టీజర్ విడుదల


పవన్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు' పై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ భారతీయ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ 'హరిహర వీరమల్లు' లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అంత్యంత విలువైన, గౌరవనీయమైన పాత్ర పోషిస్తున్నారు. పవన్‌స్టార్ పవన్ కళ్యాణ్ తొలి సారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్‌తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్రనటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరిహర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని వాగ్దానం చేస్తున్నారు. ఇటీవల, యువదర్శకుడు జ్యోతికృష్ణ 'హరిహర వీరమల్లు' చిత్ర దర్శకత్వం బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న పవన్‌కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎంతో ప్రతిభగల సాంకేతిక నిపుణుల 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతిక



బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి, వీఎఫ్ ఎక్స్ సూపర్ వైజర్ బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నాయి. ప్రముఖ నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందంలొకేషన్ల వేటలోఉంది. మరో వైపు సమాంతరంగా నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్‌ఎక్స్ పనులుజరుగుతున్నాయి. ఈ చిత్రం రెండుభాగాలుగా విడుదల కానుంది.

# 'పుష్ప-2' ది రూల్ లుక్ రిలీజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్న ఫహాద్ ఫాజిల్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఫహాద్ ఫాజిల్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేశారు. బన్వర్ సింగ్ షెకావత్‌గా పుష్ప ది రైజ్‌లో ఆకట్టుకున్న ఫహాద్ ఈ చిత్రంలో అంతకుమించి క్రేజీగా ఆడియన్స్‌ను ఆకట్టుకోబోతున్నాడు. గల్ల లుంగీ ధరించి, ఒక చేతిలో గన్‌తో, మరో చేతిలో గొడ్డలితో ఫహాద్ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇప్పటి వరకు చిత్రానికి సంబంధించి విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. రోజు రోజుకు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్‌ఎఫ్‌సిలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో ఉన్నారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సనివేశాలు ఎంతో హైలైట్‌గా ఉండబోతున్నాయని అంటున్నారు.



# 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' షురూ

బాక్సాఫీస్ సెన్సేషన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా బెంగళూరులో భారీ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించనున్నారు. పూజా కార్యక్రమాల్లో సంప్రదాయానికి అనుగుణంగా నటుడు, నిర్మాత యశ్, నిర్మాత వెంకట్ కె.నారాయణ, వారి కుటుంబ సభ్యులతో కలిసి సినిమా విజయం సాధించాలని దేవుడి ఆశీస్సులు కోరారు. పూజా కార్యక్రమాల్లో చిత్ర యూనిట్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై టీమ్‌కి అభినందనలు తెలిపారు. కెజిఎఫ్ తర్వాత యశ్ ఎలాంటి సినిమా చేస్తారోనని ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానుల నిరీక్షణకు తెరపడింది. గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న టాక్సిక్షను విజువల్ గ్రాండియర్ మూవీగా, ఎమోషనల్, పవర్‌ఫుల్ కథతో తెరకెక్కించనున్నారు. దీని కోసం స్టార్ యాక్టర్స్, టెక్నికల్ టీమ్ చేతులు కలిపింది.



# 'దిల్‌రెడ్డి' పూజా ప్రారంభం

అంజన్ కస్తూరి, సాంచి బార్తి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'దిల్‌రెడ్డి'. ఈ చిత్రాన్ని ధీరజ్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నం.1గా నిర్మిస్తోంది. అమ్మగారి రామరాజు (రమేష్) ఈ చిత్రాన్ని నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. చంద్రశేఖర్ వై.సి. ఈశ్వర్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్ వ్యవహరిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో దిల్‌రెడ్డి సినిమా ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి తనికెళ్ల భరణి హీరో హీరోయిన్లపై క్లాప్ నిచ్చారు. త్రినయని ఫేమ్ భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.హీరో అంజన్ కస్తూరి మాట్లాడుతూ, నేనునటిస్తున్న మొదటి చిత్రమిది. నాకు ఈచిత్రంలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ ప్రొడ్యూసర్ రామరాజుకి థాంక్స్. ఎలాంటి అసభ్యత లేకుండా సకుటుంబంగా ప్రేక్షకులు చూసేలా క్లీన్‌గా మూవీ ఉంటుంది. లవ్, ఫ్యామిలీ డ్రామా కథతో దిల్‌రెడ్డి సినిమా మిమ్మల్ని ఆకట్టుకుందని అన్నారు. నటుడు భరద్వాజ్ మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమా టైటిల్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో సినిమా కూడా అంతే బాగుంటుంది. ఇందుకు నేను కీ రోల్ చేస్తున్నాను.హీరో అంజన్ కస్తూరికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. మంచి సబ్జెక్ట్‌తో వస్తున్న ఈ సినిమా మిగతా టీమ్ అందరికీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరోయిన్ సాంచి బార్తి మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రామరాజుకి థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా మా టీమ్ అందరికీ సంతోషాలను తీసుకురావాలని కోరుకుంటున్నా. సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థాంక్స్ చెబుతున్నా అన్నారు. సిదినకర్ మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమా మంచి విజయాన్ని సాధించాలని తెలియజేసారు. నటీనటులు: అంజన్‌కస్తూరి, సాంచి భార్తి, తనికెళ్ల భరణి, అలీ,టార్జన్, భరద్వాజ్, విలక్ష్మీనారాయణ, డి.అశోక్ బాబు, ఎఅనన్య, శ్రీఎ శ్రీవర ఆ రోజు శ్రీదేవి తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్‌డైరెక్టర్: భూపతి యాదగిర్, సినిమాటోగ్రఫీ: రామచంద్రరావ్, మ్యూజిక్: షారుఖ్‌షేక్, కాస్ట్యూమ్ డిజైనర్: శ్వేతా మురళీకృష్ణ, కాస్ట్యూమ్ చీఫ్: మెరుగు తిరుపతి, ప్రొడక్షన్ మేనేజర్: కుర్మ భీమేష్, పీఆర్ఓ: వీరబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రొంపల్లి మురళీ కృష్ణ (ఎన్‌బికె మురళి), కో ప్రొడ్యూసర్స్: చంద్రశేఖర్‌వై, సి.ఈశ్వర్‌రెడ్డి.





# ఆహారం ఇలా తీసుకోండి !



ఆరోగ్యమే మహాభాగ్యం అని వినే ఉంటారుగా, ఆఫీస్‌కి ఆలస్యమవుతుందనో.. వేరే ఏదైనా కారణాలతోనో సులువుగా అవుతుందనో వేపుళ్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తీసుకుంటుంటారు. అదీ కాకపోతే భోజనం బయట చేయడానికి మొగ్గు చూపుతుంటారు. ఊబకాయం, మధుమేహం లాంటివి అధికమవడానికి ముఖ్య కారణం మన తీసుకుంటున్న ఆహారమే. ప్రస్తుతం తృణ ధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నాం. దాన్ని తగ్గించి ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించింది భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎమ్మార్). ఆరోగ్యాన్ని కాపాడు కోవాలంటే ఎలాంటి భోజనం చేయాలనే దానిపై కొత్త గైడ్‌లైన్స్‌నూ తీసుకువచ్చింది.

**పాసెస్డ్ ఫుడ్స్ వద్దు !**.......చిప్స్, ఐస్‌క్రీమ్, నూడుల్స్, సూప్ మిశ్రమాలు, కేకులు.. ఈ కాలంలో ఇవన్నీ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతి ఒక్కరి ఫేవరెట్స్‌లో ఫస్ట్ ఉంటాయి కదూ! ఇలా అల్ట్రా ప్రాసెస్ చేసిన ఆహారానికి ఎంత దూరంగా ఉంటే ఆరోగ్యానికి అంత మంచిది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం లాంటి సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. అంతేకాదు ఇటీవల ఇన్‌స్టంట్ ఫుడ్‌కీ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇవి చూడగానే నోరూరుంచేలా ఉండొచ్చు కానీ ఆరోగ్యానికి ముప్పు తెచ్చి పెడతాయి. కాబట్టి వీటికి వీలైనంత దూరంగా ఉండాలి.

**తప్పక తినాలి..** ఫోన్ చూసుకుంటే దాంట్లోనే మునిగిపోయి ఏం తింటూన్నమో ఎంత తింటూన్నమో కూడా తెలియదు. కానీ దీని వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతిరోజు మన భోజనంలో 190-370గ్రా, తృణధాన్యాలు, 200నగ్రా. కూరగాయలు, 100నగ్రా, ఆకుకూరలు. 100 గ్రా దుంపలు. 300గ్రా. పాలు లేదా పెరుగు దాంతో పాటు 100గ్రా. పండ్లు, 60-120 గ్రా. చిరుధాన్యాలు 90గ్రా. చొప్పున గుడ్లు, మాంసం లేదా పప్పులు లాంటివి తీసుకుంటూ ఉండాలి. చక్కెర, ఉప్పు, కొవ్వు లను పరిమితిలో తీసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండటానికి మంచినీళ్లు తాగుతూ ఉండాలి.

**వంటనూనె కొంచమే....** పిల్లలు ఇష్టపడుతున్నారనో, సులువవుతుందనో వేపుళ్లు చేయడానికే ప్రయత్నిస్తుంటారు చాలామంది. దీనివల్ల పిల్లల్లో కొవ్వు పెరిగిపోతుంటుంది. ఇది అదుపులో ఉండాలంటే వంటల్లో పరిమితిని మించి నూనె వాడకూడదు. నట్స్, గుమ్మడి, చియా, అవిసె గింజల నుంచితీసిన నూనెని వాడటం మంచిది. ఆలివ్, నువ్వుల నుంచి తీసిన నూనెలు లేదా కొబ్బరి నూనె కూడా వంటలో వాడితే మేలు. ఇది ప్రతిరోజూ నాలుగైదు టీస్పూన్స్ మించకుండా చూసుకోవాలి. నూనెకు బదులు ఇంట్లో చేసిన వెయ్యి వెన్నని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. □

# కాళ్లతోనే విమానం నడిపిన తొలి మహిళ



రెండు చేతుల్లేకపోయినా, కాళ్లతోనే . జెసికా కాక్స్ ఏకంగా విమానాన్నే విమానాన్నే నడిపేస్తున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని సవాల్ చేసి, సాధ్యంకానిది లేదని నిరూపించారు. తమలాంటి వాళ్లకి మార్గదర్శకులయ్యారు.

**కృత్రిమ చేతులు వద్దని.. !** రన్‌వేపై విమానాన్ని ల్యాండ్ చేసి బయటకొచ్చింది జెసికా కాక్స్. అక్కడున్నవారంతా ఒకటే చప్పట్లు. ఎందుకంటే కేవలం కాళ్లతోనే విమానాన్ని నడిపిన తొలి మహిళగా గిన్నిస్ రికార్డులోకి ఎక్కింది మరి. ఈమెది అమెరికలోని సియోర విస్టా. పుట్టుకతోనే జెసికాకు చేతుల్లేవు. అయినా అమ్మానాన్న నూరిపోసిన ధైర్యంతో స్కూల్‌కెళ్లేది. తోటి పిల్లల హేళనలను పట్టించుకునేది కాదు. కాళ్లతోనే తన పనులన్నీ చేసుకోవడంతో పాటు చదువులోనూ ముందుండేది. అమ్మానాన్నలు నాకు కృత్రిమ చేతులు ఏర్పాటు చేసినా సౌకర్యాంగా లేక వినియోగించలేకపోయా. అన్నయ్య, అక్కలతో కలిపి అమ్మ నన్నూ తైక్వాండో శిక్షణలో చేర్పితే అంతా నన్ను ఆశ్చర్యంగా చూశారు. ఈ విద్య నా స్వీయరక్షణకు అవసరమని అమ్మ చెప్పింది. అందుకే ఇందులో నైపుణ్యం సాధించాలనుకున్నా చేతుల్లేకపోతే ఈ యుద్ధవిద్యలో శరీరాన్ని బ్యాలెన్స్ చేయలేం. అయినా పట్టుదలతో సాధన చేసేదాన్ని. చేతితో ఇవ్వాల్సిన కిక్‌ను నేను కాళ్లతోనే ఇచ్చి ప్రత్యర్థిని మట్టి కరిపించడం నేర్చుకున్నా ఇందులో బ్లాక్‌బెల్ట్, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌ని సాధించానంటుంది జెసికా.

**శిక్షకులు లేకపోతేనేం...** ఆపై కాళ్లతోనే కారు నడపడం నేర్చుకుంది. లైసెన్స్‌నూ అందుకుంది. స్కూబా డైవింగ్‌లోనూ నైపుణ్యం సాధించింది. ఓ సారి ఆకాశంలో ఎగురుతున్న విమానం ఆమెలో ఆసక్తిని కలిగించింది. ఫ్లైట్ నడపడంలో శిక్షణ తీసుకోవాలంటే తనకి నేర్పడానికి ఎవరూ ముందుకు రాలేదు. కాళ్లతో నడప గలిగే సౌకర్యాలున్న విమానం కూడా లేదు. సర్టిఫికేషన్, లైసెన్స్ వంటివీ కష్టమే. దాంతో మరింత పట్టుదలగా పరిశోధించడం మొదలుపెట్టా. అలా ఓ ఏడాదికి ఒక వింటేజ్ విమానం గురించి తెలిసింది. శిక్షకుడూ దొరికితే ట్రైనింగ్‌లో చేరా. ఆ తర్వాత కాళ్లతోనే నడపగలిగే సాంకేతికతతో ఓ కాలేజీ విద్యార్థుల బృందం 'ఆర్‌వి-10' సింగిల్ ఇంజిన్ విమానాన్ని నాకోసం తయారుచేసింది. 2004లో దాన్ని తొలిసారిగా నడిపా. పైలట్ సర్టిఫికెట్ రావడానికి నాలుగేళ్లు పట్టింది. మరో మూడేళ్ల శిక్షణతో 2011లో తేలికపాటి క్రీడా విమానాన్ని నడిపేందుకు అర్హత పొందా అంటోంది జెసికా.



**తైక్వాండో ఛాంపియన్...** జెసికా రైట్‌ఫుటెడ్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఎన్జీవో స్థాపించి ప్రసంగాలతో తనలాంటివారిలో స్ఫూర్తిని నింపుతోంది. ఎర్కోప్ 415-సి విమానంలో దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఎన్జీవో తరఫున కృషి చేస్తోంది. అందరిలాగే నేను కూడా ఉంటే, విమానం నడపడం, తైక్వాండో ఛాంపియన్‌కావడం వంటివి చేసేదాన్ని కాదేమో. వైకల్యంతో పుట్టడంవల్లే ఇవన్నీ సాధిస్తున్నాను. వైకల్యాన్ని అంగీకరించాలి. మన ప్రత్యేకమని భావించాలి. పుట్టడమెలా ఉన్నా. సాధనలతో మనల్ని మనం నిరూపించుకుంటే ఇతరులకూ స్ఫూర్తినిచ్చినవాళ్లమవుతామని చెప్పే 41 ఏళ్ల జెసికా సైకాలజీలో డిగ్రీ చదివింది. చేతుల్లేకుండా విమానాన్ని నడిపి ప్రపంచలోనే లైసెన్సు తీసుకున్న తొలి పైలట్‌గానూ నిలిచింది. పైలట్స్ ఛాయిస్ వంటి అవార్డులూ అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వీక్షించిన మహిళా ఏవియేటర్‌గా నిలిచింది. ఈమెపై తీసిన రైట్ ఫుటెడ్ డాక్యుమెంటరీ పలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో అవార్డులు అందుకుంది. □

# అందమైన జిగ్‌జాగ్ ప్రింట్ జోరు



ప్రాచీన కళలకే కాదు, ఫ్యాషన్లకూ ఇప్పుడు వైభవం వచ్చింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్న నానుడిని నిజం చేస్తూ ఎన్నెన్నో ట్రెండ్స్ తిరిగొస్తున్నాయి. పాతవే కొత్తగా హంగులద్దుకుని, ఆధునికతను అందిపుచ్చుకుని ఫ్యాషన్ ప్రపంచంలో రాజ్యమేలుతుంటాయి. అలాంటివే ఈ చెవ్రాన్ ప్రింట్లు కూడా ఈ పేరు లాటిన్ నుంచి వచ్చింది. ఈ డిజైన్ ఏమో గ్రీకులూ, రోమన్ల కాలం నాటిది. ఈ జామెట్రికల్ డిజైన్లు చూడ్డానికీ ఎంతో బాగుంటాయి. ఆంగ్ల 'వి' అక్షరం ఆకృతిని వరుస క్రమంలో కలిపినట్లు జిగ్‌జాగ్‌లా కనిపిస్తుంది. వస్త్రం, దుస్తుల డిజైన్ ఆధారంగా ఇందులోనూ మరెన్నో ప్యాటర్న్‌లు వచ్చేశాయి. ఆరంభంలో ఊలుతో అల్లిన స్వెటర్లలో ఈ డిజైను ఎక్కువగా కనిపించేదట. తరవాత కొన్ని దేశాల్లో మిలిటరీ దుస్తుల చేతులమీద కనిపించాయి. ఆ ప్రింట్లే ఇప్పుడు ట్రెండ్ అయ్యి ఫ్యాషన్ వేదికలపై తళుక్కుమంటున్నాయి. ఈ తరం అమ్మాయిలను మెప్పిస్తున్నాయి. ఈ ప్రింటెడ్ డిజైన్‌తో చేసిన కఫ్తాన్‌లు, కుర్తీలు, గౌనులు, లెహెంగాలు మోడ్రన్ యువతులను ఇట్టే ఆకట్టుకుంటాయి. క్యాజువల్ వేర్‌కి అయినా వేడుకల్లో వేసుకోవానలుకున్నా కూడా బాగుంటాయని. మరింకెందుకాలస్యం ఈ ప్రింటు స్టైలుని ఎంచుకుని మీరూ మెరిసిపోండి.









# బచ్చలి పకోడి



కావలసినవి పదార్థాలు : తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యపిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అరచెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్లు లేండా పక్కన ఉంచు కోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియతిపాపలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □

## చెలి చిట్కా

మజ్జిగపై పేరిననీళ్లను వృధాగా పారపోయ కుండా చపాతీలపిండిలో పోసి కలపండి రుచిగా ఉం టాయి. □

## ఆరోగ్య భాగ్యం

# జీర్ణక్రియ- 2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

మంచి జీర్ణ క్రియకు తీసు కోవాల్సిన మరియు ఆచారించవలసిన జాగ్రత్తలు : అతి సర్వత్రా వర్జితే అని పెద్దలు అన్నట్లే అధిక ఆహారం అధిక ఉపవాసాలుండడం, అధికంగా స్వీట్స్, కారం తినడం, అతివేడి లేదా చల్లని ఆహారం తీసుకోరాదు. ఉదయాన తేలికగా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవాలి. పాలు, పాలలో పసుపు వేసుకోవడం, పాలలో మిల్లెట్స్, మొలకెత్తిన గింజల పౌడర్, బాదం పౌడర్ వేసుకొని త్రాగడం మంచిది దీనివల్ల అధిక క్రొవ్వు పదార్థాలు తినలేరు. కడుపు నిండిదన్న సంతృప్తి ఉంటుంది. గ్రడ్లు వెజిటబుల్ సలాడ్, సూప్స్, ఓట్స్, రాగి, బార్లీ గంజి, కూరగాయల జ్యూస్, పండ్లు, బాదం, డ్రై ఫూట్స్ తీసుకోవచ్చు అల్పాహారాన్ని మాని వేయకూడదు. మధ్యాహ్నం భోజనానికి 1/2 గంట ముందు, ఉదయాన పరగడుపున నీళ్ళు త్రాగడం మంచిది. పోషకాలతో కూడిన పీచు పదార్థాం ఉన్న ఆకు కూరలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, పెరుగు, మజ్జిగ, అన్నం, సంగటి, బ్రౌన్ రైస్, మిల్లెట్స్ ధాన్యాలు ముడి బియ్యం తీసుకోవడం వల్ల ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపర్చి మలబద్ధకం లేకుండా ఉంటుంది. ఇది అధిక ఆకలిని తగ్గించి అధిక బరువు పెరగకుండా చేస్తుంది. తక్కువ నక్రొవ్వు గల పాల ఉత్పత్తుల్ని తీసుకోవాలి. రాత్రిళ్ళు జీర్ణ వ్యవస్థ నెమ్మదిగా పనిచేస్తుంది. కాబట్టి ఆలస్యంగా తినకుండా మితంగా తినాలి ఎక్కువగా తింటే కడుపుబ్బరం వస్తుంది. తిన్న వెంటనే నిద్రపోరాదు. తిన్న తర్వాత 10-15 నిమిషాలు మెల్లగా నడవడం, తిన్న 2 గంటలకి నిద్రోవడం మంచిది. నోటితోనే జీర్ణక్రియ మొదలవుతుంది. కాబట్టి తినడానికి ముందు నోరు, కాళ్ల చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఆహారాన్ని నమిలి మ్రింగాలి. దంత సంరక్షణ అవసరం. దంత సమస్యల్ని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవాలి. లేకపోతే ఆహారాన్ని నమల లేక గ్యాస్ ట్రబుల్ వంటి జీర్ణకోశ సమస్యలు వస్తాయి. సాధ్యమైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తాజాగా తినాలి. బైటి ఫుడ్, జింక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ పాస్ట్ ఫుడ్స్‌లో సోడియం, మసాలాలు, క్రొవ్వులు నూనెలు చక్కెరలు ఎక్కువగా ఉండి జీర్ణక్రియకు ఇబ్బంది ఏర్పడుతుంది. టైమ్ ప్రకారం ఆహారం తీసుకోవాలి. దీని వల్ల ఆకలి సకాలంలో అవుతుంది. ధూపపానం, ఆల్కహాల్, చూయింగ్ గమ్స్ నమలరాదు దురాలవాట్లు, గుట్కా, పొగాకు, తంబాకు కిళ్ళీలు మానివేయాలి. స్ట్రెస్ తగ్గించుకోవాలి. రిలా క్సేషన్ చాలా అవసరం సరైన ఆహారపు అలవాట్లుండాలి. దినచర్యలో ఆకస్మిక మారునపల వల్ల జీర్ణక్రియలో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది.



**జీర్ణక్రియ సజావుగా సాగిందనడానికి గుర్తులు :** మలవిసర్జన ఏ ఇబ్బంది లేకుండా సాఫీగా జరగడం, శరీరం ఆక్టివ్‌గా ఉండడం, ఒత్తిడిని సునాసంగా ఎదుర్కొవడం. నిద్ర బాగా పట్టడం, నీరసం, అలసట గ్యాస్‌ట్రబుల్ అజీర్తి, గుండెల్లో మంట మలబద్ధకం, విరేచనాలు లేకపోవడమే, రోగ నిరోధక శక్తి పెరగడం, ఏకాగ్రత పెరగడం, పనిసామర్థ్యం పెరుగుతుంది సరైన బరువు కల్గి ఉంటారు. బిర్యానీలు, పాస్ట్‌ఫుడ్, జింక్ ఫుడ్, క్యాండీలు, స్వీట్స్, బీన్స్ కూల్ డ్రింక్స్, సోడా, అధిక క్రొవ్వు పదార్థాలు, కేక్‌లు, క్రీమ్స్, పిజ్జా, బర్గర్‌లు, ఎక్కువగా నాన్‌వెజ్ తీసుకోవడం పుట్ట గొడుగులు వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండకుండా సహజ జీర్ణక్రియకి హాని కల్గిస్తాయి. ప్రేగుల మైక్రో ఫ్లోరాలో, కడుపులోని ఆసిడ్ ఉత్పత్తిలో మార్పులు వచ్చి అనేక జీర్ణకోశ సమస్యలు ఎదురవుతాయి. రోజూ వ్యాయామం, నడక, మెడిటేషన్, సైక్లింగ్ ఈత మంచిది. □

# క్రాష్ డైట్ అంటే..



క్రాష్‌డైట్ లేదా జోన్ డైట్ అమెరికాలో చాలా పాపులర్. దీనివల్ల బరువుతో పాటు వృద్ధాప్య ఛాయలూ తగ్గుతాయి. అయితే దీనికి వారు కొన్ని ఆహారనియమాలు పాటిస్తారు. సాధారణంగా ఈ డైట్‌చార్ట్‌లో 40 శాతం కార్బోహైడ్రేట్లు, 30శాతం కొవ్వులు, 30 శాతం ప్రొటీన్లు ఉంటాయి. అయితే ఇది కూడా వాళ్ల శరీర తీరుని బట్టి అంటే.. కొవ్వు, ఎముకలు, కండరాల కూర్పుని బట్టి నిర్ణయిస్తారు. ఇందులో భాగంగా రోజుకి మూడుసార్లు మీల్స్, రెండుసార్లు స్నాక్స్ తీసుకుంటారు. మనదేశంలో ఇది చేసేవారు అన్నం, నూనెలను పూర్తిగా మానేయాలి. వీటికి బదులుగా పొట్టుతో ఉన్న పప్పు దినుసులు.. బొబ్బర్లు, శనగలు, పెసలు, రాజ్మా, అలసందలు తీసుకోవాలి. కాయగూరల్లో బెండకాయ, క్యాబేజీ, బీన్స్, టొమాటో వంటివాటిలో కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యకర కొవ్వుల కోసం అవిసెగింజల పొడి, నువ్వులు, బాదం, గుమ్మడి గింజలు వంటివి తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్‌ని వెజిటబుల్ సలాడ్స్‌తో కలిపి తీసుకుంటే మంచిది. వీటితోపాటు తక్కువ కొవ్వులుండే పాలు, చీజ్, పనీర్, హై ప్రొటీన్ ఉండే బటర్ మిల్క్‌లు దొరుకుతున్నాయి. వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని పోషకాహార నిపుణుల సలహా మేరకు బాడీ కంపోజిషన్ టెస్ట్ చేయించుకున్నాక మాత్రమే అనుసరించాలి. ఎందుకంటే కొందరి శరీరంలో చెడు కొవ్వులు ఎక్కువగానూ, కండర సామర్థ్యం తక్కువగానూ ఉంటాయి. మరికొందరిలో కండరాలు ఎక్కువగానూ, చెడు కొవ్వులు తక్కువగానూ ఉంటాయి. అందువల్ల తీసుకునే ఆహార నియమాలు, పరిమాణాలు మారు తుంటాయి. కాబట్టి నిపుణులను తప్పక సంప్రదించాలి. వీటితోపాటు వ్యాయామాలూ చేయాలి. □


# శ్రీ వేంకటేశ్వరుని మహిమలు



కలియుగంలో న్యాయం ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తవశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పానుసారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్లుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □

ఆధ్యాత్మికం

# పసుపు కురులకు !



**చర్మానికి ఉపయోగించే సహజ చికిత్స లేవైనా వాటిల్లో కాస్తంత పసుపునకి చోటివ్వాల్సిందే కదూ!** ఇన్ఫెక్షన్లను దూరం చేసి, మోము నిగారించేలా చేస్తుందని నమ్మకం. మరి కురులకూ అంతకుమించి మేలు చేస్తుందని తెలుసా?

**మాస్క్..** అరకప్పు పెరుగుకు అరస్పూను పసుపు, చెంచా తేనె కలిపి, మాడు నుంచి చివర్ల వరకూ పట్టించండి. అరగంటయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఈ మాస్క్ కురులను మృదువుగా ఉంచడమే కాదు మాడు ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.

**స్క్రబ్..** మృతకణాలను తొలగించుకోవడానికి ముఖానికి అడపాదడపా స్క్రబ్ చేస్తుంటాం కదా! మాడుకీ దీని అవసరం ఉంది. అకనకడా మృతకనాలు చేరి, కురుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి.కొనినన సార్లు అలర్జీలకీ కారణమవుతాయి. వాటిని పోగొట్టాలంటే.. దీన్ని ప్రయత్నిం చండి. పావుకప్పు పెరుగుకు స్పూను చొప్పున ఓట్‌మీల్ సౌడర్, పసుపు, శనగపిండి కలపాలి. పది నిమిషాలు పక్కనపెట్టి, తలకు పట్టించాలి. ఆపై వృత్తాకారంలో అయిదు నిమిసాలు మృదువుగా రుద్ది పావుగంట వదిలేయాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఈ స్క్రబ్ మాడుకు రక్తప్రసరణ బాగా జరిగేలా చూడటమే కాదు..దానిన ఆరోగ్యంగానూ ఉంచుతుంది. వారానికికోసారి ప్రయత్నిస్తే సరి.

**షాంపూ..** స్క్రబ్, మాస్క్‌లు వేసేంత సమయం లేదంటారా? అయితే షాంపూతో తలస్నానం చేశాక గోరువెచ్చని నీటిలో పసుపు మరోసారి తలను కడిగితే చాలు. ఇది మాడుకు తాజాదనం కలిగిస్తూనే చుండ్రు, స్కాల్ప్ యాక్నేలనూ దూరం చేస్తుంది. □



# ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇంకా 6 పతకాలే

## జావలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రా


## హాకీ, షూటింగ్, రెజ్లింగ్‌లో ఐదు కాంస్యాలు

## 103 పతకాలతో అమెరికా టాప్

## 73, 45 పతకాలతో 2, 3, స్థానాల్లో చైనా, ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ ఖాతాలో మొత్తంగా 6 పతకాలు జమ అయ్యాయి. వీటిలో 1 రజతం కాగా, మరో 5 కాంస్య పతకాలు. పసిడి పతకం మాత్రం ఇంత వరకూ భారత్ ఖాతాలో జమ కాలేదు. అథ్లెటిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా రజత పతకం సాధించగా, హాకీలో పురుషుల టోర్నమెంట్ విభాగంలో పిఆర్ శ్రీజేష్, ఎ రోహిదాస్ తదితరుల జట్టుకు కాంస్యం, షూటింగ్‌లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్స్‌లో స్వప్నిల్ కుశాల్‌కు కాంస్యం, మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్‌ల ద్వయానికి కాంస్యం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ సింగ్స్‌లో ఎం భాకర్‌కు కాంస్య పతకం దక్కాయి. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని తీసుకొచ్చిన నీరజ్ చోప్రా, ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం నాడు రజత పతకంతో సరిపెట్టాడు. జావెలిన్ త్రో ఫైనల్లో 89.45 మీటర్లు బల్లాని విసిరి రెండో స్థానంలో నిలిచాడు తొలి స్థానంలో 92.97 మీటర్లు విసిరిని పాక్ అథ్లెట్ నదీమ్ ఒలింపిక్స్ రికార్డుతో బంగారం సాధించాడు. ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో వరుసగా రెండు పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక గురువారం ఒలిపింక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు వచ్చాయి. నీరజ్ సిల్వర్ సాధిస్తే, హాకీ జట్టు బ్రాంజ్ మెడల్ మన ఖాతాలో వేసింది. స్పెయిన్‌తో జరిగిన బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ కెప్టెన్సీలో భారత్ హాకీ జట్టు విజయాన్ని నమోదు చేసింది. స్పెయిన్‌పై 2-1 గోల్స్ తేడాతో నెగ్గింది. 47 ఏళ్ల తర్వాత వరుసగా 2 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన హాకీ టీమ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే షూటర్ మనూ భాకర్ వ్యక్తిగతంగాను, టీమ్ పరంగాను రెండు కాంస్య పతకాలు సాధించింది. కాగా ఇప్పటి వరకూ అత్యధికంగా అమెరికా 103 పతకాలు సాధించి అగ్రస్థానంలో ఉంది. వీటిలో 30 స్వర్ణ పతకాలు, 38 రజతం, 35 కాంస్య పతకాలు, రెండో స్థానంలో 73 పతకాల్లో 29 స్వర్ణం, 25 రజతం, 19 కాంస్యంతో చైనా, 45 పతకాల్లో 18 స్వర్ణం, 14 రజతం, 13 కాంస్యంతో ఆస్ట్రేలియా 3వ స్థానంలో ఉంది. పతకాలు సాధించిన జాబితాలో భారత్ 64వ స్థానంలో ఉంది.





# మెగా వేలంలో టాప్ క్రికెటర్లు

## రిటైన్ అయ్యే వారిలో స్టార్ ప్లేయర్లు

## ఫ్రాంచైజీల జాబితాలో ఊహించని పేర్లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజను (ఐపీఎల్)-18కి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే ఐపీఎల్ ఫ్రాంచైజీలు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం రిటైన్‌లు, ఆర్టీఎంలు కలుపుకొని సుమారు 6 నుండి 7 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకునే అవకాశాన్ని క్రికెట్ బోర్డు కల్పించింది. ఈ క్రమరో మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీలు తమ స్టార్ ప్లేయర్లను రిటైన్ చేసుకోవడం దాదాపు ఖరారైంది. ఇందులో భాగంగా ఏ ఫ్రాంచైజీ ఏయే ఆటగాళ్లను రిటైన్ చేస్తుందో అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే పలు ఫ్రాంచైజీలు టాప్ ప్లేయర్లను రిటైన్ చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగానే ఆయా ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్ల జాబితాను సిద్ధం చేస్తున్నాయి. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మహ్మద్ సిరాజ్‌లను అట్టిపెట్టుకునేందుకు దాదాపు దాని యాజమాన్యం నిర్ణయించినట్లు సమాచారం. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్‌కు సంబంధించి అభిషేక్ శర్మ, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్‌లను కొనసాగించే వీలుంది. పంజాబ్ కింగ్స్ నుండి అశుతోష్ శర్మ, సామ్ కరణ్, అర్షదీప్ సింగ్, శశాంక్ సింగ్‌లను కొనసాగనున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలో మార్కస్ స్టోయినిస్, కేఎల్ రాహుల్, నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్‌లను జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్‌నుండి రియాన్ పరాగ్, సంజు శాంసన్, జోస్ బట్లర్, ట్రెంట్ బౌల్ట్‌ను జట్టులో ఉంచుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. ఢీల్లీ క్యాపిటల్స్ నుండి కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, ట్రిస్టన్ స్టబ్స్, జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్‌లను జట్టులో ఉంచుకునే వీలుంది. గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో మహ్మద్ షమీ, శుభ్‌మన్ గిల్, డేవిడ్ మిల్లర్, రషీద్ ఖాన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ ఆసక్తి చూపుతోంది. మరోపక్క ముంబై ఇండియన్స్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మలను కొనసాగించేందుకే సముఖంగా ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, మతిషా పతిరనలను ఉంచుకునేందుకే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీలో సునీల్ నరైన్, శ్రేయస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, రింకూ సింగ్‌లను రిటైన్ చేసే అవకాశం ఉన్నట్లు వెల్లడవుతోంది.

# భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు

## ఆసిస్ పర్యటన షెడ్యూల్ ఖరారు






**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందుకోసం నవంబరు నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కింద ఈ రెండు జట్ల మధ్య 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరగాల్సి ఉంది. మొదటి టెస్టు నవంబరు 22 నుండి 26వ తేదీ వరకూ పెర్త్‌లోను రెండవ టెస్ట్ డిసెంబరు 6 నుండి 10వ తేదీ వరకూ అడిలైడ్‌లో, మూడో టెస్టు డిసెంబరు 14 నుండి 18వ తేదీ వరకూ బ్రిస్బేన్‌లో, నాల్గవ టెస్టు 26 నుండి 30వ తేదీ వరకూ మెల్బోర్న్‌లో, ఐదవ టెస్టు జనవరి 3 నుండి 7వ తేదీ వరకూ సిడ్నీలోను టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా గత రెండు టూర్‌లలో ఆస్ట్రేలియాలో టీమిండియా తన సత్తా చాటి సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ 2020 సంవత్సరంలో అడిలైడ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఆ డే అండ్ నైట్ మ్యాచ్‌లో భారత్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 36 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ జట్టు పేరు మీద అనేక అవమానకరమైన రికార్డులను మూటగడ్డుకుంది. అయితే ఈసారి భారత్ పక్కా ప్లాన్‌తో ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాలని భావిస్తోంది. అందుకే ఇప్పుడు పింక్ బాల్ టెస్టుకు ముందు టీమిండియా డే అండ్ నైట్ టూ డే ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభానికి ముందు టీమిండియా నవంబరు 15, 18 తేదీల మధ్య ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత అడిలైట్‌లో ఆడబోయే పింక్ బాల్ టెస్ట్‌కు ముందు అంటే నవంబరు 30, డిసెంబరు 1 తేదీల మధ్య కాన్‌బెర్రాలో జరిగే డే అండ్ నైట్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో పీఎం ప్లేయింగ్ 11తో ఆడనుంది.

# అథ్లెటిక్స్‌లో సెమీస్ రేసు నుండి జ్యోతి ఔట్

## గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో వెనుకంజ




**న్యూఢిల్లీ:** అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరో నిరాశ ఎదురైంది. సెమీస్ రేసు నుండి యర్రాజీ జ్యోతి ఔట్ అయింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్ రెపిచాజ్ రేసులో జ్యోతి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. అంతకు ముందుకు హీట్స్‌లో ఏడో స్థానంలో నిలిచిన ఆమె రేపిచాజ్‌లోనూ ఆకట్టుకోలేకపోయింది. ఫలితంగా జ్యోతి సెమీ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ విభాగంలో పోటీ పడుతున్నతొలి భారతీయ అథ్లెట్‌గా గుర్తింపు పొందిన జ్యోతి 13.17 సెకన్లలో గమ్యానికి చేరింది. 22 ఏళ్ల జ్యోతి గతంలో 12.78 సెకన్లతో 100 మీటర్ల హార్డిల్స్‌లో జాతీయ రికార్డును నెలకొల్పింది.

**గోల్ఫ్‌లోను రాణించని భారత్ మహిళలు**

ప్యారిస్ ఒలింపిక్స్ గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో భారత్ గోల్ఫర్లు పేలవ ప్రదర్శన చేసి ఆకట్టుకోలేకపోయారు. రెండు రౌండ్లు ముగిసే సరికి దీక్ష డాగర్, అదితి అశోక్ చెర 143 పాయింట్లతో మరో ముగ్గురు గోల్ఫర్లతో కలిసి సంయుక్తంగా 14వ స్థానంలో ఉన్నారు.

# ఎల్ఐసి నికర లాభం రూ.10,461 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రభుత్వ రంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) తాజాగా ప్రకటించిన తన ఆర్థిక ఫలితాల్లో జోరు చూపించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సంస్థ రూ.10,461 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంలో సాధించిన రూ.9,544 కోట్లతో పోలిస్తే ఈ సారి 9.61శాతం అధికం కావడంవిశేషం. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం, జూన్ 30, 2024తో ముగిసే నాటికి సంస్థ మొత్తం ఆదాయం రూ.2,10,910 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.1,88,749 కోట్లుగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం రూ.6,811 కోట్ల నుంచి రూ.7,470 కోట్లకు చేరుకుంది. అలాగే రెన్యువల్ ప్రీమియంల ద్వారా వచ్చిన ఆదాయం 55,300 కోట్లకు పెరిగింది. ఇది గత యేడాది రూ.52,311 కోట్లుగా ఉంది. ఈ మూడు నెలల కాలంలో పెట్టుబడుల ద్వారా వచ్చిన నికర ఆదాయం రూ.96,183 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.90,309 కోట్లు. జూన్ త్రైమాసికంలో బీమా సంస్థ నికర లాభం వృద్ధికి అధిక మార్జిన్ నాన్-పార్టిసిపేటింగ్ పాలసీల అమ్మకాలు పెరగడం చాలా వరకు ఉపయోగపడింది. ఈ కాలంలో సంస్థ వ్యక్తిగత విభాగంలో మొత్తం 35,65,519 పాలసీలను విక్రయించింది. అదే జూన్ 30, 2023తో ముగిసిన కాలంలో 32,16,301 పాలసీల అమ్మకాలు నమోదు చేయగా, ప్రస్తుతం 10.86శాతం వృద్ధిని సాధించింది. త్రైమాసికంలో ఎల్ఐసి స్థూల నిరర్థక ఆస్తుల నాణ్యత (జిఎన్‌పిఎ) గత యేడాది 2.48 శాతంతో పోలిస్తే 1.95 శాతంగా ఉంది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ మొహంతి మాట్లాడుతూ, బీమా సంస్థ ఈ యేడాది మొదటి త్రైమాసికంలో 10.86 శాతం ఎక్కువ పాలసీలను విక్రయించింది. మా మార్కెట్ వాటా మునుపటి సంవత్సరం ఇదే త్రైమాసికంలో 61.42శాతంతో పోలిస్తే 64.02శాతానికి పెరిగింది. వినియోగదారుల ప్రయోజనాల కోసం మరిన్ని పాలసీలను తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అన్నారు.


## నేడు హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవల్లో అంతరాయం!

**ముంబై, ఆగస్టు 9:** ఆగస్టు 10న హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు మూడు గంటలు నిలిచిపోనున్నాయి. బ్యాంకు ముఖ్యమైన సిస్టమ్ నిర్వహణ కారణంగా యుపిఐ సేవలు ఆగస్టు 10, 2024న మూడు గంటల పాటు అందుబాటులో ఉండవని బ్యాంకు ప్రకటించింది. యుపిఐ సేవల కోసం ఈ షెడ్యూల్ చేయబడిన డౌన్‌టౌమ్ గురించి తెలియచేస్తూ బ్యాంకు కస్టమర్లకు ఇ-మెయిల్ పంపింది. ఇ-మెయిల్ కమ్యూనికేషన్ ప్రకారం ఆగస్టు 10, 2024 తెల్లవారు జామున 2:30గంటల నుంచి తెల్లవారుజాము 5:30 గంటలకు యుపిఐ సేవలు అందుబాటులో ఉండవు. ఈ సమయంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కరెంట్ అండ్ సేవింగ్స్ ఖాతా హోల్డర్‌లకు ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొబైల్ బ్యాకింగ్ యాప్, జీపే, వాట్సాప్ పే, పేటిఎం, శ్రీరామ్ ఫైనాన్స్, మొబిక్విక్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు కూడా అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో యుపిఐ పరిమితి 24 గంటల్లో ఒకరి నుంచి ఒకరికి రూ.లక్ష లేదా 20 లావాదేవీలుగా ఉంది. గురువారం యుపిఐ చెల్లింపులకు సంబంధించి ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. పన్ను చెల్లింపుల యుపిఐ పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఈ నిర్ణయంతో పెద్ద మొత్తంలో టాక్స్ చెల్లించే వారు బెనిఫిట్స్ పొందనున్నారు. ఆసుపత్రులు, విద్య సంస్థల్లో యుపిఐ చెల్లింపు పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు గతంలోనే పెంచింది. ఎన్పీసిఐ ప్రకారం సాధారణ యుపిఐ కోసం లావాదేవీ పరిమితి రూ.లక్షవరకు ఉంటుంది. యుపిఐలో కేపిటల్ మార్కెట్‌లు, కలెక్షన్‌లు, బీమా, విదేశీ ఇన్‌వార్డ్ రెమిటెన్‌లు వంటి కొన్ని నిర్థిష్ట వర్గాల లావాదేవీల కోసం లావాదేవీ పరిమితి 2 లక్షల వరకు ఉంది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,350 ఎగువన ముగిసింది. అమెరికాలో నిరుద్యోగ క్లెయింలు అంచనాల కంటే తక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడి కావడం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న మాంద్యం భయాలు కొంతమేర తొలిగాయి. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు లాభపడ్డాయి. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు మేర పెరిగింది. చివరికి సెన్సెక్స్ 819 పాయింట్లు పెరిగి 79,705.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 250.50 పాయింట్లు పెరిగి 24,367.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.19 డాలర్ల వద్ద ట్రేడయింది.




# వాణిజ్యం

# 'ఇవి' టూవీలర్ మార్కెట్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారతదేశం మరో ఘనత సాధించింది. ద్విచక్ర వాహన మార్కెట్లో పొరుగుదేశం చైనాను దాటేసింది. తక్కువ దూరానికి ప్రయాణించేందుకు భారతీయులు ద్విచక్ర వాహనాలను ఎంచుకుంటుండడంతో ఈ మార్కెట్‌లో రోజురోజుకు వృద్ధి నమోదవుతోంది. ఫలితంగా గతం కంటే టూ వీలర్ మార్కెట్ పుంజుకుంది. ఫలితంగా ఇప్పటి వరకు ఈ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న చైనాను భారత్ అధిగమించింది. భారత్‌లో ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ కూడా గణనీయంగా పెరుగుతోంది. ఈ యేడాది ఫోర్ వీలర్ 'ఇవి' మార్కెట్ కంటే ద్విచక్ర వాహనాల 'ఇవి' మార్కెట్ 1.5 రెట్లు పెరుగుతుందని అంచనా. నిరుడు ద్విచక్ర వాహన విక్రయాలు ఒకశాతం కంటే తక్కువగా పెరిగాయి. అదే సమయంలో 'ఇవి' టూ వీలర్స్ విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో టూవీలర్ 'ఇవి'ల విక్రయం పావు వంతుకుపైగా పెరుగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 నాటికి ఇండియాతో పాటు ఆగ్నేయాసియా దేశాలు 'ఇవి' వాహనాల విషయంలో గణనీయమైన వృద్ధి సాధిస్తాయని సీనియర్ విశ్లేషకుడు సౌమెన్ మండల్ పేర్కొన్నారు. ఇక ఇండియాలో టాప్-10 'ఇవి' టూ వీలర్ బ్రాండ్‌లలో ఓలా, టివిఎస్ మోటార్, ఎథర్ ఎనర్జీ ముందు వరుసలో ఉన్నాయి. ఈ విషయంలో టివిఎస్, హీరో, బజాజ్ వంటి దిగ్గజ సంస్థలకు ఓలా, ఎథర్ కంపెనీలు సవాలు విసురుతున్నాయి. 2023 నాటికి ప్రపంచ వ్యాప్తంగా టూ వీలర్ 'ఇవి' సేల్స్ వాటా 44 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా 2024-30 మధ్య 'ఇవి' టూ వీలర్ విక్రయాలు 150 మిలియన్ యూనిట్లకు చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) విడుదల చేసిన డేటా ప్రకారం, లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గడంతో జులైలో ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్ ఇన్‌ఫ్లోలు8.61 శాతం తగ్గి రూ.37,113.39 కోట్లకు పడిపోయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు ఈ నెలలో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మొత్తం మీద ఓపెన్-ఎండెడ్ మ్యూచువల్ ఫండ్స్ ఈ నెలలో రూ.1,89,141.39 కోట్ల నికర ఇన్ ఫ్లో వచ్చింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వరుసగా 41వ నెలలో పాజిటివ్ జోన్‌లో ఉన్నాయి. జులైలో బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 3.43శాతం లాభపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. అంతకుముందు జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న నికర ఆస్తులు జులైలో రూ.64,96,653.14 లక్షల కోట్లకు చేరుకున్నాయని డేటా బట్టి తెలుస్తోంది. పరిశ్రమ నికర ఆస్తులు జూన్‌లో మొదటిసారిగా రూ.60 లక్షల కోట్ల స్థాయిని అధిగమించింది. గతవారం 10రోజులుగా స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు కొనసాగుతోన్నాయి. దీంతో మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు తగ్గుతున్నాయి. ముఖ్యంగా స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో భారీ పతనం కనిపిస్తోంది. అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడి మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.



## 16% పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు

**ముంబై, ఆగస్టు 9:** ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. పబ్లిక్ ఇష్యూకి స్పందన మామూలుగా ఉన్నా ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు లిస్ట్ అయిన తర్వాత స్టాక్ 16శాతం ఎగబాకింది. ఎన్ఎస్ఇలో ఓలా ఎలక్ట్రిక్ స్టాక్ రూ.88.5 వద్ద ట్రేడవుతోంది. ఇది రూ.76 ఐపిఒ ధర నుంచి 16.45శాతం ఎక్కువ. రూ.6,154 కోట్లు సేకరించడానికి ఐపిఒ తీసుకొచ్చారు. ఇష్యూ 4.27 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు ఇద్దరూ ఆగస్టు 6న వారి సంబంధిత కేటాయింపులకు 5.31 రెట్లు, 3.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన షేర్ల కంటే 2.4 రెట్లు వేలం వేశారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ తన ఉద్యోగుల కోసం రూ.5.5కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. తుది ఇష్యూ ధరకు ఒక్కో షేరుకు రూ.7 తగ్గింపుతో వాటిని అందుకుంటారు. ఓలా ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో బ్యాటరీ ప్యాక్‌లు, మోటార్లు, వెహికల్ ఫ్రేమ్‌ల వంటి కీలకమైన ఈవీ భాగాలను ఉత్పత్తి చేసే ఓలా ఎలక్ట్రిక్, సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి రూ.1227.64 కోట్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ రుణ చెల్లింపుల కోసం రూ.800 కోట్లు, పరిశోధన, ఉత్పత్తులఅభివృద్ధికి రూ.1600 కోట్లు, సేంద్రియ వృద్ధి కార్యక్రమాల కోసం రూ.350 కోట్లు కేటాయించనుంది. స్పెషలైజ్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లపై దృష్టిసారించిన సీగల్ ఇండియా షేర్లు స్టాక్ ఎక్చేంజీలలో అరంగేట్రం చేశాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.